

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.






# వెన్నెల - 4

# తెలుగు వాచకం

## తొమ్మిదో తరగతి

(ద్వితీయ భాష)

Free



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

# విద్యార్థులకు సూచనలు

- ✻ విద్యార్థులారా! తొమ్మిదోతరగతి ద్వితీయభాష తెలుగువాచకంలో ఎనిమిది పాఠాలు ఉన్నాయి.
- ✻ ప్రతి పాఠం **'బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి'** లేదా **'చదువండి – ఆలోచించి చెప్పండి'** అనే అంశంతో మొదలవుతుంది. ఈ ప్రశ్నల ఆధారంగా తరగతి గదిలో చర్చించడంలో పాల్గొనాలి.
- ✻ పాఠం ఉద్దేశం, పాఠ్యభాగ వివరాలు, కవి పరిచయంలోని వివరాలు చదివి అర్థం చేసుకోవాలి.
- ✻ **'విద్యార్థులకు సూచనలు'** అనే గడిలోని అంశాలను చదువండి. వాటి ప్రకారం చేయాలి. అట్లాగే పదాలకు అర్థాలు పుస్తకం చివర ఉన్న పదవిజ్ఞానం / నిఘంటువును చూసి తెలుసుకొండి.
- ✻ మీ ఉపాధ్యాయులు పాఠంలోని విషయాన్ని మూడు లేదా నాలుగు రోజులు బోధిస్తారు. ఇందుకనుగుణంగా పాఠాన్ని విభజించి రోమన్ అంకెలలో (I, II, III) సూచించారు.
- ✻ పాఠం తరువాత **'ఇవిచేయండి'** అనే పేరుతో అభ్యాసాలున్నాయి. ఇవి **'అవగాహన – ప్రతిస్పందన', 'వ్యక్తీకరణ – సృజనాత్మకత', 'భాషాంశాలు', 'భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టుపని'** అనేపేరుతో ఉన్నాయి. వీటిలోని ప్రశ్నలకు సమాధానాలు మీరే సొంతంగా ఆలోచించి రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైళ్ళు, స్టడీమెటీరియళ్ళు, క్వశ్చన్ బ్యాంకులు, మీ స్నేహితుల నోటు బుక్కులలో చూసి రాయకూడదు.
- ✻ **'అవగాహన-ప్రతిస్పందన'**లోని అభ్యాసాలు మీలో మాట్లాడే సామర్థ్యాన్ని, చదివి అర్థంచేసుకొనే సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం ఉద్దేశించినవి. వీటిలో అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయడంతో పాటు పాఠాన్ని చదివి అర్థం చేసుకోవడానికి అవసరమైన అభ్యాసాలుంటాయి. వీటిని మీరు చదివి అర్థంచేసుకొని సొంతంగా రాయండి.
- ✻ **'వ్యక్తీకరణ సృజనాత్మకత'** అనే అభ్యాసంలో ఆలోచించి జవాబులు రాసేలా ప్రశ్నలుంటాయి. అట్లే సృజనాత్మక వ్యక్తీకరణలో ఇచ్చిన అంశాలను సొంతంగా రాయడానికి ప్రయత్నం చేయండి. వీటి గురించి రాయడానికి తరగతిలో మీ ఉపాధ్యాయునితో చర్చించండి.
- ✻ **'భాషాంశాల'**లో ఇచ్చిన పదజాలం అభ్యాసాలను చేయడానికి నిఘంటువును, పుస్తకం చివర ఇచ్చిన పదవిజ్ఞానం అనే అంశాలను ఉపయోగించుకొండి. వ్యాకరణాంశాలలో ఇచ్చిన ఉదాహరణలు చదివి అర్థంచేసుకోవాలి.
- ✻ ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రాజెక్టు పనులను మీరే సొంతంగా చేయండి. ఇందుకోసం పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళడం, పుస్తకాలు చదువడం అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయున్ని అడిగి తెలుసుకొండి.
- ✻ పరీక్షలోని ప్రశ్న పత్రంలో ప్రశ్నలు పుస్తకంలోని ఉన్నవి ఉన్నట్లుగా రావు. ఈ స్వభావమున్న ప్రశ్నలు వస్తాయి. కాబట్టి ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రశ్నలకు మీరే సొంతంగా జవాబులు రాయడం అభ్యాసం చేస్తేనే పరీక్షల్లో బాగా రాయగలుగుతారు. అలా కాకుండా పుస్తకంలోని వాటిని బట్టీపట్టడం, చూసిరాయడం అలవాటు చేసుకుంటే ఇబ్బంది పడుతారు.
- ✻ ఈ పుస్తకం ద్వారా మీరు సాధించాల్సిన సామర్థ్యాలగురించి వివరాలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం పూర్తయేసరికి మీరు ఏమేమి సాధించగలగాలో వివరాలు ఉన్నాయి. వాటిని చదువండి. ఎప్పటికప్పుడు పాఠాలు పూర్తయిన కొద్దీ వాటి ఆధారంగా మీరు ఏమేమి చేయగలరో మీ గురించి మీరు తెలుసుకొండి.
- ✻ ఒక పాఠానికి సుమారు 10 పీరియళ్ళు అవసరమవుతాయి. పాఠం ముందున్న విషయాలతోపాటు పాఠంలోని విషయాలను బోధించడానికి సుమారు 5 పీరియళ్ళు అవసరమౌతాయి. ఒక్కొక్క అభ్యాసాన్ని సుమారు 1 పీరియడ్ చొప్పున బోధిస్తారు. కాబట్టి అభ్యాసాలు బోధిస్తున్నప్పుడు జాగ్రత్తగా విని పాఠశాలలోనే అభ్యాసం చేయండి.
- ✻ మీరు మౌనంగా వింటే సరిపోదు. తప్పనిసరిగా అర్థంకాని విషయాల గురించి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడుగండి, ప్రశ్నించండి. మీ భాషా సామర్థ్యాలను అభివృద్ధి పరచుకొండి.

# కళారత్నాలు


**1. మిద్దె రాములు :**



1939 – 2010

ఆధునిక కాలంలో ఒగ్గుకథకు చిరునామాగా నిలిచిన మిద్దెరాములు రాజన్న సిరిసిల్ల జిల్లా హనుమాజీపేటలో జన్మించాడు. అతనికి చిన్నతనం నుండే పాటంటే ప్రాణం. కళలంటే వల్లమాలిన అభిమానం. తాను చూసిన కళారూపాలలో కొన్ని మార్పులు చేర్పులు సొంతంగా చేసుకొనేవాడు. సాధనతో అభినయంతో కొత్తపోకడలను చూపించేవాడు. ఎల్లమ్మకథ, మల్లమ్మకథ, బాలనాగమ్మకథ, సారంగధర, దేసింగు రాజుకథ వంటివి ప్రదర్శించి లక్షలాది ప్రేక్షకుల మన్ననలు పొందాడు. మధ్యమధ్యలో చక్కని హాస్యాన్ని పండించేవాడు. దేశవిదేశాల్లో వేలకొద్ది ప్రదర్శనలిచ్చాడు. పల్లె నుండి ఢిల్లీ వరకు పలు ప్రశంసలు, సన్మానాలు పొందాడు. విదేశాల గౌరవ సత్కారాలకు పాత్రుడైనాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'హంస' అవార్డుతో, తెలుగు విశ్వవిద్యాలయం 'కళాపురస్కారం'తో సత్కరించాయి. రాజీవ్ ప్రతిభా పురస్కారాన్ని అందుకొన్నాడు.


**2. నటరాజ రామకృష్ణ :**



31-03-1923
07-06-2011

నాట్యకళకు తన జీవితాన్ని అంకితం చేసిన సుప్రసిద్ధ నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణ. నాట్యాచార్యుడు, రచయిత అయిన రామకృష్ణ హైదరాబాదులో స్థిరపడ్డాడు. చిన్ననాటి నుండే నాట్యకళపై మక్కువను పెంచుకొన్న ఈయన ఎందరో గురువులనాశ్రయించి కళారహస్యాలను తెలుసుకొన్నాడు. సాధన చేశాడు. 18 సం॥ల వయసులోనే ఈయనిచ్చిన నాట్య ప్రదర్శనకు మెచ్చి మరాఠా ప్రభుత్వం 'నటరాజ' బిరుదుతో సత్కరించింది. పరిశీలన, పరిశోధనా దృష్టిగల ఈయన 400 సం॥ నాటి ఆంధ్రనాట్యాన్ని, 700 సం॥లనాటి కాకతీయుల పేరిణి శివతాండవాన్ని పునరుద్ధరించాడు. ఎందరికో శిక్షణనిచ్చాడు. దేశవిదేశాలలో ఎన్నో ప్రదర్శనలిచ్చాడు. చిందు యక్షగానం, తప్పెటగుళ్ళు, వీరనాట్యం ప్రాచుర్యంలోకి రావడానికి కృషిచేశాడు. దాదాపు 40 గ్రంథాలు రాశాడు. పద్మశ్రీ, కళాప్రపూర్ణ, రాజ-లక్ష్మీ పురస్కారాలు అతనికి లభించాయి.

**3. కాపురాజయ్య :**



06-04-1925
20-08-2012

చిత్రకళారంగంలో తన చిత్రానికి శాశ్వత స్థానం కల్పించుకున్న కాపురాజయ్య సిద్దిపేట జిల్లాలోని పారుపల్లివాడలో జన్మించాడు. స్వయంకృషితో, నిరంతర సాధనతో అంతర్జాతీయ చిత్రకారుడిగా ఎదిగాడు. తెలంగాణ జీవితాన్ని ప్రతిబింబించే వేలాది చిత్రాలు అతని కుంచె నుండి వెలువడ్డాయి. గోపికా బోనాలు, బతుకమ్మ చిత్రాలు ఆయనకు ఖండాంతర ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. విదేశీ పత్రికల్లో ఈయన చిత్రాలు దర్శనమిస్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'రజతపత్రం'తో, 'చిత్రకళ ప్రపూర్ణ' పురస్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం సీనియర్ ఫెలోషిప్‌తో, అఖిల భారత లలిత కళాసమితి 'కళావిభూషణ్' బిరుదుతో సత్కరించాయి.

**4. చిందు ఎల్లమ్మ :**



1923 – 2005

చిందుకళ పేరు చెప్పగానే చప్పున స్ఫురించేది చిందుల ఎల్లమ్మ. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం అమ్దాపూర్‌లో జన్మించింది. కళారూపాన్నే తన ఇంటిపేరుగా మార్చుకొన్న ఈమె మొదటి పేరు సరస్వతి. నాలుగు సంవత్సరాల వయసులోనే బాలకృష్ణుని వేషంతో రంగ ప్రవేశం చేసింది. తాతగారే తొలిగురువు. రంభ, సీత, లక్ష్మి, సావిత్రి వంటి వేషాలు ధరించేది. అవసరాన్నిబట్టి పురుషపాత్రలను కూడా పోషించేది. దాదాపు 56 కథలను యక్షగానాలుగా ప్రదర్శించింది. ఈమెకు గొప్ప జ్ఞాపకశక్తి ఉండేది. తాను వేసే పాత్రల మాటలను ఒక్కసారి వింటే మరచిపోయేదికాదు. తెలుగునాటనే కాకుండా మహారాష్ట్ర ప్రాంతంలో న్యూఢిల్లీలోనూ ప్రదర్శనలిచ్చింది. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చిందుకళను మాత్రం వదలలేదు. తన కళారంగ సేవకు గుర్తింపుగా 'హంస' పురస్కారాన్ని అందుకొంది.

SCERT TELANGANA

# వెన్నెల - 4

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## తొమ్మిదో తరగతి

### సంపాదకమండలి


**ఆచార్య ఎన్.గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

**ఆచార్య బన్న అయిలయ్య,** తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**దేశపతి శ్రీనివాస్,** కవి, గాయకుడు, ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.


### సమన్వయం, విషయనిపుణులు


**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకురాలు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తక కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
కరీంనగర్ జిల్లా.

**చిత్రాలు, ముఖచిత్రం :** 1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **కూరెళ్ల రాఘవాచారి,** డ్రాయింగ్ మాస్టర్, జి.ప.ఉ.పా., మల్కాపూర్,
చౌటుప్పల్ (మం), నల్లగొండ జిల్లా.


### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి


**ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.


విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"


**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2016*
*New Impression 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ముందుమాట

ఆలోచించడం, వ్యక్తీకరించడం అనే ప్రధాన ఉద్దేశాలతో భాషావాచకాల రూపకల్పన జరిగింది. ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషను, ఎలిమెంటరీ స్థాయి నుండి ద్వితీయభాషను అభ్యసించడాన్ని త్రిభాషాసూత్రం నిర్దేశిస్తున్నది. ద్వితీయభాషగా తెలుగులో పిల్లలు చదువడం, రాయడం అనే ప్రాథమిక సామర్థ్యాలతోపాటు భాషగురించిన ప్రాథమిక అవగాహనతో తొమ్మిదవతరగతిలోకి ప్రవేశిస్తారు. ఈ తరగతి పూర్తయ్యేసరికి పిల్లల్లో విన్నదాన్ని గురించి, చదివినదాన్ని గురించి ఆలోచించి ప్రతిస్పందించడం విశ్లేషించడం వంటి సామర్థ్యాలు వృద్ధిచెందాలి. వ్యవహారంలో ఉన్న మౌఖిక, లిఖిత భాషారూపాలను / ప్రక్రియలను అర్థంచేసుకొని సందర్భోచితంగా వినియోగించగలగాలి. తెలుగు సాహిత్యంపట్ల ఆసక్తిని పెంచుకొని, తెలుగు భాషా సౌందర్యాన్ని శైలిని, కవులను, రచయితలను అభినందించగలగాలి. పఠనం ఒక అలవాటుగా మార్చుకొని ఉన్నత వ్యక్తిత్వాన్ని, ఉత్తమ వైఖరులను పెంపొందించుకోవాలి. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణలోని సాహిత్యం, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించేలా పాఠ్యపుస్తకాలను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ద్వితీయ భాషా వాచకాన్ని రూపొందించారు.

పాఠ్యపుస్తకం జ్ఞానపరిధిని విస్తృతపరచాలి. అందుకోసమే ఇందులో ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపిక చేశారు. ఎనిమిదవ తరగతి వరకు పిల్లలు పొందిన భాషా సామర్థ్యాలు, విశ్లేషణాత్మక ధోరణి, సృజనాత్మకతలతోపాటు విభిన్న రీతుల్లో వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందించడానికి వీలుగా నూతన పాఠ్యపుస్తకాన్ని రూపొందించారు. నైతిక విలువలు, పరోపకారం, దేశభక్తి, వ్యక్తిత్వం, సామాజిక శ్రేయస్సు, స్ఫూర్తి, వ్యక్తిత్వ వికాసం, భాషాభిరుచి మొదలైన ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలను ఎంపికచేశారు. పాఠ్యాంశాలు పద్యాలు, గేయం / పాట, ఆత్మకథ, వ్యాసం, కథ, వచనకవిత, 'చదువండి-తెలుసుకొండి' మొదలైన ప్రక్రియల్లో ఉన్నాయి.

ప్రతి పాఠంలో సామర్థ్యాల సాధనకనుగుణంగా **'ఇవి చేయండి'** శీర్షికతో అభ్యాసాలున్నాయి. ఇవి ఆలోచించడం, ప్రతిస్పందిచడం, అభిప్రాయాలు చెప్పడం, బహుకోణాల్లో విశ్లేషించడం, విభిన్న రీతుల్లో ఆలోచించడం, తార్కికంగా వివరించడం, అన్వయించడం, సృజనాత్మకంగా, ప్రశంసాత్మకంగా వ్యక్తీకరించే స్వభావాన్ని కలిగి ఉన్నాయి. వ్యాకరణాంశాల్ని సులభంగా అర్థంచేసుకోడానికి వీలుగా ఉదాహరణలతో వివరణాత్మకంగా పొందుపరిచారు. పిల్లలు పాఠ్యపుస్తక పరిధిని దాటి నేర్చుకోవడంకోసం ప్రాజెక్టుపనులు చేర్చారు. పాఠంలోని విషయాన్ని అర్థంచేసుకోవడానికి సందర్భోచితంగా పదాల అర్థాలు తెలుసుకోవడానికి పాఠ్యపుస్తకం చివర **'పదవిజ్ఞానం'** పేరుతో నిఘంటువును చేర్చారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన జరపడానికి వీలుగా పాఠంలోని విషయాలను కూర్చారు. గద్య, పద్య పాఠాలు వేర్వేరుగా ఇవ్వకుండా పాఠాల స్వభావం, నిడివి ఆధారంగా వరుస క్రమంలో అమర్చారు. భాషోపాధ్యాయులు పాఠ్యాంశం ముందున్న అంశాలతో బోధనాభ్యసన ప్రక్రియలు ప్రారంభించి తర్వాత పాఠంలోని విషయాన్ని చర్చలు, ప్రతిచర్చల ద్వారా అవగాహన కల్పించాలి. పాఠ్యాంశంలోని జాతీయాలు, పదబంధాలు, ముఖ్యమైన సందేశాత్మక వాక్యాలు, సంఘటనల గురించి లోతైన చర్చద్వారా అవగాహన కల్పించాలి. విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందింపజేయాలి. తరువాత **'ఇవి చేయండి'**లోని అభ్యాసాలపై సాధన చేయించాలి. భాషాసామర్థ్యాల సాధనలో పాఠ్యపుస్తకం ఉపాధ్యాయుడికి ఒక సహకారి మాత్రమే. పరామర్శ గ్రంథాలను, పాఠశాల గ్రంథాలయాన్ని తాను వినియోగించుకుంటూ పిల్లలు వినియోగించుకునేలా భాషావాతావరణాన్ని కల్పించాలి.

ఈ వాచకం రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులు, విషయనిపుణులు, ఉపాధ్యాయులు, చిత్రకారులతోపాటు, సలహాలు, సూచనలు అందజేసిన వారందరికీ ధన్యవాదాలు. ఈ వాచకం పిల్లల్లో భాషాభిరుచికి, సాహిత్యాభిలాషకు, భాషాసామర్థ్యాల సాధనకు దోహదపడి ఉత్తమ వైఖరి కల్గిన వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 30-04-2016

స్థలం : హైదరాబాద్.

**సంచాలకులు**

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదువాలి.
- **'విద్యార్థులకు సూచనలను'** ముందుగా మీరు చదువండి. వాటిని మీ విద్యార్థులతో చదివించండి. వారికి అవి అర్థమైనాయో లేదో పరిశీలించండి.
- ఈ వాచకాన్ని 105 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు.
- సగటున ఒక్కొక్క పాఠానికి 12 కాలాంశాలు అవసరమవుతాయి.
- వీటిలో 'చదువండి – ఆలోచించండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు కాలాంశాలను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 కాలాంశాల వరకు కేటాయించుకోవాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా 5 కాలాంశాలను వినియోగించాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'బొమ్మను చూడండి – ఆలోచించి చెప్పండి' / 'చదువండి – ఆలోచించి చెప్పండి'** అనే అంశాలు ఉన్ముఖీకరణకు సంబంధించినవి. వీటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను పిల్లలతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని అర్థ సంగ్రహణ కృత్యాలను వ్యక్తిగత కృత్యాలుగా నిర్వహించాలి. ఇందుకోసం తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- పాఠం బోధించడమంటే విషయాన్ని వివరించడం మాత్రమే కాదు. దాంట్లోని విలువలను, కవి హృదయాన్ని, అంతరార్థాన్ని విద్యార్థులు అర్థం చేసుకొనేలా చూడాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. పదబంధాలు, జాతీయాలు, ఆలోచనాత్మక, సందేశాత్మక వాక్యాలపట్ల చర్చద్వారా, ప్రశ్నించడం ద్వారా విద్యార్థులే అవగాహన పొందేలా చేయాలి. విద్యార్థుల అభిప్రాయాలను చెప్పించడం, సమకాలీన అంశాలతో అన్వయించడం, బహుకోణాల్లో విశ్లేషించడం వంటివి చేయాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు విద్యార్థుల భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి ఒక కాలాంశం చొప్పున కేటాయించారు. కాబట్టి ఆయా కాలాంశాలలో విద్యార్థులు వాటిని ఎలా రాయాలో అవగాహన కల్పించాలి. విద్యార్థులు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- పదో తరగతి వార్షిక పరీక్షలు బోర్డు పరీక్ష కాబట్టి **విద్యార్థులు సొంతంగా రాయడాన్ని ప్రోత్సహించాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీమెటీరియల్స్, ప్రశ్నల బ్యాంకులు వంటివి చూసి రాయడాన్ని పూర్తిగా నిరోధించాలి.** ఎందుకంటే పరీక్షలో పుస్తకంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగానే రావు. ఇలాంటి స్వభావం కలిగిన ప్రశ్నలు వస్తాయి. పాఠంలోని అభ్యాసాలను సొంతంగా రాయగల్గిన విద్యార్థులు మాత్రమే వీటికి సమాధానాలు రాయగలుగుతారు.
- **'అవగాహన – ప్రతిస్పందన'** అభ్యాసంలో ఇచ్చిన **'వినడం – మాట్లాడడం'** కోసం ఇచ్చిన ప్రశ్నలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. **'చదువడం – అర్థం చేసుకోవడాని'**కి ఉద్దేశించిన అభ్యాసాలను వ్యక్తిగత కృత్యంగా నిర్వహించాలి. పాఠం చదివి జవాబులు రాయాల్సిన ప్రశ్నలను ఇంటిపనిగా ఇవ్వాలి.
- **'వ్యక్తీకరణ – సృజనాత్మకత'** అభ్యాసంలోని ప్రశ్నలు స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలకు సంబంధించినవి. వీటిలో లఘుసమాధాన ప్రశ్నలను పాఠం బోధించేటప్పుడే ఇంటిపనిగా ఇవ్వాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయడానికి పూర్తి తరగతి గదిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా రాయించాలి. వాటిని చదివించాలి. విద్యార్థులు రాసిన సమాధానాలు విషయం, భావాలు, వాక్యాలు, పదాలు, అక్షరదోషాల పరంగా సరిచేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాయడానికి తగిన ఉదాహరణలిచ్చి అవగాహన కల్పించాలి. జట్లలో రాయమనాలి. వీటిని ప్రదర్శింపజేసి చర్చద్వారా సరిదిద్దాలి. ఆ తరవాత వీటిని ఇంటిపనిగా ఇచ్చి వ్యక్తిగతంగా రాయమనాలి.
- ప్రాజెక్టు పనులగురించి ముందుగా సూచనలివ్వాలి. రెండు, మూడు రోజుల సమయం ఇవ్వాలి. తరవాత విద్యార్థులు రాసిన వాటిని సరిదిద్ది ప్రదర్శింపజేయాలి.
- పాఠం పూర్తి కావడమంటే **'బొమ్మను చూడండి' / 'చదువండి – ఆలోచించి చెప్పండి'** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠం చివర ఇచ్చిన సూక్తివరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించడం. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి 2) సబ్జెక్టు 3) అవసరమైన కాలాంశాల సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

  5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు 7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు 2) అవసరమైన కాలాంశాల సంఖ్య 3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) కాలాంశాల వారీగా విభజన

| కాలాంశం సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ 6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతికాలాంశంలో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి–

  **I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ

  **II. పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన** : విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయులు ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ – అవగాహన, సామర్థ్యాల సాధన.

  **III. విద్యార్థుల అవగాహన – పరిశీలన;** **IV. మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), మేగజైన్‌లు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవితచరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- విద్యార్థులు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# వందేమాతరం

**– బంకించంద్ర ఛటర్జీ**

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

**– రవీంద్రనాథ్ ఠాగూర్**

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

**– పైడిమర్రి వేంకట సుబ్బారావు**

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
ప్రా.పా., కన్నాల, మంథని, కరీంనగర్ జిల్లా.

**చక్రవర్తుల శ్రీనివాస్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., చర్లపల్లి, పరకాల (మం), వరంగల్ జిల్లా.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**గూడూరు అనిత,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., చీటూరు, వరంగల్ జిల్లా.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా., చెన్నూర్, ఆదిలాబాదు.

**అవుసుల భానుప్రకాశ్,** ఎస్.ఎ. (తెలుగు),
జి.ప.ఉ.పా., లోనికలాన్, మెదక్ జిల్లా.

**కందాడై రంగరాజు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., రంగాపురం, రంగారెడ్డి జిల్లా.

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., కార్ఖానగడ్డ, కరీంనగర్.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పాఠశాల, హిమాయత్ నగర్,
సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** భాషోపాధ్యాయిని,
ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్, మలక్‌పేట, హైదరాబాదు.

**వొజ్జల శరత్ బాబు,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్ పాఠశాల, హైదరాబాదు.

**కె.కె.వెంకటశర్మ,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పా., మొగల్‌పుర-1, హైదరాబాదు

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

**I. అవగాహన – ప్రతిస్పందన**

దీంట్లో వినడం – మాట్లాడడం; ధారాళంగా చదివి, అర్థంచేసుకొని, వ్యక్తీకరించడం అనే సామర్థ్యాలుంటాయి. వీటిలో విద్యార్థులు కింది అంశాలను చేయగలగాలి.

- విన్న, చదివిన అంశాలను అర్థం చేసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తపరచగలగాలి.
- తమ స్పందనలను చెప్పగలగాలి. కారణాలను వివరించగలగాలి.
- పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలు, సొంతమాటల్లో చెప్పగలగాలి.
- భావాలకు తగిన పద్యపాదాలను, గేయపాదాలను గుర్తించగలగాలి. శీర్షిక సూచించగలగాలి.
- చదివిన అంశంలోని కీలకాంశాలను, కీలకపదాలను రాయగలగాలి.
- తారుమారైన పద్యపాదాలను, గేయ పంక్తులను సరిచేసి రాయగలగాలి.
- అపరిచిత గద్యం లేదా పద్యం లేదా కవితను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి. ప్రశ్నలు కూడా తయారుచేయగలగాలి.
- పాఠంలో చుక్కగుర్తున్న పద్యాలను చదివి, అర్థం చేసుకొని భావాలు రాయగలగాలి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

దీంట్లో స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలుంటాయి. వీటిలో విద్యార్థులు కిందివి చేయగలగాలి.

- 'గేయ' సారాంశాలు రాయగలగాలి.
- అభిప్రాయాలను రాయగలగాలి. కారణాలు వివరించగలగాలి.
- రచయిత అభిప్రాయాన్ని గ్రహించి వివరించగలగాలి.
- వ్యాసం, పోస్టరు తయారుచేయగలగాలి. గేయాన్ని పొడిగించగలగాలి. కథ, ఆహ్వానపత్రిక, లేఖ, సంభాషణ, స్వగతం వంటివి రాయగలగాలి.

**III. భాషాంశాలు**

ఇది పదజాలం, వ్యాకరణాంశాలకు సంబంధించినది. కింది తరగతుల్లో నేర్చుకున్నవాటితోపాటు విద్యార్థులు కిందివి చేయగలగాలి.

- పదాలకు అర్థాలు, పర్యాయ పదాలను రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగాలి.
- ప్రకృతికి వికృతిపదాలు, వికృతికి ప్రకృతిపదాలు రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలను వినియోగించగలగాలి.
- భాషాభాగాలు, విభక్తులు, క్రియలు, సమాపక, అసమాపక క్రియలు, కాలాలు వంటివి గుర్తించగలగాలి.
- సంధి పదాలను గుర్తించగలగాలి. వాటిని విడదీయడం, కలుపడం చేయగలగాలి.

**IV. ప్రాజెక్టుపనులు**

- ఇవి వివిధ సామర్థ్యాల సమాహారం, వివిధ సామర్థ్యాలను సందర్భోచితంగా వినియోగించే శక్తిని విద్యార్థులకు కలిగిస్తాయి. కథలు, పద్యాలు, గేయాలు, కవితలు, ప్రముఖవ్యక్తుల వివరాలు, సంఘటనలు, దర్శనీయ స్థలాల చిత్రాలు మొదలయినవి సేకరించి నివేదికలు రాసి ప్రదర్శించాలి. పాఠ్యపుస్తకంలో పదజాలం ఆధారంగా బాల నిఘంటువును తయారుచేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విషయసూచిక

## 9వ తరగతి

### పాఠ్యాంశాలు


| క్ర.సం. | పాఠం పేరు | కవి/రచయిత | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆణిముత్యాలు | నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, కొఱవి గోపరాజు | నైతిక విలువలు | పద్యం | జూన్ | 2 |
| 2. | ఉడుతాభక్తి | – | పరోపకారబుద్ధి | కథ | జూలై | 12 |
| 3. | జాతిగౌరవం | డా॥సి.నారాయణరెడ్డి | దేశభక్తి | పాట | ఆగష్టు | 24 |
| 4. | హాస్యప్రవృత్తి | హేమలతా లవణం | వ్యక్తిత్వం | వ్యాసం | సెప్టెంబర్ | 34 |
| 5. | ప్రార్థన | మహ్మద్ కులీ కుతుబ్ షా | సామాజిక శ్రేయస్సు | వచనకవిత | అక్టోబర్ | 46 |
| 6. | నా గురించి | సుద్దాల హనుమంతు | స్ఫూర్తి | ఆత్మకథ | నవంబర్ | 53 |
| 7. | మంచి చెడ్డలు | కాళోజి నారాయణరావు | వ్యక్తిత్వ వికాసం | వచనకవిత | డిసెంబర్ | 67 |
| 8. | గరీబోణ్ణి | ఎం.బి.సీతారామారావు | సామాజికస్పృహ | స్వగతం | జనవరి | 75 |


పదవిజ్ఞానం - 85-88


SCERT TELANGANA

# 1. ఆణి ముత్యాలు

– నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, కొఱవి గోపరాజు

కింది బొమ్మను చూడండి




**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరున్నారు.
2. పిల్లవాడు ఏమి చదువుతున్నాడు?
3. ఇలాంటి వాటిని ఏమంటారు?
4. మీకు తెలిసిన ఒక నీతి వాక్యం చెప్పండి.

**పాఠం ఉద్దేశం**

ప్రాచీన కవులు రాసిన కావ్యాలలో అనేక నీతిపద్యాలు ఉన్నాయి. అట్లాంటి నీతిపద్యాలను వాటిలోని విలువలను, విద్యార్థులకు తెలియచెప్పటమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం పద్య ప్రక్రియకు చెందినది. ఛందోబద్ధమైన రచనకు 'పద్యం' అని పేరు. ఈ పద్యాలు నన్నయ, తిక్కన, ఎఱ్ఱనలు రాసిన 'మహాభారతము' నుండి అట్లే కొఱవి గోపరాజు రాసిన 'సింహాసన ద్వాత్రింశిక' నుండి తీసుకోబడినాయి.

## కవి పరిచయం



(ఊహాచిత్రం)
11వ శతాబ్దం

ఈ పాఠంలోని మొదటి పద్యం నన్నయ రాసిన ఆంధ్రమహాభారతంలోనిది. ఆంధ్రమహాభారతంలోని మొదటి రెండున్నర పర్వాలను ఇతడు రాశాడు. ఈయన రాజరాజనరేంద్రుని ఆస్థానకవి 'ఆంధ్రశబ్ద చింతామణి' ఈయన రాసిన మరో గ్రంథం.



(ఊహాచిత్రం)
13వ శతాబ్దం

ఈ పాఠంలోని రెండో పద్యం తిక్కన సోమయాజి రాసిన ఆంధ్రమహాభారతంలోనిది. ఆంధ్రమహాభారతంలో 3వ పర్వం నుండి 18వ పర్వం వరకు ఈయన రాశాడు. ఈయన నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధి ఆస్థానకవి. 'నిర్వచనోత్తర రామాయణం' ఈయన రాసిన మరో గ్రంథం.



(ఊహాచిత్రం)
14వ శతాబ్దం

ఈ పాఠంలోని మూడో పద్యం ఎఱ్ఱన రాసిన ఆంధ్రమహాభారతంలోనిది. నన్నయ రాసిన అరణ్యపర్వంలోని మిగిలిన భాగాన్ని ఎఱ్ఱన పూర్తిచేశాడు. ఈయన ప్రోలయవేమారెడ్డి ఆస్థానకవి 'ఉత్తర హరివంశము' ఈయన రాసిన మరో గ్రంథం.



(ఊహాచిత్రం)
15వ శతాబ్దం

ఈ పాఠంలోని నాలుగు, ఐదు, ఆరు పద్యాలు కొఱవి గోపరాజు రాసిన 'సింహాసన ద్వాత్రింశిక' అనే కథాకావ్యంలోనిది. ఈయన పల్లికొండ సంస్థానాన్ని పాలించిన మహారాజు రాణామల్లన ఆస్థానపండితుడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చదివే పద్యాలను శ్రద్ధగా వినండి. మీరూ చదువండి.
- మీ టీచర్ చెప్పే పద్య తాత్పర్యాలను వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలతో పోల్చుకొండి.
- పాఠం చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు పదపట్టిక లేదా నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

### I



✿1. కం : పలుమఱు శపథంబులు, నం
జలియును, నభివాదమును, సామప్రియ భా
షలు, మిథ్యా వినయంబులుఁ
గలయవి దుష్ట స్వభావ కాపురుషులకున్

– నన్నయ; మహాభారతం



✿2. కం : ధనమును, విద్యయు, వంశం
బును, దుర్మతులకు మదంబుఁ బొనరించును, స
జ్జనులైన వారికడఁకువ
యును, వినయము, నివియతెచ్చు నుర్వీనాథా!

– తిక్కన; మహాభారతం

**ఆలోచించండి - చెప్పండి**

1. చెడ్డవారి స్వభావం ఎట్లా ఉంటుంది?
2. చెడ్డవారికి గర్వాన్ని కల్గించేవి ఏవి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II



✿3. కం : శరణంబని వచ్చిన భీ
కర శత్రువు నయినఁ బ్రీతిఁగా వగవలయున్
గరుణాపరుల తెఱంగిది;
యిరవుగ సరిగావు దీనికే ధర్మంబుల్

– ఎఱ్ఱన; మహాభారతం



✿4. ఆ.వె. : దానధర్మములకు బూనక తనపొట్ట
నినుపుకొన దలంచు జనుడె పశువు
పసరమైన మెఱుగు బండియీడుచు దున్ను
నంత కంటె గష్టుడండ్రు బుధులు

– కొఱవి గోపరాజు; సింహాసన ద్వాత్రింశిక

### ఆలోచించండి - చెప్పండి

1. దయగలవారు ఏం చేస్తారు?
2. దానధర్మాలు ఎందుకు చేస్తారు? ఏమేమి దానం చేయవచ్చు?

## III



✿5. కం : ధనమునకు దానము దప
మున కాచారమును రాజ్యమున కాజ్ఞయు జీ
వనమునకు యశము విద్యకు
వినయంబును నీతులకు వివేకము ఫలముల్.

– కొఱవి గోపరాజు; సింహాసన ద్వాత్రింశిక

SCERT TELANGANA




✿6. కం : పరభూమికి జనుచో ద
స్కరులకు నగపడదు వ్రేగుగా దెచ్చట నె
వ్వరినైన హితుల జేయును
ధరలో మఱి విద్యబోల ధనములు గలవే

– కొఱవి గోపరాజు; సింహాసన ద్వాత్రింశిక

## ఆలోచించండి - చెప్పండి

1. 'దానం చేయని ధనం వ్యర్థం' ఎందుకు?
2. 'విద్య గొప్పధనం' ఎట్లో చెప్పండి.

## తాత్పర్యాలు

1. మాటిమాటికి ఒట్లు పెట్టుకోవడం, అయినదానికీ కానిదానికీ దండాలు పెట్టడం, నమస్కారం చేయడం, తన మనసులో లేకున్నా ఎదుటి వానికి నచ్చే మాటలు మాట్లాడడం, దొంగవినయాలను ప్రదర్శించడం – ఇవన్నీ చెడ్డవాళ్ళ లక్షణాలు.
2. ఓ మహారాజా! ధనం, విద్య, వంశం అనేది చెడ్డవాళ్ళకు గర్వాన్ని కలిగిస్తాయి. ఇదే మంచి వారికి గర్వం లేకుండా చేసి వినయాన్ని పెంపొందిస్తాయి.
3. ఎంత భయంకర శత్రువైనా శరణుకోరి వస్తే ప్రేమతో కాపాడాలి. దయగలవారు ఇట్లాగేచేస్తారు. ఏ ధర్మాలు దీనికి సాటిరావు.
4. దానధర్మాలు చేయక, తన ఆకలి తీర్చుకోవడానికి మాత్రమే ఆలోచించే మనిషే పశువు. నిజానికి పశువే మెరుగు. ఎందుకంటే పశువు బండిలాగుతుంది. పొలం దున్నుతుంది. మనిషి ఆ మాత్రం కష్టంకూడా లేకుండా తన పొట్ట నింపుకోవాలని చూస్తాడు.
5. ధనముంటే దానికి ఫలం దానం చేయడమే అట్లే తపస్సుకు ఫలం మంచినడవడిక. రాజ్యాధికారానికి ఫలం సక్రమమైన పరిపాలన. బ్రతుకుకు ఫలం కీర్తిని సంపాదించుట. విద్యకు ఫలం వినయాన్ని కలిగిఉండుట. నీతికి ఫలం వివేకంతో గ్రహించడమే.
6. వేరే ప్రాంతాలకు పోయేటప్పుడు దొంగలెవరైనా ఎత్తుకొని పోదామనుకున్నా, విద్య అనే ధనం కళ్ళకు కనపడదు. అతిశయించిన వారిని కూడా మన మేలుకోరేవారిగా చేస్తుంది. అట్లాంటి విద్యకు సమానమైన ధనం లోకంలోనే లేదు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) ఈ పాఠం ద్వారా మీరు తెలుసుకున్న మంచి విషయాలను చెప్పండి.

2) పద్యాలను చదువండి. వాటి భావాలను చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పద్యపాదాలు / వాక్యాలు ఏ పద్యాల్లో వచ్చాయో చెప్పండి.**

1) సామప్రియ భాషలు, మిథ్యా వినయంబులు గలయవి.

2) కరుణాపరుల తెఱంగిది.

3) విద్యకు వినయంబును.

4) ఎవ్వరినైన హితులజేయును.

**ఆ) కింది పద్యపాదాల్లో పదాలు తారుమారు అయ్యాయి. వాటిని క్రమంలో ఉంచి రాయండి.**

బూనక దానధర్మములకు తన పొట్ట

జనుడె పశువు దలంచు నినుపుకొన్న

మెఱుగు పసరమైన దున్ను బండియీడుచు

బుధులు నంతకంటె గష్టుడంద్రు

**ఇ) కింది అపరిచిత పద్యాన్ని చదువండి.**

అల్పుడెపుడు పలుకు నాడంబరముగాను
సజ్జనుండు పలుకు చల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ! వినురవేమ!

పై పద్యపాదం ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.

1) ఆడంబరముగా పలికేవాడు ________________.

2) సజ్జనుడు (మంచివాడు) ________________ గా మాట్లాడుతాడు.



SCERT TELANGANA

3) కంచు, కనకాల్లో ఎక్కువ శబ్దం చేసేది ______________.

4) పై పద్యంలో కనకంతో పోల్చబడినవాడు ______________.

5) ఈ పద్యం ______________ శతకం లోనిది.

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) చెడ్డవాళ్ళను ఎట్లా గుర్తించవచ్చు?

2) చెడ్డవాళ్ళకు గర్వం వేటివల్ల కలుగుతుంది? ఎందుకు?

3) 'దొంగలకు దొరకని ధనం విద్య!' ఎట్లాగో వివరించండి?

4) పశువుకంటె హీనుడు ఎవరు? ఎందుకు?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) మనం నిత్యజీవితంలో పాటించవలసిన ఎన్నో మంచి విషయాలు శతక పద్యాల్లో ఉంటాయి. ఎట్లాగో వివరించండి.

### సృజనాత్మకత / ప్రశంస

1) మీ పాఠశాలలో జరుగబోయే పద్యాల పోటీ కార్యక్రమంలో ఇతర పాఠశాలల విద్యార్థులను ఆహ్వానిస్తూ ఒక ఆహ్వాన పత్రం తయారుచేయండి. ప్రదర్శించండి.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలకు సరైన పర్యాయ పదాలు గుర్తించి రాయండి.**

1) శపథము - ______________

ఎ) ఆన, తాన  బి) ఒట్టు, ప్రతిజ్ఞ  సి) రథము, పథము  డి) ఒట్టు, బిట్టు





SCERT TELANGANA

2) అభివాదము – ____________________

ఎ) వందనము, చందనము　　　బి) సంస్కారం, పరిష్కారం

సి) నమస్కారం, వందనం　　　డి) అందం, చందం

3) సజ్జనులు – ____________________

ఎ) సత్పురుషులు, మంచివారు　　　బి) మంచివారు, చెడ్డవారు

సి) ఇచ్చువారు, మంచివారు　　　డి) తెచ్చువారు, చెడ్డవారు

4) బుధులు – ____________________

ఎ) పండితులు, పామరులు　　　బి) విద్వాంసులు, అజ్ఞానులు

సి) విద్వాంసులు, పండితులు　　　డి) పామరులు, వామనులు

5) తస్కరుడు – ____________________

ఎ) చోరుడు, వీరుడు　బి) చోరుడు, దొంగ　సి) చోరుడు, ధీరుడు　డి) దొంగ, దొర

**ఆ) కింది వాక్యాల్లో గీత గీసిన ప్రకృతి పదాలకు వికృతులు రాయండి.**

1) విద్య లేనివాడిని వింత పశువు అంటారు. ____________

2) తన పొట్ట మాత్రమే నింపుకోవాలని ఆలోచించేవాడు పశువు. ____________

3) శ్రీరాముడు తండ్రి ఆజ్ఞ ప్రకారం అడవులకు వెళ్ళాడు. ____________

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలు ఏ భాషా భాగాలో గుర్తించండి.**

1) రహీం హైదరాబాదుకు వెళ్ళాడు.

2) ఆమె బడికి వెళ్ళింది.

3) మధు పాఠశాలకు వెళుతున్నాడు.

4) కుక్క విశ్వాసం గల జంతువు.

5) అది కొబ్బరి చెట్టు.

SCERT TELANGANA

**విశేషణం**

★ **కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలను పరిశీలించండి.**

1) పాలపిట్ట అందంగా ఉన్నది.

2) నేను జాతరలో ఎర్రని గాజులు కొన్నాను.

3) వేపకాయ చేదుగా ఉంటుంది.

4) సనా మంచి విద్యార్థిని.

5) సంజయ్ వేగంగా పరుగెత్తుతాడు.

పై వాక్యాల్లో 'అందంగా, ఎర్రని, చేదుగా, మంచి, వేగంగా' అనే పదాలున్నాయికదా! ఇవి ఆయా వస్తువులకు సంబంధించిన గుణాలను తెలుపుతాయి. ఇలా గుణాలను తెలిపే పదాలను **'విశేషణములు'** అంటారు.

**అ) కింది వాక్యాలు చదువండి. విశేషణాల కింద గీత గీయండి.**

1) ఏనుగు పెద్ద జంతువు.

2) తాటి చెట్టు పొడవుగా ఉంటుంది.

3) చిలుక అందమైన పక్షి.

4) కాటుక నల్లగా ఉంటుంది.

5) పులి క్రూర జంతువు.

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

♦ పాఠశాల గ్రంథాలయం నుండి ముగ్గురు లేదా నలుగురు శతక కవుల సమాచారాన్ని వారి శతకాల్లోంచి ఒక పద్యాన్ని, దాని భావాన్ని సేకరించి రాయండి. తరగతిలో చదివి వినిపించండి.

**సూక్తి**

**మంచి మాటలు ఎంతో మంది చెప్తారు.**
**కాని వాటిని కొంతమందే ఆచరించి చూపుతారు.**
**వారినే లోకము మహాత్ములుగా కీర్తిస్తుంది.**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## చదువండి - తెలుసుకొండి

### సుగ్రా హుమయూన్ మిర్జా

ముస్లిం స్త్రీల విద్య కోసం, సాంస్కృతికాభివృద్ధి కోసం జీవితమంతా వెచ్చించిన బేగం సుగ్రా హుమయున్ మిర్జా మంచి కవయిత్రి, రచయిత్రి. ఈమె హైదరాబాదులో జన్మించింది. సూఫీ సాంప్రదాయానికి, టర్కీ జాతికి చెందిన ఆమె తండ్రి నిజాం సైన్యంలో వైద్యునిగా పనిచేసేవాడు. సుగ్రా చిన్నతనంలో ఇంట్లోనే పర్షియన్, ఉర్దూ భాషలు నేర్చుకున్నది. పద్దెనిమిదేళ్ళ వయసులో సయ్యద్ హుమయూన్ మిర్జాతో ఆమెకు వివాహమైంది. పన్నెండేళ్ళ వయసునుంచే ఆమె జాతీయభావాలవైపు ఆకర్షితురాలయ్యింది. తనకు ఎంత వ్యతిరేకత, ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిలబడి, స్త్రీల హక్కుల కోసం, స్త్రీలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో బతికే పరిస్థితులు కల్పించటం కోసం ఆమె ఒక మహిళా కార్యకర్తగా పనిచేసింది. తయ్యబా బేగం ప్రారంభించిన 'అంజుమన్-ఏ-ఖవాతీన్' అనే సంస్థకు కార్యదర్శిగా పనిచేసింది. ఈ సంస్థ ఎందరో ఉపన్యాసకులనూ, సంఘసేవకులనూ పిలిపించి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఏర్పాటుచేసింది. బేగం సుగ్రా ఇటువంటి సంస్థలను మద్రాసు, ఢిల్లీ, ఔరంగాబాదులలో కూడా ప్రారంభించింది. ఈ సంస్థల్లో మహిళలకు వృత్తి విద్యలను నేర్పేవారు. 1919లో ఈమె బాలికలకోసం రెండు పాఠశాలలను నెలకొల్పింది. ఆ సంవత్సరంలోనే హిందూ స్త్రీలు ఏర్పాటు చేసుకున్న సంఘంలో, ఒకే ఒక హిందూయేతర స్త్రీగా సుగ్రా ఉన్నారు.

ఆమె తన విదేశీ పర్యటనానుభవాలను ఆరు పుస్తకాలుగా ప్రచురించింది. ఐదు నవలలు కూడా రాసింది. ముషీర్-ఏ-నిశ్వాన్ (స్త్రీల మార్గదర్శి), అల్‌నిసా (స్త్రీ), జేబున్నిసా (స్త్రీ రత్నం) అనే పత్రికలకు సంపాదకురాలిగా ఉన్నది. ఆమె 'హయ' అనే కలంపేరుతో కవిత్వం రాసేది. ఆమె తన రచనల్లో హిందూ ముస్లిం ఐక్యతను, స్వదేశీ వస్తువులు వాడాలనే ప్రచారాన్నీ, జాతీయ విశ్వవిద్యాలయాల స్థాపన, మాతృభాషలో విద్యాబోధన వంటి విషయాలను ఎక్కువగా ప్రస్తావించేది. ఆమె సాహిత్యకృషికి హైదరాబాదులోని ప్రముఖులందరూ కలిసి బంగారు పతకాన్ని బహూకరించారు. ఆమె హైదరాబాద్ టెక్స్ట్ బుక్ కమిటీలో గౌరవ సభ్యురాలుగా, రాయల్ ఏసియాటిక్ సొసైటీ సభ్యులుగా ఉన్నారు. అలిఘర్ ముస్లిం కళాశాల స్థాపన కోసం ఆమె విరాళాలు వసూలు చేసింది.

ఆమె తన ఆస్తిలో ఎక్కువ భాగం తాను నెలకొల్పిన 'మదర్‌సా-ఎ-సఫాదారియా' అనే బాలికల పాఠశాలకు ఇచ్చింది. అది ప్రస్తుతం ప్రభుత్వ సహాయంతో నడిచే ఉర్దూ పాఠశాలగా ఉంది. దానిలో 1400 మంది బీద బాలికలు చదువుకుంటున్నారు. మూసీనది వరదల సందర్భంగా ఆమె ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపట్టి వరదబాధితులను ఆదుకున్నది. ఆమె తన జీవితకాలంలో ప్రపంచంలోని సుప్రసిద్ధ వ్యక్తులెందరితోనో స్నేహం చేసింది. లండన్ వెళ్ళినపుడు బ్రిటీష్ రాణిని కలుసుకుని రాయల్ గార్డెన్ పార్టీకి హాజరైంది. స్విట్జర్లాండ్ వెళ్ళినపుడు పదవికోల్పోయిన టర్కీసుల్తాన్ రెండవ అబ్దుల్ మజీద్‌కు అతిథిగా ఉన్నారు. రవీంద్రనాథ ఠాగూర్, సరోజినీ నాయుడు వంటి స్నేహితులు హైదరాబాదులో సుగ్రా ఆతిథ్యం స్వీకరించారు. బేగం సుగ్రా ఆగాఖాన్ ప్యాలెస్‌కు వెళ్ళి గాంధీనీ, కస్తూర్బానూ సందర్శించింది. రాష్ట్రంలో, దేశంలో, అంతర్జాతీయంగా తన పరిధి విస్తరించుకుంటూ స్త్రీల వికాసం కోసం కృషిచేసిన బేగం సుగ్రా హుమయూన్ మిర్జా ఆంధ్రుల చరిత్రలో మరువలేని మనిషి.



SCERT TELANGANA

# 2. ఉడుతాభక్తి

**కింది బొమ్మను చూడండి**



### ప్రశ్నలు

1. పై బొమ్మలో మీకు ఎవరెవరు కనిపిస్తున్నారు?
2. వారు ఏం చేస్తున్నారు?
3. వారు చేసే పనుల వల్ల ఎవరికి మేలు జరుగుతుంది?
4. మీరు ఎవరికి, ఎప్పుడు, ఏ సందర్భంలో సహాయం చేశారు.

### పాఠం నేపథ్యం / ఉద్దేశం

రాముడు సీతను తీసుకొనిరావడానికి లంకకు వెళ్ళాల్సి వచ్చింది. లంకకు వెళ్ళాలంటే సముద్రం దాటాలి. అందుకు దానిపై వారధి నిర్మించాలి. వారధి నిర్మాణంలో వానరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ మహాకార్యంలో నేను సైతం అంటూ ఒక ఉడుత పాల్గొంది. ఆ ఉడుత తన శక్తి సామర్థ్యాలను అంచనా వేసుకోకుండా సహాయం చేయాలన్న కోరికతో వారధి నిర్మాణంలో పాల్గొంది.

సహాయం చేయాలనే కోరికే ఉంటే చిన్నా పెద్దా అనే తేడాలేదని, సహాయం ఎవరైనా చేయవచ్చని, మంచి మనస్సుతో చేసే ఏ కొంచెం పని అయినా గొప్ప ఫలితాన్ని ఇస్తుందని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' అనే ప్రక్రియకు చెందినది. ఈ పాఠానికి మూలం గోనబుద్ధారెడ్డి రాసిన 'రంగనాథ రామాయణం'. తెలుగులో వచ్చిన తొలి రామాయణం ఇది. 13వ శతాబ్దికి చెందిన బుద్ధారెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వర్ధమానపురాన్ని రాజధానిగా పాలించాడు. విద్యార్థుల సౌకర్యార్థం దీనిని వచనంలో రాయడం జరిగింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయుడు చెప్పే కథను వినండి. బొమ్మల ద్వారా తెలుసుకొన్న విషయాలను కథతో పోల్చుకొండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

### I

సముద్రం అల్లకల్లోలంగా ఉంది. పెద్ద పెద్ద అలలు ఎగసిపడుతున్నాయి. అలల చప్పుడు చెవులు చిల్లులు పడేటట్లు చేస్తున్నది. భయంకరమైన జలచరాలు అటూ ఇటూ తిరుగుతూ చూసేవారికి గుండెదడ పుట్టిస్తున్నాయి. ఇవేవీ పట్టించుకోకుండా తమపనిలో మునిగిపోయారు వానర భల్లూకవీరులు. ఆ సముద్రంపై వారధి కట్టడమే ఇప్పుడు వారిముందున్న ఏకైక లక్ష్యం. వారధి కడితేనే వానరవీరులతో శ్రీరాముడు లంక చేరగలడు. రావణున్ని జయించగలడు. సీతమ్మను తేగలడు. కాని వారధి కట్టడం అంత సులభం కాదు. కదిలే సముద్రంపై వానర సైన్యం కదలడానికి వీలుగా స్థిరంగా కట్టాలి. అది కూడా నూరు యోజనాల పొడవులో రూపుదిద్దుకోవాలి. ఊహిస్తేనే శరీరం జలదరిస్తుంది. కాని ఊహల్లోనే కూర్చుంటే ఏపనీ సాధ్యం కాదు. అందుకే శ్రీరాముని ఆజ్ఞమేరకు వారధి నిర్మాణానికి నడుంబిగించారు వానర భల్లూకవీరులు.




SCERT TELANGANA

సముద్రపు అలలతో పోటీపడుతూ వారి ఉత్సాహం ఉరకలు వేస్తున్నది. ఉత్సాహం ముందు లక్ష్యం చిన్నదైపోతుంది. చెట్లను కూకటివేళ్లతో పెకలించి భుజానికెత్తుకుంటున్నారు కొందరు. పెద్ద పెద్ద బండలను బంతుల్లాగ పట్టుకొస్తున్నారు మరికొందరు. చిన్న చిన్న కొండలనే ఏకంగా ఎత్తుకొస్తున్నారు ఇంకొందరు. ఎవరి శక్తిమేరకు వారు పాటుపడుతున్నారు. పనిదొంగలెవరూ లేరక్కడ. ఏ పనైనా చేయగలిగిన శక్తి ఉండి కూడా చేయకపోవడం మహాపాపం. చెట్లూ గుట్టలూ రాళ్ళు రప్పలూ తీసుకువచ్చి సముద్రంలో పడేస్తున్నారు ఆ వీరులంతా. వాటన్నిటినీ ఒక పద్ధతిలో అమర్చే బాధ్యతను నెత్తికెత్తుకున్నాడు నలుడు. నలుడు నిర్మాణ విద్యలో ఆరితేరినవాడు. అందుకే వారధి నిర్మాణ బాధ్యతను అతనికి అప్పజెప్పాడు శ్రీరాముడు. "సమర్థుల చేతిలో ఏపనైనా సఫలమౌతుంది."

## II

అలుపు సొలుపు లేకుండా వీళ్ళంతా కష్టపడడాన్ని ఒక ఉడుత చూసింది. మనసు పొంగిపోయింది దానికి. ఎన్నో ఆలోచనలు దాన్ని నిలువనీయడంలేదు. "ముందున్న లక్ష్యం చాలా పెద్దది. ధర్మాన్ని నిలబెట్టడానికి కంకణం కట్టుకున్న శ్రీరాముడి పని ఇది. పరమ పవిత్రమైనది. వారధి కట్టడానికి అందరూ కష్టపడుతుంటే నేను చేతులు ముడుచుకొని కూర్చోవడం బాగాలేదు. ఈ పని తొందరగా పూర్తికావాలంటే నేను కూడా ఇందులో పాల్గొనాలి. వీరికి తోడుగా నిలువాలి. నేను చేయగలిగినదంతా చేయాల్సిందే. ఒక మంచిపనికి అందరం సహకరించాల్సిందే" అని గట్టిగా నిర్ణయించుకొన్నది.



### ఆలోచించండి - చెప్పండి

1. సముద్రంపై వారధిని ఎందుకోసం కడుతున్నారు?
2. ఎంత బరువు నైనా వానరులు సులభంగా ఎత్తుకరావడానికి గల కారణం ఏమిటి?
3. నలుని గొప్పతనం ఏమిటి?
4. 'ఊహల్లో కూర్చుంటే ఏ పని సాధ్యంకాదు' అనే వాక్యాన్ని బట్టి మీకేమి అర్థమయ్యింది?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మనసులోనే శ్రీరామునికి భక్తితో నమస్కరించింది. సముద్రంలోకి వెళ్ళి మునిగింది. దాని శరీరమంతా బాగా తడిసిపోయింది. వెంటనే బయటకు వచ్చింది. ఇసుకలో అటూ ఇటూ పొర్లాడింది. దాని శరీరానికి ఇసుక అంటుకున్నది. పరుగు పరుగున నలుడు కడుతున్న వారధిపైకి వచ్చింది. తన శరీరానికి అంటుకున్న ఇసుకను అక్కడ రాల్చింది. మళ్ళీ సముద్రంలోకి పరుగుపెట్టింది. ఇసుకను తెచ్చి వారధిపై విదల్చింది. నీరధి వారధి మధ్య సారథి లాగా ఉడుత ప్రయత్నం సాగుతూనే ఉన్నది.

ఉడుత ఉత్సాహాన్ని గమనించాడు శ్రీరాముడు. ఆశ్చర్యం, ఆనందం అతని మనసును ఉక్కిరిబిక్కిరి చేశాయి. లక్ష్మణుణ్ణి పిలిచి ఉడుతను చూపించాడు. "లక్ష్మణా! ఈ ఉడుతను చూడు, వారధి నిర్మాణంలో వానరవీరులతో పోటీపడుతున్నది. వారి శక్తి ముందు తన శక్తి ఎంత అని కూడా ఆలోచించడంలేదు. తాను బుడుతననే ఆలోచన ఈ ఉడుతకు ఏ కోశానా లేదు.





SCERT TELANGANA

### ఆలోచించండి - చెప్పండి

1. వారధి నిర్మాణంలో తానూ పాల్గొనాలని ఉడుత ఎందుకు భావించింది?
2. ఉడుత వారధి నిర్మాణంలో ఎలా పాల్గొన్నది?
3. ఉడుత చేసే పనిని చూసి శ్రీరాముడు ఎందుకు ఆశ్చర్యపోయాడు?
4. ఉడుత సాయానికి శ్రీరాముడు ఇచ్చిన శాశ్వత అభినందన ఏమిటి?

'సంకల్పశక్తిని మించిన శక్తి ఏదీ లేదు. వారధి నిర్మాణంలో తనవంతు సాయం అందిస్తున్న ఈ ఉడుతను చూస్తే చాలా ముచ్చటేస్తున్నది' అని అన్నాడు.

సుగ్రీవుణ్ణి పిలిచాడు శ్రీరాముడు. ఆ ఉడుతను తీసుకురమ్మన్నాడు. సుగ్రీవుడు ఉడుతను తెచ్చి శ్రీరామునికిచ్చాడు. దాన్ని ఎంతో మెచ్చుకొన్నాడు శ్రీరాముడు. ఎంతో అనురాగంతో ఎడమచేతిలోకి తీసుకొన్నాడు. కుడిచేతితో ఉడుత వీపుపై ఆప్యాయంగా దువ్వాడు. శ్రీరాముని వేలి గురుతులు మూడు ఉడుత వీపుపై పడ్డాయి. శ్రీరాముని అభినందనకు గుర్తుగా అవి శాశ్వతంగా నిలిచిపోయాయి. మంచిని అభినందించడం మనసున్నవాని లక్షణం. ఉడుత సాయం చిన్నదే కావచ్చు. కాని ఎందరికో ప్రేరణ. ఇదే జీవితమంటే. అందుకే 'ఉడుతాభక్తి' అన్న జాతీయం తెలుగుభాషలో నేటికీ వెలుగులను విరజిమ్ముతూనే ఉంది.

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) సహాయం చేయడం అనేది ఒక గొప్ప గుణం. మీరు ఎవరికైనా సాయం చేశారా? అప్పుడు మీరు పొందిన అనుభూతితో పాటు వారి స్పందనలను తెలియజేయండి.

2) 'ఉడుతాభక్తి' కథను సొంతమాటల్లో చెప్పండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది గద్యాన్ని చదివి శీర్షికను సూచించండి.**

ఉడుత ఉత్సాహాన్ని గమనించాడు శ్రీరాముడు. ఆశ్చర్యం, ఆనందం అతని మనసును ఉక్కిరి బిక్కిరి చేశాయి. లక్ష్మణుణ్ణి పిలిచి ఉడుతను చూపించాడు. "లక్ష్మణా! ఈ ఉడుతను చూడు, వారధి నిర్మాణంలో వానరవీరులతో పోటీపడుతున్నది. వారి శక్తి ముందు తన శక్తి ఎంత అని కూడా ఆలోచించడంలేదు. తాను బుడుతననే ఆలోచన ఈ ఉడుతకు ఏ కోశానా లేదు. 'సంకల్పశక్తిని మించిన శక్తి ఏదీ లేదు. వారధి నిర్మాణంలో తనవంతు సాయం అందిస్తున్న ఈ ఉడుతను చూస్తే చాలా ముచ్చటేస్తున్నది' అని అన్నాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**ఆ) కింది గద్యాన్ని చదివి 4 ప్రశ్నలు తయారుచేయండి.**

"నా పేరు షేక్ సాదిక్ పాషా. నేను ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుచున్నాను. దివంగత మాజీ రాష్ట్రపతి డా॥ అబ్దుల్ కలాం నాకు స్ఫూర్తి. ఆయన పుస్తకాలు చదివి... కష్టపడి పనిచేయడం, నలుగురికి సాయమందించడం నేర్చుకున్నాను. నిరక్షరాస్యుల్ని బడి బాట పట్టించాలి. నాలాంటి ఇల్లు లేని వాళ్ళు మన దేశంలో చాలా మంది ఉన్నారు. అందుకే పేదరిక నిర్మూలన నా ఆశయం. మనం ఏ స్థాయిలో ఉన్నామని కాదు. సమాజానికి మన వంతుగా ఏం చెయ్యగలమనేదే ఆలోచిస్తాను. చదువును నిర్లక్ష్యం చెయ్యకుండా ఖాళీ సమయాల్లోనే సమాజసేవ చేస్తుంటాను. నా అభిరుచి... పుస్తకాలు చదువడం. గాంధీజీ, నెహ్రూ, భగత్‌సింగ్, అబ్దుల్‌కలాం జీవిత చరిత్రలు చదువుతుంటాను. బాగా చదువుకుని కలెక్టర్ కావాలన్నదే నా లక్ష్యం."

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) 'మంచిపనికి అందరం సహకరించాలి' - సమర్థిస్తూ రాయండి.

2) వానరులు వారధి నిర్మాణం కొరకు ఏమి చేశారో తెలుపండి.

3) ఉడుత చేసిన సాయాన్ని బట్టి మీరేమి తెలుసుకున్నారు?

4) 'సమర్థుల చేతిలో ఏ పనైనా సఫలమౌతుంది' ఎట్లో వివరించండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**


1) 'ఉడుత సాయం' చరిత్రలో ఎందుకు నిలిచిపోయిందో వివరించండి.



SCERT TELANGANA

## సృజనాత్మకత / ప్రశంస

1) కింది బొమ్మను చూడండి. దాని ఆధారంగా కథను ఊహించి రాయండి.



## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

1) కూకటి వేళ్ళు : ______________________

2) అభినందన : ______________________

3) ప్రేరణ : ______________________

**ఆ) కింది పదాల వరుసలను చదువండి. వీటి ఆధారంగా ఖాళీలో సరైన పదాన్ని రాయండి.**

ఉదా: ఉడుత, సముద్రం, ఇసుక, = విదల్చడం

1) వానరులు, రాళ్ళు, వారధి, = __________

2) శ్రీరాముడు, ఉడుతవీపు, నిమరడం, = __________

3) విద్యార్థులు, శ్రద్ధ, పరీక్షలు, = __________

4) హమీదు, రంజాను, మసీదు, = __________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలలోని విశేషణాల కింద గీత గీయండి.**

1) పండుగకు కొత్తబట్టలు వేసుకుంటారు.
2) తోటంతా పచ్చనిచెట్లతో నిండి ఉన్నది.
3) అమ్మపెట్టిన తియ్యని పాయసం ఇంకా తినాలని ఉంది.
4) తెలుగు పుస్తకం అందమైన బొమ్మలతో చూడముచ్చటగా ఉంది.
5) గొప్ప హృదయం కలవారికి ప్రపంచమంతా ఒకే కుటుంబం.

**ఆ) కింది వాక్యాల్లోని ఖాళీలలో సరైన విభక్తి ప్రత్యయాలను రాయండి.**

**( లు, కి, గురించి, ను, వలన, చే, లో )**

1) వారధి కట్టడాన్ని ________ అందరూ కష్టపడుతున్నారు.
2) ఇసుక ________ అటూ ఇటూ పొర్లాడింది.
3) అతని మనసు ________ ఉక్కిరి బిక్కిరి చేశాయి.
4) వానరు ________ పెద్ద పెద్ద బండలను బంతుల్లాగా పట్టుకొస్తున్నారు.
5) శ్రీరాముని ________ ఉడుత అభినందనలు పొందింది.
6) అనారోగ్యం ________ అనేక ఇబ్బందులు ఎదురవుతాయి.
7) ఆ క్రీడాకారుని ________ నాకు చాలా విషయాలు తెలుసు.

### భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు

**★ కింది వాక్యాలు చదువండి. క్రియాపదాల కింద గీత గీయండి.**

1) ఇక్బాల్ బంతి ఆట ఆడుతున్నాడు.
2) అనిత పాట పాడింది.
3) అమ్మ రేపు కొత్త బట్టలు కొనితెస్తుంది.
4) కోతి కొబ్బరి చెట్టు ఎక్కుతూ ఉన్నది.
5) బడి నుండి పిల్లలు విహార యాత్రకు వెళ్ళారు.
6) కవిత వచ్చేవారం ఊరికి పోతుంది.

పై వాక్యాల్లోని క్రియాపదాలలో జరిగిన పని, జరుగుతున్న పని, జరుగబోయే పనిని తెలిపేవి ఉన్నవి. ఆ క్రియాపదాలను కింది పట్టికలో రాయండి.

| జరిగిన పని | జరుగుతున్న పని | జరగబోయే పని |
|---|---|---|
| | | |

SCERT TELANGANA

పట్టికను నింపారు కదా! ఆ పదాల్లోని తేడాను గమనించండి. అవి ఏ కాలాలను చెపుతున్నాయి?

'పాడింది, వెళ్ళారు...' ఈ పదాలు జరిగిపోయిన పనిని గురించి తెలుపుతాయి కదా! ఇట్లా జరిగిపోయిన పనిని గురించి తెలిపితే దానిని **'భూతకాలం'** అంటారు.

'ఆడుతున్నాడు, ఎక్కుతూ ఉన్నది' ఈ పదాలు జరుగుతున్న పనిని తెలుపుతాయి కదా! ఇట్లా జరుగుతున్న పని గురించి తెలిపితే దానిని **'వర్తమాన కాలం'** అంటారు.

'తెస్తుంది, పోతుంది...' ఈ పదాలు జరగబోయే పనిని తెలుపుతాయి కదా! ఇట్లా జరగబోయే పని గురించి తెలిపితే దానిని **'భవిష్యత్ కాలం'** అంటారు.

**ఇ) కింది వాక్యాలు చదువండి. ఏ కాలంలో ఉన్నాయో రాయండి.**

1) ఆదిత్య రేపు హైదరాబాదు వెళ్తాడు. ____________________

2) గీత సినిమా చూసింది. ____________________

3) సవిత పాఠం చదువుతున్నది. ____________________

4) ఆయేషా కథ రాసింది. ____________________

5) రజియా బొమ్మలు గీస్తున్నది. ____________________

6) రాబర్ట్ ఆటల పోటీకి పోతాడు. ____________________



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని



- రోటరీ / లయన్స్ క్లబ్‌లు సమాజసేవలో పాల్గొంటున్న విధానాన్ని తెలుసుకొని నివేదిక రాయండి.

( లేదా )

ఉపకారం / స్నేహం / దయ / సమయస్ఫూర్తి మొ॥గు నీతులను బోధించే ఏదైనా ఒక కథను సేకరించి రాయండి. తరగతి గదిలో చదివి వినిపించండి.

**సూక్తి**

సహకారానికి కావలసింది రెండే
రెండు అక్షరాలు - మనం

- జార్జ్ ఎం.వెరైటీ

SCERT TELANGANA


# చదువండి - తెలుసుకొండి

## విద్యా మార్గదర్శకులు



### 1. మహాత్మా జ్యోతీరావు పూలే :

సార్వత్రిక ప్రాథమిక విద్య పూలే లక్ష్యం. పూలే దృష్టిలో కుల, మత, లింగ బేధాలు లేకుండా ప్రతి వ్యక్తికి విద్యను అందించడమే సార్వత్రిక విద్య. సామాజిక మార్పుకు దోహదపడేదే అసలైన విద్య అని, సమాజంలోని అసమానతలను, అసాంఘిక శక్తులను తొలగించడంలో విద్య ముఖ్యమైన ఆయుధమని ఆయన అభిప్రాయం. పాఠ్య ప్రణాళిక (కరికులమ్) నిత్యం ఎదురయ్యే సామాజిక అవసరాలను తీర్చే విధంగా ఉండాలి. పిల్లలకు ప్రత్యక్ష అనుభవాలు కల్పించేదిగా ఉండాలి. పాఠ్య ప్రణాళికలో ఆరోగ్య విద్య భాగంగా ఉండాలి. విద్య జ్ఞానంతో పాటు దేశభక్తి, ఆత్మగౌరవం, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంచేలాగా పాఠ్యప్రణాళికలను రూపొందించాలని ఆయన ఆశించాడు. స్వయంగా ఉపాధ్యాయుడైన మహాత్మా జ్యోతీరావు పూలె ప్రతి ఒక్కరికీ విద్య అందాలని సార్వత్రిక ప్రాథమిక విద్యకోసం నిరంతరం శ్రమించాడు.



### 2. మహాత్మా గాంధీ :

విద్య జాతి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది అనేది గాంధీజీ అభిప్రాయం విద్య అంటే కేవలం చదువడం, రాయడం (అక్షరాస్యత) మాత్రమే కాదు. విద్య శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసాన్ని కలుగజేసేది. విద్య జ్ఞానాన్ని సంపాదించడానికి తొలిమెట్టు. నైతికత లేని జ్ఞానం సమాజానికి హానికరం. కాబట్టి నైతిక విలువలతో కూడిన జ్ఞాన సముపార్జన ఉండాలని గాంధీజీ అన్నాడు. విద్య అనేది కేవలం ఉపాధికోసమో, హోదాకోసమో నేర్చేది మాత్రమే కాదు విద్య వ్యక్తిలో సమగ్ర మూర్తిమత్వ వికాసాన్ని కలుగజేయాలి. ఆంగ్లంలో విద్యాబోధనను గాంధీజీ వ్యతిరేకించాడు. అది మనదేశంలో మననే పరాయివాళ్ళను చేస్తుందని ఆయన భావన. మాతృభాషలోనే విద్యాభ్యాసం సాగాలని అన్నాడు. విద్యపైన తనకున్న అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి 1937లో నయీతాలీమ్ (బేసిక్ ఎడ్యుకేషన్)ను రూపొందించాడు. అందులో చాలా అమూల్యమైన విషయాలను తెలుపుతూ అక్షరాలతోపాటే పిల్లలకు హస్తకళలు, వృత్తి విద్యను నేర్పాలని సూచించాడు.



### 3. మౌలానా అబుల్ కలాం ఆజాద్ :

విద్య అనేది విద్యార్థులలో శీల నిర్మాణం గావించేదిగా, వారిలో నైతిక, సాంస్కృతిక విలువలను పెంచేదిగా ఉండాలని అబుల్ కలాం ఆజాద్ అభిప్రాయం. సత్యం, న్యాయం, సమానత్వం, సహకారం (ఐకమత్యం), మర్యాద, ధైర్యం, వినయం అనే విలువలు వికసింపజేసేలా, పిల్లల్లో జాతీయ సమైక్యత భావనపెంచేదిగా విద్య ఉండాలన్నాడు. సార్వత్రిక ఎలిమెంటరీ విద్య ద్వారా నిరక్షరాస్యతను రూపుమాపాలని, కుల, వర్గ, వివక్షతకు తావు లేకుండా అందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి, త్రి భాషా సూత్ర రూపకల్పన, అమలుకు కృషిచేసారు (కరికులమ్) పాఠ్యప్రణాళిక పిల్లల్లో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించేలా, విచక్షణ జ్ఞానాన్ని పెంచేదిగా ఉండాలన్నాడు. పరీక్షా విధానం పిల్లలపైన ఒత్తిడి పెంచేలా ఉండరాదని, అన్ని స్థాయిలలో వ్యాయామ విద్య ఉండాలని ఆయన అభిప్రాయపడ్డాడు.



### 4. డా॥ బి.ఆర్.అంబేద్కర్ :

సార్వత్రిక ప్రాథమిక విద్య అనేది డా॥ బి.ఆర్.అంబేద్కర్ యొక్క స్వప్నం. ఎలాంటి భేదాలకు, వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరికీ విద్య అందించాలన్నాడు. ఆయన నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగంలో ఆర్టికల్ 45 ప్రకారం పిల్లలందరూ బడిలోచేరి 14 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వారికి ప్రభుత్వమే ఉచిత నిర్బంధ విద్యను అందించాలని చెప్పాడు. దాన్ని ఆధారంగా చేసుకొనే మనం ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని 2009లో అమలులోకి తెచ్చుకున్నాం. పిల్లలు మధ్యలో బడి మానివేయకూడదు. ప్రజలను నైతిక విలువలతో సంఘజీవిగా మార్చేదే అసలైన విద్య అంటాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్. అణగారిన, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని దారపోసిన అంబేద్కర్ సామాజిక అసమానతలు తొలగడానికి అందరికీ విద్యను అందించడమే మార్గం అని చెప్పాడు.

SCERT TELANGANA

## చదువండి - ఆనందించండి

### సమయస్ఫూర్తి

ఇతరులకు సాయపడే మనస్తత్వం ఉన్నవాడు రామానందుడు. ఆ గ్రామంలో ఉన్న సోముడితో అతనికి పరిచయం ఉంది. సోముడు గుడ్డివాడు. కాబట్టి సోముడికి సాయపడాలనుకున్నాడు. సోముడు అంగవైకల్యాన్ని అధిగమించి జీవితంలో స్థిరపడాలంటే ఏదైనా విద్య నేర్పించడం అవసరమని గ్రహించి, తన సంపాదనలో కొంత ఖర్చు చేసి ఒక సంగీత విద్వాంసుడి దగ్గర చేర్పించాడు.

భగవంతుడు దయామయుడు. సోముడికి కళ్ళు ఇవ్వలేకపోయినా గొంతులో మాధుర్యాన్ని ఇచ్చాడు. నిరంతరసాధనతో సోముడు కొద్ది కాలంలోనే గురువు మన్ననలను పొందాడు.

సోముడు రామానందుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ "మొదట నువ్వు సాయపడతానంటే ఎంతో కొంత డబ్బు ఇచ్చి తాత్కాలిక సాయం చేస్తావనుకున్నాను. ఇలా శాశ్వతసంపద అందజేస్తావనుకోలేదు. నీలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే బాగుంటుంది. అంగవైకల్యం ఉన్నవారికి తాత్కాలిక సాయంగాని, సానుభూతిగాని పెద్దగా ఉపయోగపడదు. ఆత్మస్థైర్యం పెంచే నీ సాయం కొండంత అండ" అంటూ రామానందుణ్ణి ఆలింగనం చేసుకున్నాడు సోముడు.

"నా మనస్సుకు పుట్టిన బుద్ధితో నాకు చేతనైనంత సాయం చేశాను. ఇందులో కృతజ్ఞతలు చెప్పుకోవాల్సినంత గొప్పతనం లేదు. ఇచ్చి పుచ్చుకోవడమే మానవ జీవితం. రేపటి రోజు ఈ సంగీతాన్ని నలుగురికీ నేర్పి ప్రతిభావంతుల్ని వెలికి తీస్తావు. ఈ రోజు నేను అందజేసినది రేపు నువ్వు నలుగురికి పంచుతావు ఇది నిజం కదా!" అంటూ తల నిమిరాడు రామానందుడు.

రామానందుడి ఆప్యాయతకు సోముడి కళ్ళు చెమర్చాయి. "అన్నా! నువ్వు చెప్పినట్టే ఈ శాశ్వత సంపదను నలుగురికి పంచుతాను" అన్నాడు సోముడు.

"ఈ రాజ్యంలో రాజుగారు కళాప్రియులు. అతని దగ్గర నీ ప్రతిభ చూపించి సంగీత కళాశాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుందాం" అంటూ అభయమిచ్చాడు రామానందుడు.

సోముడితో కొద్దిరోజుల సావాసంవల్ల రామానందుడికి కూడా సంగీతంలో ప్రవేశం కలిగింది. సోముడిలో ఒంటరితనం పోగొట్టేందుకు రామానందుడు తనకు తీరిక దొరికినప్పుడల్లా వచ్చి సోముడితో సంగీత సాధన చేస్తుండేవాడు. చివరకు రామానందుకు కూడా సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు.

ఒకరోజున రామానందుడు సోముడ్ని వెంటపెట్టుకుని సంగీత ప్రదర్శన ఇచ్చేందుకు రాజుగారి కోటకు చేరుకున్నాడు. ప్రవేశ ద్వారం దగ్గర అడ్డంకులు ఎదురయ్యాయి. రాజదర్శనం అంత తేలిక కాదన్నారు కాపలాదారులు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

కాపలా భటులు లంచం ఆశిస్తున్నట్టు గ్రహించిన రామానందుడు రాజుగారు ఇచ్చే కానుకల్లో సగం ముట్టచెబుతామని ఒప్పందం కుదుర్చుకున్నాడు.

రాజాస్థాన ప్రవేశం కలిగింది. రాజుగారి అనుమతితో సంగీత ప్రతిభను ప్రదర్శించారు. చూసిన వారంతా చప్పట్లతో జేజేలు పలికారు.

రాజు సంతృప్తి చెంది చెరో వంద బంగారు నాణేలు ఇద్దరికి బహూకరించాడు.

రామానందుడు తన వాటాలో యాభై నాణేలను లెక్కించి రాజుగారికి తిరిగి ఇవ్వబోయాడు.

రామానందుడి చర్య రాజుగారిని అవమానించేట్టు ఉండడంతో రాజుగారికి కోపం వచ్చింది. పక్కనే ఉన్న మంత్రి కలగజేసుకుని 'నువ్వు చేస్తున్న పని ఏమిటి?' అని నిలదీసాడు.

"క్షమించండి! నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?" అని ధైర్యంగా అడిగాడు రామానందుడు.

రాజుగారికి కోపం చల్లారింది. రామానందుడి చేతల్లో ఏదో ఆంతర్యం ఉందని గ్రహించి "ముందు అబద్ధం చెప్పు. అది మాకు సబబుగా అనిపించకపోతే మీ తల కోట గుమ్మానికి వేలాడుతుంది" హెచ్చరికగా చెప్పాడు.

"అబద్ధం వినండి! మేమిద్దరం గుడ్డివాళ్ళమనే సానుభూతితో చెరో వంద బంగారునాణేలు కానుకగా ఇచ్చారు. నాకు ఒక కన్ను కనిపిస్తోంది. నా మిత్రునికి రెండు కళ్ళూ కనిపించవు. అతనికి వంద నాణేలు ఇచ్చినప్పుడు న్యాయంగా యాభై నాణేలు మాత్రమే నేను తీసుకోవాలిగా అందుకే తిరిగి యాభై నాణేలు మీకు అందించింది" అన్నాడు రామానందుడు.

రాజు సంతృప్తి చెందాడు. 'అయితే ఈ సారి నిజం చెప్పు' అన్నాడు రాజు.

"మీరు నటనా సార్వభౌములు. గొప్పగా నటించగలరు. అందులో ఇప్పుడు నటిస్తున్న గుడ్డివాడి పాత్ర అమోఘంగా ఉంది. తోటి కళాకారుడ్ని ప్రోత్సహించడం కళాకారుడిగా నా ధర్మం. అందుకే యాభై నాణేలు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వచూపింది" అన్నాడు రామానందుడు.

ఒక్కసారిగా రాజుగారి ముఖ కవళికలు మారిపోయాయి. "నేను గుడ్డివాడిగా నటిస్తున్నానా! రుజువేంటి?" కోపంతో అడిగాడు.

అప్పుడు కాపలా భటుల లంచాల గురించి తెలియజేస్తూ, "కోటలో జరుగుతున్న అవినీతి చర్యలను చూడలేని మిమ్మల్ని గుడ్డివాడిగా అంచనా వేయడంలో తప్పులేదుగా! అదే రుజువు," అన్నాడు రామానందుడు.

అవినీతి బండారాన్ని సమయస్ఫూర్తితో తెలియజేసిన రామానందుడిని మెచ్చుకొన్నాడు. మరిన్ని కానుకలతో ఆ ఇద్దరినీ సత్కరించాడు రాజుగారు.

ఆ కానుకలతో సంగీత కళాశాల స్థాపనకు పూనుకున్నాడు రామానందుడు.

# 3. జాతిగౌరవం

- డా॥ సి.నారాయణ రెడ్డి

**కింది బొమ్మను చూడండి**



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో మీరేమి గమనించారు?
2. వీరందరూ ఎవరై ఉంటారు?
3. మన దేశం ఏది? మనల్ని ఏమంటారు?
4. మన జాతి ఏది?

**పాఠం ఉద్దేశం**

దేశంలోని ప్రజలందరూ కుల, మత భేదాలుమాని కలసి మెలసి జీవిస్తూ మనదేశ గౌరవాన్ని పెంచాలని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'పాట' అనే ప్రక్రియకు చెందినది. పాడడానికి అనువుగా ఉండేది పాట. ఈ పాటను డా॥ సి.నారాయణ రెడ్డి రాశాడు.

## కవి పరిచయం



29-07-1931

డా॥ సి.నారాయణ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా, హనుమాజిపేట గ్రామంలో జన్మించాడు. ఈయన గొప్ప కవి, రచయిత, వక్త, సాహితీ పరిశోధకుడు.

నాగార్జున సాగరం, కర్పూర వసంతరాయలు, మధ్య తరగతి మందహాసం, ప్రపంచపదులు, తెలుగుకవిత - లయాత్మకత మొదలైన 70కి పైగా రచనలు చేశాడు. ఎన్నో సినిమా పాటలు రాశాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యుడిగా, అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికీ తెలుగు విశ్వవిద్యాలయానికీ ఉపకులపతి (వైస్ ఛాన్స్‌లర్)గా పనిచేశాడు. రాజ్యసభ సభ్యుడిగా సేవలందించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడిగా ఉన్నాడు. భారత ప్రభుత్వం నుండి 'పద్మభూషణ్', గౌరవాన్ని పొందాడు. ఆయన సాహిత్యకృషికి జ్ఞానపీఠ పురస్కారం లభించింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ పాడే పాటను వినండి. మీరూ పాడండి.
- మీ టీచర్ చెప్పే పాట సారాంశాన్ని వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను సారాంశంతో పోల్చుకొండి.
- పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA

I

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము
రాయప్రోలన్నాడు ఆనాడు
అది మరిచిపోవద్దు ఏనాడు

పుట్టింది ఈ మట్టిలో సీత
రూపు కట్టింది దివ్య భగవద్గీత
వేదాలు వెలసిన ధరణిరా
ఓంకార నాదాలు పలికిన అవనిరా
ఎన్నెన్నొ దేశాలు కన్నుతెరవని నాడు
వికసించె మన నేల విజ్ఞాన కిరణాలు ఏ దేశ..

**ఆలోచించండి - చెప్పండి**

1. రాయప్రోలు ఏమన్నాడు?
2. ఈ దేశం గొప్పతనం ఏమిటి?
3. ఇతర దేశాల కంటే మన దేశం ఎందుకు గొప్పది?





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II

వెన్నెలది ఏ మతమురా?
కోకిలది ఏ కులమురా?
గాలికి ఏ భాష ఉందిరా?
నీటికి ఏ ప్రాంతముందిరా?
గాలికీ, నీటికీ, లేవు భేదాలు

మనుషుల్లో ఎందుకీ తగాదాలు?
కులమత విభేదాలు ఏ దేశ...

గౌతమ బుద్ధుని బోధలు మరవొద్దు
గాంధీ చూపిన మార్గం విడవొద్దు
ద్వేషాల చీకట్లు తొలగించు
స్నేహదీపాలు ఇంటింట వెలిగించు
ఐకమత్యమే జాతికి శ్రీరామరక్ష
అందుకే నిరంతరం సాగాలి దీక్ష ఏ దేశ...

**ఆలోచించండి - చెప్పండి**

1. కులమత భేదాలు లేనివి ఏవి?
2. ఎవరి బోధనలు మరువొద్దు? ఎవరి మార్గం విడవొద్దు?
3. ఐకమత్యం కొరకు మనం ఏం చేయాలి?



## సారాంశం

"మనం ఇతర దేశాలకు వెళ్ళినా, ఎంత పెద్ద పదవులు చేపట్టినా మన దేశం గొప్పతనాన్ని మరచిపోకూడదు. భారతదేశం గురించి ఎల్లప్పుడూ ఉన్నతంగానే మాట్లాడాలి. ప్రపంచం అంతటా మన జాతి గౌరవాన్ని నిలబెట్టాలి" అని రాయప్రోలు సుబ్బారావు తన కవితలో తెలియజేశాడు. ఆ విషయాన్ని మనం ఎప్పటికీ మరచిపోవద్దు.

ఈ నేలపై ఉత్తమ ఇల్లాలైన 'సీత' పుట్టింది. వేదాలు, భగవద్గీత వంటి గొప్ప గ్రంథాలు వెలిశాయి. అణువణువునా ఓంకారం పలికిన దేశం మనది. ప్రపంచమంతా అజ్ఞానపు చీకట్లలో ఉన్నప్పుడు మనదేశం విజ్ఞానకాంతులతో వెలిగిపోయింది.

వెన్నెలకు మతమున్నదా? కోకిలకు కులమున్నదా? గాలికి భాషాభేదం ఉన్నదా? వీటన్నిటికీ లేని కులమతప్రాంత భాషాభేదాలు మనుషులకెందుకు? వాటిని అడ్డుపెట్టుకొని కొట్లాడటం ఎందుకు?

ద్వేషాన్ని విడిచి స్నేహంగా జీవించడం నేర్చుకోవాలి. ఐకమత్యమే జాతికి క్షేమాన్ని కలిగిస్తుంది. అందుకే అందరమూ ఐకమత్య దీక్షను తీసుకోవాలి.

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) 'జాతిగౌరవం' పాటను అభినయంతో పాడండి. పాట ఆధారంగా మన దేశ గొప్పతనం గురించి మాట్లాడండి.

2) మనదేశం గొప్పదనం గురించి మాట్లాడండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది గేయ పాదాలు తారుమారైనాయి. సరిచేసి రాయండి.**

కోకిలది ఏ కులమురా?

గాలికి ఏ భాష ఉందిరా?

వెన్నెలది ఏ మతమురా?

గాలికీ, నీటికీ లేవు భేదాలు





SCERT TELANGANA

నీటికి ఏ ప్రాంతముందిరా?

కుల మత విబేధాలు

మనుషుల్లో ఎందుకీ తగాదాలు?

ఆ) కింది గేయాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

"జాతీయ సమైక్యత నవ
జీవన వికాసానికి రాచబాట
వివిధ మతాల కులాల ఐక్యతతో
విలసిల్లే పూవుల తోట
జాతీయ సమైక్యత వర్ధిల్లాలి
భారతదేశంలో ప్రతిచోట
భారత జాతియంతా నొక్కటేనని
పలికించాలి యందరి నోట."

– సరికొండ జనార్ధన్ రాజు

ప్రశ్నలు :

1) నవజీవన వికాసానికి రాచబాట ఏది?

2) భారతదేశంలో ఏమి వర్ధిల్లాలి?

3) అందరి నోటా ఏమి పలికించాలి?

4) పూవుల తోటతో కవి దేనిని పోల్చాడు?

5) పై గేయాన్ని ఎవరు రాశారు?



SCERT TELANGANA

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) జాతిగౌరవం నిలబడటం అంటే ఏమిటి?

2) "స్నేహదీపాలు ఇంటింట వెలిగించు" అని కవి ఎందుకు అన్నాడు?

3) 'ఐకమత్యం కొరకు సాగాలి దీక్ష' దీన్ని సమర్థిస్తూ రాయండి.

4) సి.నారాయణ రెడ్డి గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) 'జాతిగౌరవం' అను గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

### సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది వాటిలో ఏదైనా ఒక అంశం మీద వ్యాసం రాయండి.**

1) జాతీయ సమైక్యత.

2) భిన్నత్వంలో ఏకత్వం.

3) భారతదేశ గొప్పతనం.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) గీత గీసిన పదాలకు పర్యాయ పదాలు రాయండి.**

1) పెద్దవారిపట్ల గౌరవముతో మెలగాలి. ____________ ____________

2) ఈ ధరణిపై ఎన్నో వింతైన విషయాలు ఉన్నాయి. ____________ ____________

**ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) మార్గం : ____________________________

2) ఐకమత్యం : ____________________________

3) దీక్ష : ____________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఇ) కింది పదాల వరుసను చదువండి. ఒక్కొక్క వరుసలో సంబంధంలేని పదాన్ని గుర్తించండి.

1) గాంధీ, నెహ్రూ, పోతన, వల్లభాయ్‌పటేల్

2) గౌతమ బుద్ధుడు, మహమ్మద్ ప్రవక్త, రామానుజాచార్యులు, అబ్దుల్‌కలాం

## వ్యాకరణాంశాలు

అ) కింది వాక్యాలు ఏ కాలాన్ని సూచిస్తున్నాయో తెలుపండి.

1) రషీద్ సరుకులు కొంటాడు.

2) మధు పాట పాడాడు.

3) శ్రీను బజారుకు వెళ్ళాడు.

4) సుధాకర్ బొమ్మలు వేస్తున్నాడు.

5) శ్రవణ్ అమెరికా వెళ్తాడు.

6) జయ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నది.

### సమాపక క్రియ

★ కింది వాక్యాలను చదువండి. క్రియలను పరిశీలించండి.

ఉమ బడికి వెళ్ళింది.

డేవిడ్ ఫోన్ చేశాడు.

గౌస్ కారులో వస్తాడు.

హర్భజన్ బంతి విసిరాడు.

వెళ్ళింది, చేశాడు, వస్తాడు, విసిరాడు అను పదాలు దేనిని సూచిస్తున్నాయి? పని పూర్తి అయిన విషయాన్ని చెప్తున్నాయా? లేక కానట్లు చెప్తున్నాయా? పని పూర్తి అయినట్లు చెప్తున్నాయి. ఈ విధంగా **పని పూర్తి అయినట్లు తెలిపే క్రియలను 'సమాపక క్రియలు' అంటారు.**

### అసమాపక క్రియ

★ కింది వాక్యాలను పరిశీలించండి.

1) ప్రవీణ్ అందమైన బొమ్మలు గీసి, ప్రదర్శించాడు.

2) నీరజ అంగడికి వెళ్ళి, కూరగాయలు కొన్నది.

3) సలీమా ఉత్తరం రాసి, పోస్టుడబ్బాలో వేసింది.



SCERT TELANGANA

పై వాకాల్లో 'గీసి, వెళ్ళి, రాసి' అనే క్రియలు ఎట్లా ఉన్నాయి? పని పూర్తయిన విషయాన్ని చెపుతున్నాయా? 'పని పూర్తికానట్లు' చెపుతున్నాయా? ఇట్లా **పని పూర్తికానట్లు తెలిపే క్రియలను 'అసమాపక క్రియలు' అంటారు.**

**ఆ) కింది వాక్యాల్లోని అసమాపక సమాపక క్రియలను గుర్తించి రాయండి.**

1) మాధవి గుడికి వెళ్ళి, దేవుడిని దర్శించుకున్నది.

2) సంజయ్ తెలుగు టీచరుతో మాట్లాడి, సందేహాలను తీర్చుకొన్నాడు.

3) షరీఫ్ కవితలు రాసి, అచ్చువేయించి, సమాజానికి అందించాడు.

4) జనార్దన్ పుస్తకసమీక్ష రాసి, తరగతిలో వినిపించాడు.

5) రేష్మ బొమ్మల పుస్తకం చూస్తూ, సీతాకోక చిలుక బొమ్మ గీసింది.



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని



- మీ మాతృభాషలో మరియు తెలుగు భాషలో దేశభక్తికి సంబంధించిన కనీసం రెండు పాటలను సేకరించండి. వాటిని సంకలనంగా తయారుచేయండి. వాటి గురించి మాట్లాడండి.

**సూక్తి**

"దేశాభివృద్ధికి ఐక్యత, క్రమశిక్షణ, శ్రమలే మూలాలు"

## మీకు తెలుసా?

**కింది పదాలు చదువండి.**

చెవినిల్లుగట్టుకొను, గుండెచెరువైంది, తలలోనాలుక, కాలికిబుద్ధిచెప్పు.

పై మాటల్లో ఉన్న వాటికి అర్థాలను ఉన్నదున్నట్టుగా తీసుకుంటే ఏమౌతుంది?

'అమ్మ చెవిలో ఇల్లుగట్టుకొని చెప్పింది.' అన్నప్పుడు చెవిలో ఇల్లు కట్టడం ఉంటుందా? ఆ అర్థాన్ని ఉన్నది ఉన్నట్టుగా తీసుకుంటే సందర్భం కుదరదు. కాబట్టి దానికి మరో అర్థం తీసుకుంటాం. 'ఎన్నోసార్లు చెప్పడం' అనే అర్థంలో ఈ మాట వాడుతారు. ఇట్లా పదాలకు అర్థాన్ని ఉన్నదున్నట్టు కాకుండా సందర్భానికి తగ్గట్టుగా మరో అర్థం చెప్పుకుంటే వాటిని **'జాతీయాలు'** అంటారు. ఈ జాతీయాలవల్ల భాషకు అందం వస్తుంది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## చదువండి - తెలుసుకొండి

### రాజకీయ దురంధరుడు, ప్రజాసేవాపరాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969లో మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ. మహాత్మాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ భావాలకు అనుగుణంగా పీడిత, తాడిత వర్గాలకు సామాజికన్యాయం అందించడం కోసం కొండా లక్ష్మణ్ చేసిన కృషి ప్రశంసనీయం. కొండా లక్ష్మణ్ 1915 సెప్టెంబరు 27వ తేదిన కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించాడు. అమ్మక్క, బాపూజీలు ఆయన తల్లిదండ్రులు. లేలేత యువకుడిగా ఉన్నప్పుడే పల్లెల్లో భూస్వాములకు వ్యతిరేకంగా తోటి యువజనులతో సంఘాలు పెట్టించి భూస్వాముల ఆటలు కట్టించడంలో లక్ష్మణ్ కృతకృత్యుడయ్యాడు. 1935లో హైస్కూల్ విద్యకోసం హైదరాబాద్ నగరానికి వచ్చి సిటీ కాలేజిలో చేరాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లా కోర్సులో చేరి ఉత్తీర్ణుడయ్యాడు.

జాతీయోద్యమం, నిజాం వ్యతిరేక భావజాలాలను ప్రజలకు వివరించేవాడు. ఆజానుబాహుడు, ధృఢకాయుడు, అపార ఆత్మవిశ్వాసం, ధైర్యం, నిబ్బరం కలిగిన లక్ష్మణ్ ఆనాటి రజాకార్ రక్కసి మూకల నుంచి జాతీయ వాదులకు రక్షణ కల్పించడానికి, పాలకులకు వ్యతిరేకంగా పోరాడడానికి, జంటనగరాల వివిధ వాడల్లో పౌరరక్షణ సంఘాలను స్థాపించి, యువతను ఉత్తేజపరిచాడు. నిషేధ కాలంలో నిజాం పోలీసుల కళ్ళుగప్పి మారువేషాలలో తిరుగుతూ ఉద్యమాన్ని ఉధృతం చేశాడు. పోలీసులు కుట్రకేసులు బనాయించి వెంటాడుతున్నప్పుడు బొంబాయి వెళ్ళాడు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని కొండా లక్ష్మణ్ హైదరాబాదులో నడిపాడు. 1947 డిసెంబరు 4వ తేదీన నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కారుపై నారాయణరావు పవార్ బాంబు వేసిన కేసులో కీలకపాత్ర వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. 1949లో కొండా లక్ష్మణ్ నేతృత్వంలో పద్మశాలి హాస్టల్ ప్రారంభమయింది. ఈయన తొలి అధ్యక్షుడుగా 1950 ఫిబ్రవరిలో హైదరాబాద్ రాష్ట్ర చేనేత సహకార సంఘం 'హైకో' ఆవిర్భవించింది, రజక, మేదరి తదితరులకు వృత్తి సహకార సంఘాలను నెలకొల్పడంలో ప్రోత్సాహం కల్పించి వారిలో సంఘటిత శక్తిని, ఆర్థిక పరిపుష్టిని పెంపొందించడంలో లక్ష్మణ్ ఎంతో దోహదపడ్డాడు.

బాపూజీ 1952 కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నుంచి తొలి సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో జరిగిన రెండో సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ జిల్లా చిన్న కొండూరు నుంచి పోటీ చేసి గెలుపొందాడు.

భారత్‌పై చైనా దురాక్రమణ సందర్భంగా రక్షణ దళాలకు అత్యవసరంగా వైద్యసేవలందించడానికి తన భార్య డా॥ శకుంతలాదేవిని పంపాడు. ఆమె రక్షణ శాఖలో మేజర్ హోదాలో పనిచేసింది. వెనుకబడిన తరగతుల స్థితిగతుల విచారణకు కమీషన్ ఏర్పాటు కోసం కృషి చేశాడు. అనంతరామన్ కమీషన్ చర్చల్లో లక్ష్మణ్ ప్రముఖంగా పాల్గొన్నాడు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశాడు. కొండా లక్ష్మణ్ బడుగువర్గాల ఆశాజ్యోతిగా గుర్తింపుపొందడమే కాదు స్వయంగా జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీల ప్రశంసలు అందుకున్న నాయకుడు కూడా. బడుగు వర్గాలకు ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగానే ఆయనను ప్రజలు బాపూజీగా గౌరవించారు.


1969లో తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధతకల రాజకీయవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ. 1969 మరియు 2009 నుండి 2012 వరకు ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. 2012 సెప్టెంబరు 21న మరణించాడు.

SCERT TELANGANA

# 4. హాస్య ప్రవృత్తి

– హేమలతా లవణం

కింది బొమ్మను చూడండి




**ప్రశ్నలు**

1. పై బొమ్మలో మీరు ఏమేమి గమనించారు?
2. బొమ్మలో వ్యక్తులు ఏం మాట్లాడుకుంటున్నారు?
3 వారి మాటలవలన మీకు కలిగిన అనుభూతి ఏమిటి?

**పాఠం ఉద్దేశం**

హాస్యం మనస్సుకు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, నిత్యజీవితంలో సున్నితమైన హాస్యాన్ని పంచుకోవాలని తెలియజేయటం, గుఱ్ఱం జాషువా హాస్య ప్రవృత్తిని పరిచయం చేయటం పాఠం యొక్క ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం వ్యాస ప్రక్రియకు చెందినది. ప్రస్తుత పాఠం హేమలతా లవణం తన తండ్రి గుఱ్ఱం జాషువా గురించి రాసిన 'మా నాన్నగారు' అనే పుస్తకంలోనిది.

## రచయిత్రి పరిచయం



26-02-1932

20-03-2008

డా॥ హేమలతా లవణం గుంటూరు జిల్లా వినుగొండలో జన్మించింది. ప్రముఖ కవి గుఱ్ఱంజాషువా, మరియమ్మల కూతురు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసింది. నిజామాబాద్ జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది. మూఢాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించింది. భూదానోద్యమ నాయకులు ఆచార్య వినోబా వెంట చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తనకు దోహదంచేసింది. అహింసామూర్తులు, జీవన ప్రభాతం, జాషువా కలంచేసిన కథ, మా నాన్నగారు, మృత్యోర్మా అమృతంగమయ వంటి రచనలు చేసింది. అంబేద్కర్ శతజయంతి సందర్భంగా 'భీమరత్న' పురస్కారం, ఆం.ప్ర. ప్రభుత్వంచే 'ఆత్మగౌరవ పురస్కారం', కర్ణాటక ప్రభుత్వంచే 'దేశస్నేహి' పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం వారిచే గౌరవడాక్టరేట్ అందుకున్నారు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే విషయాన్ని వినండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA

**I**



అందరూ నవ్వగలరు. కాని అందరూ నవ్వించలేరు. అన్ని నవ్వులలోకి హాస్యము ఒక విశిష్టమైన నవ్వును సృష్టిస్తుంది. దానిలో ఒక ప్రత్యేకత ఉంది. మనిషిలోని దుఃఖాన్ని, ఈర్ష్యను, నిరాశను, నిస్పృహను చీల్చుకుని నిర్మలమైన మనస్సు నుండి అది బయటకు వస్తుంది. అందుకే అట్టి నవ్వు మనస్సును తేలికపరుస్తుంది.

జీవితంలో ఎన్నో కష్టాలను, పరాజయాలను పొంది, వాటి నుండి బయట పడటానికి హాస్యాన్ని సృష్టించుకొని ప్రతిసారి మనసారా నవ్వుకునేవారు చాలా తక్కువ. ఆ తక్కువ సంఖ్యలో ఒకరు జాషువ. నాన్నగారు ప్రతి పనిలో, మాటలో, హాస్యాన్ని కూడా సృష్టించుకునేవారు. తాను నవ్వి, తన చుట్టూ ఉండేవారిని నవ్వించేవారు.

అనేక ఇబ్బందులలో కూడా నవ్వగల ధీరోదాత్తుడు నాన్నగారు. నెలనెలా జీతం వచ్చే పరిస్థితి లేనప్పుడు ఒక్కొక్కసారి ఇల్లు గడవక ఇంట్లో ఉన్న చిత్తు కాగితాలు అమ్మగా వచ్చిన పన్నెండణాలతో పూట గడిచేది. ఇట్టి పరిస్థితులలో ఒక్కొక్కసారి మేము ఊహించనిరీతిలో శ్రీ ఏకా దండయ్య పంతులుగారు 25 రూపాయలు మనియార్డరు చేస్తూ "జాషువా! రాత్రి నాకు దేవుడు కలలో కనబడి నీకు 25 రూపాయలు పంపమన్నాడు" అని కూపన్ మీద రాసేవారు. నాన్నగారు దానిని హాస్యంగా మలచుకుని తన కృతజ్ఞతలు తెలుపుతూ "మీ దేవుడు 25 ప్రక్కన "సున్న" పెట్టమని చెప్పలేదా?" అని చమత్కరిస్తూ జవాబు రాసేవారు.

కవిగా నిలబడటానికి ఎన్నో అడ్డంకులను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ అడ్డంకులను తలచుకుంటూ కూడా ఆయన హాస్యోక్తులతోనే సర్దుకునేవారు. జంటకవులుగా రాణించవచ్చునని తన స్నేహితులైన దీపాల పిచ్చయ్యశాస్త్రిగారితో కలిసి కవిత్వం రాద్దామనుకున్నారు. అయితే జంటకవులకు ముందు పేర్లు చక్కగా కలవాలిగదా. ఈయన జాషువ, ఆయన పిచ్చయ్య, జాషువా పేరు ముందు పెడితే "జాషువా పిచ్చి" అవుతుంది. పోనీ పిచ్చయ్యగారి పేరు ముందు పెడదామా అంటే "పిచ్చి జాషువా" అవుతుంది. ఎటుచూసినా జాషువాకే పిచ్చిపట్టేటట్లు ఉండడం చేత ఆ ప్రయత్నం విరమించారు.

తాను ఛలోక్తులు విసరడమే కాక తనమీద ఎవరైనా ఛలోక్తులు విసిరినా ఆయన ఆనందించేవారు. "కవిగారు! మీ మీసాలపై నిమ్మకాయలు నిలబెట్టవచ్చే" అని ఎవరైనా అంటే "నిమ్మకాయలేమిటి, గుమ్మడికాయలే నిలబెడతా సంపెంగ నూనె ఉంటే" అనేవారు.

**ఆలోచించండి - చెప్పండి**

1. 'అందరు నవ్వగలరు కాని అందరూ నవ్వించలేరు' అంటే మీకేమి అర్థమయింది?
2. మిమ్మల్ని బాగా నవ్వించిన సందర్భం ఏది?

SCERT TELANGANA

## II

ఒక సన్మాన సభలో ఒకరు నాన్నగారి నలుపు రంగు మీద ఛలోక్తి విసిరి నాన్నగారిని మాళీగేదతో పోల్చారు. "మాళీ గేద నల్లనిదైనా తెల్లటి తియ్యని పాలు ఇస్తుంది. ఈ నల్లటి కవిగారు తియ్యని కవిత్వాన్ని అందిస్తున్నారు" అన్నారు. ఆ ఛలోక్తిని స్వీకరిస్తూ "నల్లనివాడు మనసు తెల్లనివాడు, పద్మ నయనంబులవాడు" అంటూ ఇంకా నాలుగు విశేషణాలు కలుపుకుని మీసం దువ్వుకున్నారు.

ఇతర భాషలవారు తెలుగు మాట్లాడితే ఎంత తమాషాగా ఉంటుందో, తాను మాట్లాడి పొట్ట చెక్కలయ్యేటట్లు నవ్విస్తూ ఉండేవారు. దొరల తెలుగును మాట్లాడడంలో ప్రావీణ్యత సంపాదించిన నాన్నగారు బొబ్బిలియుద్ధం నాటకంలో బుస్సీదొర పాత్రవేసేవారట. తాను చేసిన అనేక పనులలో హాస్యాన్ని తరచు చెబుతూ ఉండేవారు.

1942-44 ప్రాంతంలో మద్రాసులో ఉండి వార్ పబ్లిసిటీ ఆఫీసరుగా పనిచేశారు. ఆఫీసరుగా తాను సూటువేసుకుంటే బాగుంటుందన్నారు అందరూ, దాంతో సూటు కుట్టించారు. సూటుమీద ఉంటూ చాప భోజనం బాగుండదని టేబులు వేసుకొన్నారు. టేబుల్ భోజనం చేస్తూ చేతితో తినడం ఏమిటని స్పూను, ఫోర్క్ ఉపయోగించారు. ఫోర్క్ ఉపయోగించే అలవాటులేక అది గుచ్చుకుంది. అంతే ఫోర్క్ గుచ్చుకుందని స్పూను కూడా తీసేశారు. స్పూను, ఫోర్క్ లేనిదే బల్ల ఎందుకని బల్ల తీసేశారు. బల్ల లేనప్పుడు సూటు ఎందుకులే అని మళ్ళా పంచె చొక్కాలోకి వచ్చారు!

"సన్మానం చేస్తాము మీకు, ఏదో ఉడతా భక్తిగా" అంటూ ఎవరైనా రాస్తే, నాన్నగారు "మీరు సన్మానం చేయబోతున్నందుకు సంతోషం. అయితే మీ ఉడత చిన్నదా? పెద్దదా? వీపు మీద చారలున్న ఉడతేనా?" అంటూ తమాషాగా రాసేవారు.

"నాన్నగారూ! మందు తీసుకున్నారు గదా, జ్వరం తగ్గిందా? అంటే

"తగ్గింది" అనేవారు.

"ఎంత తగ్గింది?" అని అడిగితే.

"సీసాలో సగం తగ్గింది" అనేవారు.

"సీసాలో ఏమిటి?" అని అంటే "అదే, మందు తగ్గింది" అంటూ నవ్వించేవారు.

ఆయన వద్దకు వచ్చినవారెవరూ నవ్వకుండా వెళ్ళరు. వచ్చినవారు కూడా హాస్యప్రియులైతే ఇద్దరూ కలిసి చాలాసేపు నవ్వుకుంటూ ఉండేవారు.

చిలకమర్తి వారి "గణపతి", మొక్కపాటివారి "బారిష్టరు పార్వతీశం" నాన్నగారికి ఇష్టమైన పాత్రలు. తోలుబొమ్మలాటలో వచ్చే "జుట్టుపోలిగాడు", "కేతిగాడు" అంటే ఆయనకు అదో ఆప్యాయత.

**ఆలోచించండి - చెప్పండి**

1. ఒక భాషరానివాళ్ళు ఆ భాషలో మాట్లాడితే ఎట్లా ఉంటుంది? ఉదాహరణలు చెప్పండి.
2. మీరు చూసిన ఏదైనా సినిమా / నాటికలోని హాస్య సన్నివేశం గురించి చెప్పండి.

## III

తన జన్మదినం నాడు బుర్రకథ చెప్పించుకునో, వీధినాటకమో, తోలుబొమ్మలాటో వేయించుకునో ఆ కళాకారులకు పారితోషికం ఇచ్చి ఆనందిస్తూ ఉండడం ఆయనకు అలవాటు.



SCERT TELANGANA

నాన్నగారు రోజూ చాలా త్వరగా నిద్రలేచేవారు. ఒకరోజు ఉదయమే పరిచయం లేని వ్యక్తి ఒకరు వచ్చారు. వస్తూనే నాన్నగారిని చూచి "అయ్యా! కవిగారు ఏరి?" అన్నాడు. అతని వాలకం చూచి నాన్నగారు కొంచెం తమాషా చేయాలనుకున్నారు. "బజారుకు వెళ్ళారు" అన్నారు.



"అయ్యో! నేను త్వరగా వెళ్ళిపోవాలె" అన్నాడతను.

"ఏమి పని మీద వచ్చావు?" అని అడిగాడు నాన్నగారు.

"నేను హరికథలు చెబుతానండి. వారి ఎదుట హరికథ చెబుదామని వచ్చాను" అన్నాడు.

"అయితే ముందు నా వద్ద చెప్పు" అన్నారు నాన్నగారు.

"మీరు కవిగారికి ఏమౌతారు?" అని అడిగాడు.

"నేను ఆయన తమ్ముణ్ణిలే" అన్నారు.

ఆ వ్యక్తి సుమారు అరగంట హరికథ చెప్పి, కొన్ని నాన్నగారి పద్యాలు కూడా చదివాడు.

నాన్నగారు చాలా గంభీరంగా "అబ్బాయీ! నీవు పద్యాలలో తప్పులు చదివావు, కవిగారికి కోపం వస్తుందేమో?" అన్నారు.

దానికతను కంగారుపడి "అయితే నేను ముందే వెళ్ళిపోతాను" అంటూ పోబోయాడు.

నాన్నగారు అతనిని ఆపి తానే కవినని చెప్పారు.

దానికతను "అబ్బే! మీరెందుకవుతారు, మీరు చాలా శాంతంగా ఉన్నారు" అన్నాడు.

చివరికి నాన్నగారతనికి తానే జాషువా కవినని నచ్చజెప్పి "ఫర్వాలేదు నువ్వు హరికథ బాగా చెప్పావు, పద్యాలు బాగానే పాడావు" అంటూ అభినందించారు. చివరికతను కవిగారికి తన హరికథ వినిపించానని సంతోషించి వెళ్లాడు.

కొన్ని కొన్ని సమయాలలో నాన్నగారు చేసే హాస్యం లోతుగా ఉండి, మూఢ నమ్మకాలపై దెబ్బకొడుతుంది. ఆయన వద్దకు తమాషా మనుషులు వచ్చినప్పుడు ఆయన కూడా తమాషాగానే మాట్లాడేవారు.

**ఆలోచించండి - చెప్పండి**

1. కళాకారుడు ఎందుకు కంగారుపడ్డాడు?
2. జాషువా కళాకారుడితో తమాషా చేశాడు గదా! మీకు ఇలా ఎదురైన తమాషా సంఘటనల గురించి చెప్పండి.

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) జాషువా జీవితంలోని కొన్ని హాస్య సంఘటనల గురించి చెప్పండి.

2) నవ్వు వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పేరాను చదువండి.**

హైదరాబాదు రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు భాగ్యరెడ్డివర్మ. ఈయన 1888లో హైదరాబాదులో జన్మించాడు. ఈయన ఆది హిందూ గ్రంథమాలను ఏర్పాటుచేసి దాని తరపున ఎన్నో పుస్తకాలను వెలువరించాడు. భారతదేశమంతా తిరిగి నిమ్నజనోద్ధరణకు చేస్తున్న, చేయాల్సిన కృషిని ఉద్బోధించాడు. ఈయన ఉపన్యాసాలు పుస్తక రూపంలో అచ్చయి విస్తృత ప్రచారం పొందాయి. 1906లో జగన్మిత్ర మండలిని ఏర్పాటుచేసి సాంఘిక సేవా కార్యకలాపాలను చేపట్టాడు. సాంఘిక దురాచారాలు, అస్పృశ్యత నివారణ, దళితుల విద్యాభ్యాసం, బాల్యవివాహాల నిషేధం, దేవదాసి నిర్మూలన కోసం నిరంతర కృషి చేశాడు. 1937లో ఆది హిందూ పత్రికను స్థాపించి సాహిత్యం, సంస్కృతి, సేవారంగాలలో విశేషమైన కృషిచేశాడు. ఈయన హరికథలు, బుర్రకథలు, నాటకాల ద్వారా దళితుల్ని చైతన్యవంతులను చేశారు. ఈయన 1937లో హైదరాబాదులో మరణించాడు.

పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) భాగ్యరెడ్డి ఎప్పుడు, ఎక్కడ జన్మించాడు? ఎప్పుడు మరణించాడు?

2) జగన్మిత్ర మండలి ద్వారా భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలేవి?

3) భాగ్యరెడ్డి వర్మ దేనికోసం నిరంతర కృషిచేశాడు?

4) ఆదిహిందూ పత్రిక ద్వారా భాగ్యరెడ్డివర్మ ఏం చేశాడు?

5) దళితులను ఎట్లా చైతన్యపరిచాడు?



SCERT TELANGANA

**ఆ) పాఠం చదువండి. కింది ప్రశ్నలకు ఒక్క పదంలో జవాబు రాయండి.**

1) అందరూ చేయగలిగేది ఏమిటి? __________

2) అందరూ చేయలేనిది ఏమిటి? __________

3) విశిష్టమైన నవ్వును సృష్టించేది ఏది? __________

4) మనస్సును తేలిక పరిచేది ఏది? __________

5) కవిగా నిలబడడానికి జాషువా వేటిని ఎదుర్కొన్నాడు? __________

6) జాషువాకు 25 రూ॥ మనియార్డరు పంపినది ఎవరు? __________

7) జాషువాగారి స్నేహితుడు ఎవరు? __________

8) ఇతర భాషలవారు తెలుగు మాట్లాడితే ఎలా ఉంటుంది? __________

9) జాషువా బొబ్బిలి యుద్ధం నాటకంలో ఏ పాత్ర వేశాడు? __________

10) తోలు బొమ్మలాటలో ఏపాత్రలు అంటే జాషువాగారికి ఇష్టం? __________

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) హేమలతా లవణం గురించి మీరేమి తెలుసుకొన్నారు? సొంతమాటల్లో రాయండి.

2) 'అందరూ నవ్వగలరు. కాని నవ్వించలేరు' అని అనడం గురించి మీ అభిప్రాయం తెలుపండి.

3) జాషువా జీవితంలోని ఏదేని ఒక హాస్య సంఘటనను సొంతమాటల్లో రాయండి.

4) జాషువా తన జన్మదినం రోజున ఏం చేసేవాడు? మీరైతే మీ జన్మదినం రోజు ఏం చేస్తారు?

**ఆ) కింది ప్రశ్నలలో ఒకదానికి 10 వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) పాఠం ఆధారంగా గుర్రం జాషువా వ్యక్తిత్వం గురించి రాయండి.

( లేదా )

నవ్వడంవల్ల కలిగే ప్రయోజనాల గురించి రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది వాటిలో ఏదైనా ఒక అంశం గురించి రాయండి.**

1) పాఠంలోని జాషువాకు, కళాకారుడికి మధ్య జరిగిన సమావేశం తీరును సంభాషణల రూపంలో రాయండి.

( లేదా )

హాస్యం / నవ్వు పుట్టించే ఒక కథను రాయండి.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలను జాతీయాలు అంటారు. వీటిని సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1) ఉడతాభక్తి : ______________________

2) పొట్టచెక్కలయ్యేట్లు : ______________________

**ఆ) కింది గళ్ళలో కొన్ని పదాలు ఉన్నాయి వాటినుండి పాఠంలోని పదాలను గుర్తించి రాయండి. ఆ పదాలను పాఠంలో ఎక్కడ ఉన్నవో వెతకండి. వాటి కింద గీయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఈ | జ | న్మ | ది | నం |
| త | లు | ద్యా | ప | న్మా |
| మా | జా | షు | వా | స |
| షా | రా | త్రి | మ్మ | సీ |
| బు | ద్ర | క | థ | లు |

______ ______ ______ ______ ______

______ ______ ______ ______ ______

**ఇ) కింది పదాలకు వ్యతిరేకార్థం ఇచ్చే పదాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

1) నిరాశ : ______________________

2) దుఃఖం : ______________________

3) తేలిక : ______________________

4) కష్టం : ______________________



SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది పదాలను చదివి పుంలింగ, స్త్రీలింగ పదాలను పట్టికలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| బాలుడు | సీత | చంద్రుడు | జానీ |
| ఫాతీమా | రవి | పర్వీన్ | మమత |
| గోపి | గీత | రెహమాన్ | ఫరీద్ |
| అమ్మ | అన్న | అత్త | లత |

| పుంలింగపదం | స్త్రీలింగపదం |
|---|---|
| | |

**ఆ) కింది వాక్యాలు చదివి వాటిలోని అసమాపక సమాపక క్రియలను గుర్తించి రాయండి.**

1) సుధీర్ బాగా చదివి, మంచి మార్కులు తెచ్చుకున్నాడు.

2) పాప పాలు తాగి, నిద్రపోయింది.

3) మనోజ్ జవాబులు రాసి, టీచర్‌తో దిద్దించుకొని, వాటిని తిరిగి రాశాడు.

4) విశాల్ చెట్టు ఎక్కి, కర్రతో కొమ్మలను లాగి, పండ్లు తెంపాడు.

5) విహారి మంచి కథలు రాసి, పేరు తెచ్చుకున్నాడు.

| అసమాపక క్రియ | సమాపక క్రియ |
|---|---|
| | |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**ఇ) కింది భాషాభాగాలను జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1) నామవాచకం | (      ) | అ) చదివింది |
| 2) సర్వనామం | (      ) | ఆ) కాని |
| 3) విశేషణం | (      ) | ఇ) ఆమె |
| 4) క్రియ | (      ) | ఈ) ఎర్రని |
| 5) అవ్యయం | (      ) | ఉ) హైదరాబాదు |

**ఈ) కింది ఖాళీలను పూరించండి.**

1) విశేషణము అనగా _______________.

2) నామవాచకానికి బదులుగా వాడేది _______________.

3) పనిని తెలిపే మాట _______________.

4) పేరును తెలిపే పదం _______________.

5) లింగ వచన విభక్తులు లేనివి _______________.



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని



- ప్రముఖుల జీవితంలోని హాస్య సంఘటనలను సేకరించి రాయండి. వాటిని తరగతిలో ప్రదర్శించండి.

**సూక్తి**

నవ్వడం ఒక భోగం

నవ్వించటం ఒక యోగం

నవ్వకపోవటం ఒక రోగం



SCERT TELANGANA

# చదువండి - తెలుసుకొండి

## తెలుగు సంవత్సరాలు

దీపిక చేతిలోని శుభలేఖను చూసుకుంటూ మురిసిపోతోంది. ఇంట్లోకి వస్తున్న హారిక "ఏమిటమ్మా! అలా నీలో నీవే సంతోషపడుతున్నావు?" అంటూ దగ్గరకు వచ్చింది. "మా బాబాయి కొడుకు రామూకి పెళ్ళికుదిరింది. ఇదిగో శుభలేఖ" అంటూ దాన్ని హారికకు ఇచ్చింది. హారిక శుభలేఖ చదివింది.

శుభలేఖలో 'నందననామ' సంవత్సరం అని ఉంది. "అమ్మా! ఇది 2012వ సంవత్సరం కదా! ఇందులో ఇలా రాశారేమిటి?" అని అడిగింది హారిక.

ఓహో? అదా నీ సందేహం! పోయిన నెలలో మనం 'ఉగాది' పండుగ జరుపుకున్నాం గుర్తుందా?" "గుర్తుందమ్మా! ఆ రోజు కొత్త సంవత్సరం వచ్చిందని నువ్వు ఉగాది పచ్చడి చేశావు. తాతయ్య పంచాంగశ్రవణం చేశాడు కదా!" "బాగా గుర్తుందే! 'నందన' అనేది ఒక తెలుగు సంవత్సరం పేరు" అంది దీపిక. "ఈ సంవత్సరాలు అనేవి ఎందుకమ్మా?" అడిగింది హారిక. చరిత్రలో ఎప్పుడు ఏం జరిగిందో చెప్పడానికి సంవత్సరాలు అవసరం కదా! అందుకని మన పెద్దలు సంవత్సరాల లెక్కలు, వాటికి పేర్లు ఏర్పాటు చేశారు."

"అంటే ఒక్కో సంవత్సరానికి ఒక్కో పేరు ఉంటుందన్నమాట" అంది హారిక.

"ఔను, మనకు తెలుగులో అరవై సంవత్సరాలు ఉన్నాయి" అంది దీపిక.

"వాటిపేర్లు నీకు తెలుసా? చెప్పవా అమ్మా!" అంది హారిక.

"తెలుసు!" అని అమ్మ సంవత్సరాల పేర్లు చెప్పింది. హారిక రాసుకుంది.

1. ప్రభవ
2. విభవ
3. శుక్ల
4. ప్రమోదూత
5. ప్రజోత్పత్తి
6. అంగీరస
7. శ్రీముఖ
8. భావ
9. యువ
10. ధాత
11. ఈశ్వర
12. బహుధాన్య
13. ప్రమాది
14. విక్రమ
15. వృష
16. చిత్రభాను
17. స్వభాను
18. తారణ
19. పార్థివ
20. వ్యయ
21. సర్వజిత్తు
22. సర్వధారి
23. విరోధి
24. వికృతి
25. ఖర
26. నందన
27. విజయ
28. జయ
29. మన్మథ
30. దుర్ముఖి
31. హేవిళంబి
32. విళంబి
33. వికారి
34. శార్వరి
35. ప్లవ
36. శుభకృతు
37. శోభకృతు
38. క్రోధి
39. విశ్వావసు
40. పరాభవ
41. ప్లవంగ
42. కీలక
43. సౌమ్య
44. సాధారణ
45. విరోధికృతు
46. పరీధావి
47. ప్రమాదీచ
48. ఆనంద
49. రాక్షస
50. నల
51. పింగళ
52. కాళయుక్తి
53. సిద్ధార్థి
54. రౌద్రి
55. దుర్మతి
56. దుందుభి
57. రుధిరోద్గారి
58. రక్తాక్షి
59. క్రోధన
60. అక్షయ

"ఈ అరవై సంవత్సరాలు పూర్తి అయిపోతే ఎలాగమ్మా! మళ్ళీ కొత్త పేర్లు వస్తాయా?" సందేహం వెలిబుచ్చింది హారిక. అమ్మ చిరునవ్వు నవ్వింది. "ఈ అరవై సంవత్సరాలు ఇదే వరసలో ఒకదాని తరువాత ఒకటి మళ్ళీ వస్తాయి. ఈ వరస పూర్తి అయిన తర్వాత మళ్ళీ ఇవే మొదలవుతాయి. దీన్నే షష్టివర్ష చక్రం అంటారు." అని చెప్పింది దీపిక.

ఈ పేర్లను నేను చదివి జ్ఞాపకం పెట్టుకొంటాను. నోటికి నేర్చుకొంటాను. నేను తెలుసుకున్న ఈ తెలుగు సంవత్సరాల పేర్లను మా మిత్రులకు కూడా తెలియజేస్తాను", అంటూ సంతోషంగా వెళ్ళింది హారిక.

SCERT TELANGANA

## చదువండి - ఆనందించండి

### చెట్టు సాక్ష్యం

అవంతీపురంలో ధనగుప్తుడు, నందిగుప్తుడు అనే వర్తకులు ఉండేవాళ్ళు. వాళ్ళు పొరుగుదేశాలకు వెళ్ళి వ్యాపారం చేసేవాళ్ళు. వాళ్ళ వ్యాపారం మూడు పువ్వులూ ఆరు కాయలుగా అభివృద్ధి చెందింది. బాగా డబ్బు సంపాదించారు. తమ నగరానికి తిరిగి వచ్చారు. వ్యాపారం వాళ్ళకు వెన్నతో పెట్టిన విద్య. ఇద్దరూ మరో వ్యాపారం చేయాలనుకున్నారు. అంత వరకు సొమ్ము దాచాలి. "ధనానికి దాపరికం, సేద్యానికి వెల్లడి" అన్నారు కదా! సొమ్ము ఎక్కడ దాచాలాని ఆలోచించారు. చివరికి ఊరిబయట చెట్టుకింద దాచాలనుకున్నారు. ఇద్దరూ కలిసి వెళ్ళారు. చెట్టుకింద గొయ్యి తవ్వారు, డబ్బు దాచారు.

"డబ్బుకు లోకం దాసోహం" అని ధనగుప్తుడి నమ్మకం. అతనికి దురాశ పుట్టింది. మొత్తంసొమ్ము తానే కాజేయాలనుకున్నాడు. ఒకనాటి రాత్రి చెట్టుదగ్గరికి వెళ్ళి ధనమంతా తెచ్చుకున్నాడు. ఇంట్లో దాచాడు. 'ఉలుకూ పలుకూ లేకుండా' ఊరకున్నాడు.

కొద్దిరోజుల తరవాత స్నేహితులిద్దరూ డబ్బు తెచ్చుకోవాలనుకున్నారు. కలిసి చెట్టు దగ్గరికి వెళ్ళారు. ధనగుప్తుడు మాత్రం "తేలుకుట్టిన దొంగ" లా చూస్తూ నిలుచున్నాడు. నందిగుప్తుడే గోతిని తవ్వాడు. అందులో సొమ్ము లేదు. ఆశ్చర్యపోయాడు. స్నేహితుడివైపు తిరిగాడు. అన్నీ తెలిసిన ధనగుప్తుడు కోపం నటించాడు. "నోరుంటే పోరు గెలుస్తుంద"ని నందిగుప్తుడిమీద విరుచుకుపడ్డాడు. "నువ్వే ద్రోహబుద్ధితో మొత్తం సొమ్ము కాజేశావు. ఇప్పుడు 'నక్కవినయాలు నటిస్తున్నావు' అన్నాడు. ధనగుప్తుడి మాటలకు నందిగుప్తుడికి కూడా కోపం వచ్చింది. 'ధర్మానికి పోతే కర్మం చుట్టుకున్నది' అన్నట్లున్నది వరస. నన్నే దొంగ అంటావా!" అంటూ ఇద్దరూ పోట్లాడుకున్నారు. తగువు తెగలేదు. తీర్పు కోసం రాజు దగ్గరికి వెళ్ళారు.

ధనగుప్తుడు, నందిగుప్తుడు ఇద్దరూ విషయాన్ని రాజుకు వివరించారు. నందిగుప్తుడే ధనం దొంగిలించాడనటానికి ఆధారమేమిటని అన్నాడు రాజు. "దొంగకు ధైర్యమెక్కువ" అన్నట్లు ధనగుప్తుడు 'జంకు, గొంకు' లేకుండా నిలబడ్డాడు. ఇందుకు చెట్టే సాక్ష్యం చెప్తుంది. కావాలంటే పరీక్షించుకొండి. 'నిజం నిలకడమీద తెలుస్తుంది' అన్నాడు ధనగుప్తుడు. మరునాటి ఉదయం చెట్టుదగ్గరికి వెళ్ళి పరీక్షించాలని నిర్ణయించుకున్నారు.

ధనగుప్తుడు ఇంటికి వచ్చాడు. జరిగిందంతా తన తండ్రికి చెప్పాడు. "చెట్టుకు తొర్ర ఉన్నది. అందులో దాక్కొని, రాజు అడిగినప్పుడు సాక్ష్యం చెప్పు"మని అతను తన తండ్రిని కోరాడు. "నమ్మిన మిత్రునికి ద్రోహం చేయగూడదు" అని తండ్రి ధనగుప్తుడికి బుద్ధి చెప్పాడు. కానీ ధనగుప్తుడు తండ్రిమాటలను పెడచెవిన పెట్టాడు. పోగాలం దాపురించినవారికి పెద్దల మాటలు చెవికెక్కవు కదా! తండ్రి ఏమీ చేయలేకపోయాడు. దైవంమీద భారంవేసి, ఉదయమే వెళ్ళి చెట్టుతొర్రలో దాక్కొన్నాడు.


మరునాడు రాజుగారు తన పరివారంతో చెట్టుదగ్గరికి వెళ్ళాడు. రాజు చెట్టును చూసి "ఓ వృక్షరాజమా! వీళ్ళిద్దరూ నీదగ్గర దాచిన సొమ్ము ఏమైంది? చెప్పు" అని అడిగాడు. అప్పుడు చెట్టుతొర్రలోనుంచి "మహారాజా! నందిగుప్తుడే ఆ సొమ్ము కాజేసి తీసుకువెళ్ళాడు. ధనగుప్తుడు ఏ పాపమూ ఎరగడు," అనే మాటలు వినిపించాయి. రాజు ఆశ్చర్యపోయాడు. ఒక్కక్షణం ఆలోచించాడు. భటులను పిలిచి చెట్టు తొర్రలో గడ్డివేసి పొగపెట్టమన్నాడు. ఆ పొగకు ఊపిరి సలపక ధనగుప్తుడి తండ్రి వెలుపలికి వచ్చాడు. జరిగిందంతా 'పూసగుచ్చినట్లు' చెప్పాడు. " 'కడుపుతీపి' తో 'బుద్ధిగడ్డితిని' నా కుమారుడి మాట విన్నాను. నన్ను క్షమించండి," అని కోరాడు. రాజు ధనగుప్తుడికి శిక్ష విధించాడు. నందిగుప్తుడికి రావలసిన సొమ్మును ఇప్పించాడు. ధనగుప్తుడి తండ్రిని మన్నించి వదిలివేశాడు.

SCERT TELANGANA

# 5. ప్రార్థన

– మహ్మద్ కులీ కుతుబ్ షా

కింది బొమ్మను చూడండి




**ప్రశ్నలు**

1. పై బొమ్మలోని వ్యక్తి ఎవరు?
2. ఆయన దేని గురించి మాట్లాడుతున్నాడు?
3. హైద్రాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చడమంటే ఏమిటి?
4. హైద్రాబాద్‌ను ఎవరు నిర్మించారు? దీని గొప్పతనం ఏమిటి?

**పాఠం ఉద్దేశం**

కులీకుతుబ్‌షా హైద్రాబాద్ నగరాన్ని గురించి నగర వాసుల గురించి చేసిన ప్రార్థనను తెలియజేయటమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

హైదరాబాదులో జరిగిన మతకల్లోలాలను దృష్టిలో పెట్టుకొని వివిధ కవులు రాసిన కవితల సంకలనం 'ఏక్ ఔర్ నయాపూల్' తెలుగులో దీనిని 'మరో కొత్త వంతెన' అంటారు.

హైదరాబాద్ నగరం గురించి భగవంతుడిని ప్రార్థిస్తూ మహ్మద్ కులీకుతుబ్‌షా రాసిన 'ప్రార్థనా' గీతం ఈ సంకలనంలోనిదే.

ఈ ఉర్దూ ప్రార్థనా గీతాన్ని డా॥ అమ్మంగి వేణుగోపాల్ తెలుగులో అనువదించాడు.

## కవి పరిచయం



**1580-1612**

కుతుబ్‌షాహీ వంశంలో ఐదవ సుల్తాన్ మహ్మద్ కులీకుతుబ్‌షా. హైదరాబాద్ నగరాన్ని అందంగా తీర్చిదిద్దిన సుల్తాన్ ఇతను. అరబ్బీ, పర్షియన్, ఉర్దూ, తెలుగు భాషలలో పాండిత్యం కలవాడు. ఉర్దూ మరియు తెలుగులో ఎన్నో కవితలు రాశాడు. ఇతని రచనలలో ఉర్దూలో రాసిన 'ఐవాన్' కవితా సంపుటి ప్రసిద్ధమైనది. *1590*లో ఎందరో ప్రజలు కలరా మహమ్మారికి బలికాగా, వారి జ్ఞాపకార్థం 'చార్మినార్' ను కట్టించాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ పాడే గేయాన్ని, చెప్పే భావాన్ని శ్రద్ధగా వినండి.
- గేయాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- గేయాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA

## I


మొర ఆలకించే వాడా! విను నా ప్రార్థన
ఖుషీగా ఉంచు నన్ను రేయింబవళ్ళు

నేను మంచి చేస్తే నాకు కలగనీ భవిష్యత్తు
మరి చెడు చెస్తే వాటిల్లనీ విపత్తు

నా మిత్రులను స్వర్గానికి ఆహ్వానించు
శత్రువులకు నరకదండన విధించు

**ఆలోచించండి - చెప్పండి**

1. కవి ఎవరిని తన మొర ఆలకించమని కోరుకుంటున్నాడు?
2. కవి మంచి, చెడులకు ఎటువంటి ఫలితాలను ఆశించాడు?
3. కవి దృష్టిలో మిత్రుడెవడు? శత్రువెవరు?



## II

మొర ఆలకించే వాడా! నా రాజ్యం సుస్థిరమై
శుభ పరంపరతో దీపించనీ
తామర తంపరగా వ్యాపించనీ

సకల సింహాసనాల్లోకి నా సింహాసనం
ప్రకాశించనీ ఉంగరంలోని రత్నంలా

నా నగరం నిండిపోనీ జనంతో
మహానదిలో చేపల్లా

కుతుబ్ మనోరథపు కళ్ళాలను
స్వాధీనం తప్పనీకు ఎల్లప్పుడు
మొర ఆలకించే వాడా! విను నా ప్రార్థన

**ఆలోచించండి - చెప్పండి**

1. తన రాజ్యం ఎట్లా ఉండాలని కుతుబ్ కోరుకున్నాడు?
2. తన సింహాసనాన్ని దేనితో కుతుబ్ పోల్చుకున్నాడు?
3. తనకు ఎటువంటి శక్తిని ప్రసాదించమని కుతుబ్ భగవంతుడిని ప్రార్థించాడు?

SCERT TELANGANA

## ఉర్దూమూలం : మునాజాత్

- మునాజాత్ మేరా తూం సున్ యా సమీ
  మింజె ఖుష్ తూం రఖ్ రాత్ దిన్ యా సమీ.
- భలాకర్ భలా మైయిచ్ సూం జో హువేగా
  బురాకర్ బురా మైయిచ్ సూం జిన్ యా సమీ.
- మేరే దోస్తాంకు తూం నత్ దే జన్నత్
  మేరే దుష్మనా కుం అగన్ యా సమీ.
- ఆబాదాన్ కర్ ముల్క్ మేరా సో తూం
  బసా సో తూం దే మేరా సున్ యా సమీ.
- సకల్ తఖత్ పర్ మేరా యూం తఖత్ కర్
  అంగోఠీ పే జూం హై నగీ యా సమీ.
- మేరా షహర్ లోగాం సూం మామూర్ కర్
  రకీయా జూం తూం దరియా మే మన్‌యా సమీ.
- మురాదాత్ కా జమ్ తరంగ్ సార్ కుతుబ్
  ఉసే సార్‌హత్ దే ఐనైన్ యా సమీ.

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) ఈ ప్రార్థనాగీతం దేని గురించి ఉన్నది? ఈ పాఠంలో తెల్పిన నగరం గొప్పతనాన్ని సొంతమాటలలో చెప్పండి.

2) 'హైదరాబాదు' నగరాన్ని పరిపాలించిన వారి ఔన్నత్యం గురించి తెలుపండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠంలోని ప్రాస పదాలను రాయండి.**

**ఆ) ఈ గేయంలో నగరంలోని జనాన్ని పోలుస్తూఉన్న వాక్యాలున్నాయి. వాటిని రాయండి.**



SCERT TELANGANA

ఇ) కింది గేయాన్ని చదువండి.

### కాంక్షల నగరం

నా భారత హృదయం
అది ప్రేమించేవారి సొత్తు
విశ్వసనీయతే సాక్షాత్తు
వినిపిస్తూ వుంటుందీ గాలిలో ఎప్పుడూ
కుతుబ్ గుండె చప్పుడు

### ఈ నగరం

మేధావులదీ కవులదీ రచయితలదీ
నా ఆకాంక్షల నగరం
అత్యంత ఆత్మీయులదీ చిత్రకారులదీ
కవితలదీ గీతాలదీ నా నగరం
విజ్ఞానానికి వూరు
ప్రేమకు పేరు

– సలావుద్దీన్ నయ్యర్

అనువాదం : ఎస్.మనోహర్

- పై కవిత ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) ఈ కవిత ఎవరు రాశారు?

2) ఈ కవిత ఏ నగరానికి సంబంధించినది?

3) ఈ నగరం ఎవరి సొత్తు?

4) ఈ నగరం దేనికి మారుపేరు?

5) ఈ నగరంలో ఎవరి గుండె చప్పుడు వినిపిస్తుంది?

## II వ్యక్తీకరణ – సృజనాత్మకత

### స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1) 'నేను మంచి చేస్తే నాకు కలగనీ భవిష్యత్తు' అని కులీకుతుబ్‌షా ఎందుకన్నాడు?

2) "నా సింహాసనం ప్రకాశించనీ ఉంగరంలోని రత్నంలా" అని దేని గురించి అన్నాడు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

3) నగరాన్ని నదితో, జనాన్ని చేపలతో కవి ఎందుకు పోల్చాడు?

4) కులీకుతుబ్‌షా గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) కులీకుతుబ్‌షా హైదరాబాద్ నగరం గురించి భగవంతుడిని ఏమని ప్రార్థించాడో సొంతమాటల్లో రాయండి.

## సృజనాత్మకత / ప్రశంస

1) హైదరాబాద్ నగర గొప్పతనం గురించి మీ మిత్రునికి లేఖ రాయండి.

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) ప్రార్థన : ______________________

2) తామరతంపర : ______________________

**ఆ) కింది వాక్యాలలోని సమానార్థక పదాలను గుర్తించండి.**

- ఎన్ని ఆపదలొచ్చినా రాకేశ్ కష్టంగా భావించకుండా, ఎదురైన విపత్తులన్నింటిని దాటి విజయం సాధించాడు.
- సూర్యుని వెలుగు ముందు కరెంటు బల్బుల ప్రకాశం ఎంత?

### వ్యాకరణాంశాలు

**అ) కింది వాక్యాలలోని క్రియాపదాలు ఏ కాలంలో ఉన్నాయో రాయండి.**

1) విశ్వాస్ చదువుతున్నాడు. (            )

2) పర్వీన్ పాట పాడింది. (            )

3) రోజా రేపు రాగలదు. (            )

4) అతడు బాగా క్రికెట్ ఆడగలడు. (            )

5) కరీం చిత్రాలు బాగా వేశాడు. (            )

6) నవ్య చక్కగా ముగ్గులు వేస్తున్నది. (            )

7) సుమ ప్రార్థన చేసింది. (            )

8) రాధ రేపు బెంగుళూరు వెళ్తుంది. (            )



SCERT TELANGANA

ఆ) కింది వాక్యాలలో అసమాపక, సమాపక క్రియలను గుర్తించి రాయండి.

1) అమ్మ గుడికి వెళ్ళి, పూజ చేసింది. ____________ ____________
2) రేఖ పాటలు వింటూ, చదువుతున్నది. ____________ ____________
3) విలియం మాట్లాడుతూ, నడుస్తున్నాడు. ____________ ____________
4) అమీర్ ఒక బొమ్మ చూస్తూ, ఇంకో బొమ్మ గీస్తున్నాడు. ____________ ____________
5) కవిత వంట చేస్తూ, టి.వి. చూస్తున్నది. ____________ ____________

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- హైద్రాబాద్ నగరంలోగల దర్శనీయ స్థలాల చిత్రాలు సేకరించండి వాటి గురించి రెండు మూడు వాక్యాలు రాయండి. ప్రదర్శించండి.

**సూక్తి**

**నియమబద్ధ జీవితానికి కోర్కెలను జయించడం మొదటిమెట్టు.**



## చదువండి - తెలుసుకొండి

### 'అలీ నవాజ్ జంగ్ బహదూర్'

తెలంగాణ నీటి పారుదల పితామహుడిగా ప్రసిద్ధుడైన అలీ నవాజ్ జంగ్ బహదూర్ హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఇంజనీరు. ఈయన అసలు పేరు మీర్ అహ్మద్అలీ. 1877 జూలైలో జన్మించాడు. ప్రభుత్వ ఉపకార వేతనంతో ఇంగ్లండులోని 'రాయల్ ఇండియన్ ఇంజనీరింగ్' కళాశాలలో సివిల్ ఇంజనీరు విద్యను అభ్యసించాడు.

1899లో హైదరాబాదుకు తిరిగివచ్చి సహాయ ఇంజనీరుగా ఉద్యోగంలో చేరి చీఫ్ ఇంజనీరుగా పదోన్నతి పొందాడు. మనదేశంలో మొట్టమొదటి చీఫ్ ఇంజనీరు పదవిని చేపట్టిన భారతీయుడు అలీ నవాజ్ జంగ్ బహదూర్.

1908లో మూసీవరదల నియంత్రణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్యతోపాటు అలీనవాబ్ జంగ్ పనిచేశాడు. ఉస్మాన్‌సాగర్ నిర్మాణాన్ని అలీ నవాజ్ జంగ్ స్వయంగా పర్యవేక్షించాడు.

అలీ నవాబ్ జంగ్ అనేక భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పనచేసి వాటిని విజయవంతంగా నిర్మింపచేశాడు. గోదావరి మరియు మంజీరా నదుల మీద పెద్ద వంతెనల నిర్మాణంలో కీలకపాత్ర పోషించాడు. ఈయన రూపొందించిన నిజాంసాగర్ ఆనకట్ట అత్యంత ఉన్నతమైనది. ఇతని పేరు మీద నిజామాబాదులోని అలీ సాగర్ ప్రాజెక్టుకు నామకరణం చేశారు. ఇవే కాకుండ ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కాలేజి బిల్డింగ్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, పబ్లిక్ గార్డెన్సులోని జూబ్లీహాల్ మొదలైన కట్టడాలన్నీ ఆయన నిర్మించినవే.

జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో 1938లో భారత జాతీయ ప్రణాళికా సంఘం ఏర్పాటయింది. దానికి ప్రభుత్వం అలీనవాజ్ జంగ్‌ను అధ్యక్షుడిగా నియమించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 6. నా గురించి...

– సుద్దాల హనుమంతు

కింది పాటను చదువండి.

పల్లెటూరి పిల్లగాడా
పసులగాచే మొనగాడా
పాలుమరచి ఎన్నాళ్ళయిందో ఓ పాల బుగ్గల జీతగాడ
కొలువుకుదిరి ఎన్నాళ్ళయిందో

చాలిచాలని చింపులంగి
సగముఖాళీ చల్లగాలి
గోనె చింపు కొప్పెర పెట్టావా ఓ పాలబుగ్గల జీతగాడ
దానికి చిల్లులెన్నో లెక్కపెట్టావా

– సుద్దాల హనుమంతు

**ప్రశ్నలు**

1. పై పాటలో ఎవరి గురించి ఉన్నది?
2. పై పాటను రాసింది ఎవరు?
3. ఆయన గురించి మీకేమైనా తెలుసా?

**పాఠం ఉద్దేశం**

సమాజహితంకోసం తమ జీవితాన్ని ధారపోసినవారిలో సుద్దాల హనుమంతు ఒకరు. ఆయన జీవిత ఘటనలను పరిచయం చేయడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తికలిగించడం, ఆత్మకథను పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశం.



SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'ఆత్మకథ' ప్రక్రియకు చెందినది. ఒక వ్యక్తి తన జీవితం గురించి తానే చెప్పుకుంటే అది 'ఆత్మకథ' అవుతుంది. ప్రస్తుత పాఠ్యభాగం సుద్దాల హనుమంతు శతజయంతి సందర్భంగా ప్రకటించిన 'పల్లెటూరి పిల్లగాడా' అనే సంచిక నుండి తీసుకోబడింది.

## రచయిత పరిచయం



06-06-1910

10-10-1982

సుద్దాల హనుమంతు యాదాద్రి భువనగిరి జిల్లా పాలడుగు గ్రామంలో జన్మించాడు. లక్ష్మీనరసమ్మ, బుచ్చిరాములు ఇతని తల్లిదండ్రులు. రెండవ ఫారం వరకు చదువుకున్నాడు. వ్యవసాయశాఖలో గుమాస్తాగా పనిచేశాడు. నాటి రాజకీయ కారణాలవల్ల ఉద్యోగానికి రాజీనామా చేశాడు. కళాకారుడైన ఇతడు పల్లె సుద్దులు, పిట్టలదొర, యక్షగానం, గేయాలనెన్నింటినో రాశాడు, ప్రదర్శించాడు. ప్రజలను చైతన్యపరిచాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే విషయాన్ని వినండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

I

మాది నల్గొండ జిల్లాలోని పాలడుగు అనే గ్రామం. మా తాతలు, తండ్రులు జన్మించిన గ్రామం ఇడుకుడ. మా తాత పేరు కృష్ణహరి. మా నానమ్మ వెంకట రామమ్మ. వీళ్ళకు చాలా కాలం సంతానం కాలేదట. మా తాతగారు కళాకారులట. హరికథలు చెప్పేవారట. ఆ దంపతులు సంతానంకోసం నాలుగుసార్లు తిరుపతికి నడచి వెళ్ళొచ్చారట.

నాలుగోసారి బద్రీనారయణ క్షేత్రంలో, దైవం కలలోవచ్చి ఆరుగురు కొడుకులు, ఒక కూతురు కలుగుతారని చెప్పారట. సరే, అదే ప్రకారము సంతానం కలిగిందట. వైజ్ఞానికంగా గ్రహాలను అధిగమించే మీ తరంవాళ్ళు, ఈ దేవుడు కలలు, ఫలాలు నమ్ముతారో లేదో కాని, జరిగింది మాత్రం అది అని మా నాన్న ద్వారా విన్నాను.

ఇక,

మా నాన్న అయిదవ వారు, ఆయుర్వేద వైద్యులు, గొప్ప కళాకారులు.

మా నాన్నతో కలిసి అన్నదమ్ములు ఆరుగురు నటులు, వారు 30 సంవత్సరాలు వీధి నాటకాలు ప్రదర్శించారట.

మా అమ్మ పేరు లక్ష్మీనరసమ్మ, మా నాన్న పేరు బుచ్చిరాములు. మా నాన్న 70 గ్రామాలు తిరిగి వైద్యం చేసేవారు. భస్మాలు, మందులు, సొంతంగా తయారుచేసేవారు.

మేము నలుగురము అన్నదమ్ములము, ఇద్దరు ఆడపిల్లలు. నేను అందరికన్నా చిన్నవాడిని. మా నాన్నగారు పాలడుగులో స్థిరపడినారు. భూతవైద్య చికిత్సలోనూ చక్కని నైపుణ్యంగల మా నాన్నగారిని ఊరిలో ఆబాలగోపాలం గౌరవించేవారు.

నా బాల్యం సంగతి.

మా ఇంటిలో ఊయలలో ఊగేటప్పుడు, ఊగినప్పుడల్లా పెద్ద దర్వాజ కనిపించేది. ఇదేకాక చిన్నప్పుడే హైదరాబాదుకు నన్ను తీసుకువెళ్ళారట. జంతుప్రదర్శనశాలలో ఒక బోనులోని ఎలుగుబంటి కదలిక కూడా బాగా జ్ఞాపకం.

ఇక,

నా చదువు.

ఆ రోజుల్లో ప్రైవేట్ బడి పంతుళ్ల శిక్షలు భయంకరంగా ఉండేవి. దానితో చదువంటేనే విపరీతమైన భయం అనిపించేది.

ఇక నా మనస్సు, ఆటలు, పాటలు, ఈత, గుర్రపుస్వారీ వగైరాలతో కాలం గడిపేది.

గుర్రపుస్వారీలోనూ, ఈతలలోనూ, రెండుసార్లు ప్రాణాపాయం తప్పింది. మా అమ్మకు, గారాబాల చిన్న కొడుకును కావటంవల్ల నన్ను బలవంతంగా బడికి పంపేవారుకారు. ఆనాడు దొరలు, పట్వారీ మొదలగు భూస్వాముల ఏలుబడిలో, చాలా దయనీయంగా ఉండేవి రోజులు.

SCERT TELANGANA

ప్రజల ధన, మాన, ప్రాణాలకు దిక్కు ఉండేదికాదు. కనీసం కోళ్ళు, గొర్లు కూడా దక్కేవికావు.

ఆ తర్వాత కొన్నాళ్ళకు మా ఊరికి శ్రీ లక్ష్మీనారాయణ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు వచ్చాడు. ఆయన చాలా మంచివాడు. దేశభక్తుడు కూడా! స్వాతంత్ర్య పిపాసి!

**ఆలోచించండి - చెప్పండి**

1. కళాకారులంటే ఎవరు? మీకు తెలిసిన కొంతమంది కళాకారుల గురించి చెప్పండి.
2. సుద్దాల హనుమంతు చదువంటే ఎందుకు భయానికి లోనయ్యాడు?
3. మంచి ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులకు కలిగే మేలు ఏమిటి?

విజ్ఞాని అయిన ఆయన బోధనకు ఆకర్షించబడి తిరిగి బడికి వెళ్ళాను. ఉపాధ్యాయుని "ఉస్తాదు" అనేవాళ్ళు.

మా ఉస్తాదు చదువుతోపాటు, నాగరికత, నడవడి, మంచి, మర్యాద, నియమాలు, నీతి, నిజాయితి నేర్పించేవారు. అంతేకాదు నాలో బీజప్రాయంలో ఉన్న నైజాం ప్రభుత్వ పరిపాలన వ్యతిరేకతను, కసిని, ఆయన మరింత పెంచి పెద్దగా చేశారు.

మానవతావాది అయిన ఈ గురువు పాఠశాలలో అన్ని విషయాలలో ముందుగా ఉన్న నా పట్ల చాలా ప్రేమగా ఉండేవారు. వీరి బోధనలోనే నేను రెండో తరగతి సగం వరకు చదివాను. ఆ తర్వాత వారు వెళ్ళిపోయి మరో టీచరు వచ్చారు. తిరిగి శిక్షలు మొదలయ్యాయి. ఇంకేముంది పాఠశాలకు శాశ్వతంగా గుడ్ బై చెప్పాను.

## II

కొన్ని రోజులకు ఆత్మకూరుకు చెందిన అంజయ్యగారు హరికథ చెప్పటానికి మా ఊరికి వచ్చారు. నాలోన వారు ఏ కళ గుర్తించారో కాని తన డ్రామా కంపెనీలో నన్ను సభ్యుడిగా చేర్చుకున్నారు. నేను అప్పటికీ పాటలు చాలా చక్కగా పాడేవాడిని.

పశు, పక్షుల లాగాను, గ్రామీణ కళాకారులలాగాను అనుకరించి గ్రామస్థులను ఆశ్చర్యపరిచేవాడిని. అలా అలా అంజయ్యగారి డ్రామాలో రెండేళ్ళు తిరిగాను.

అంజయ్యగారు పూజలు, తపస్సులు, భజనలు నేర్పించేవారు. ఆయన మాకు ఆధ్యాత్మిక గురువు. నేను ఆయనకు ప్రియశిష్యుడిని. ఇక డ్రామాలలో నేను ఆడ - మగ పాత్రలు అన్నీ సమర్థవంతంగా పోషించే కేరెక్టర్ యాక్టర్‌గా ఉండేవాడిని. నా వయసు అప్పుడు పదునాలుగేళ్ళు.

నేను లేకుంటే డ్రామానే లేదనేవాళ్ళు. కోకిల గొంతు అని ప్రేక్షకులు అభినందించేవారు. అలా అనేక ఊళ్ళు తిరిగాను. తర్వాత ఇల్లు చేరుకున్న కొన్నాళ్ళకు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

మా ఊరిలో నేను చూసిన ఒక సంఘటన నాలో చెరగని ముద్రవేసి, ఒక మలుపు తిప్పింది నా జీవితాన్ని.

అప్పుడు వెట్టిచాకిరి విపరీతంగా సాగుతుండేది.

మా ఊళ్ళో ఆ రోజు వెట్టివాడైన ముక్కని పాపయ్యకు విపరీతమైన జ్వరము, ఎన్నడూ కడుపునిండా తినని జీవితాలు వారివి. పైగా జ్వరం పదిరోజులుగా, కఠిన ఉపవాసము, ఆ స్థితిలో అతన్ని వెట్టి పనికి నడి ఎండలో రమ్మని ఆ ఉద్యోగి ఆజ్ఞ జారిచేశాడు.

పాపయ్య పాపము గజగజా వణుకుతూ "అయ్యా దొరా! కాళ్ళు మొక్కుతా, బాంచన్ మొయ్యలేను" అని ఏకధాటిగా ఏడుస్తూ శక్తిలేక కాళ్ళమీద పడిపోయాడు. అయినా... ఆ రాక్షస, మనస్తత్వంగల ఉద్యోగి దయచూపలేదు పైగా బూటు కాలితో తన్ని విపరీతంగా కొట్టి, వెట్టి పనికి గుంజుకుపోయాడు. ఈ సన్నివేశం చూస్తున్న నాకు నరాలు పగిలిపోయేంత ఆవేశం వచ్చింది. ఆ వెట్టివాని ఆర్తనాదం ఇప్పటికీ నా చెవిలో గింగురుమంటోంది.

ఆ దృశ్యము చూసిన తర్వాత ఇక మా ఊరిలో ఉండబుద్ధికాలేదు. హైదరాబాదు వెళ్ళాను.

ఇక నగర జీవితం.

వ్యవసాయ శాఖలో గుమాస్తాగా చేరాను. ఈ జీవితంలోనే ఆగ్రా, ఢిల్లీ, ఔరంగాబాద్, మద్రాస్ మొదలైన నగరాలు చూశాను.

ఈ సమయంలో బుద్వేలులో ఉండేవాడిని. అక్కడి యువకులు నాకు ఒక ఇల్లు, భజనమందిరం కట్టించారు. భజనలు, తపస్సులతో కాలక్షేపం. నాకు ఒక విచిత్రమైన గుణం ఉండేది. రాబోయే సంఘటనలు ముందే తెలియటం.

ఒకసారి తపస్సులో ఉన్నప్పుడు నా మేనల్లుడు ఆదినారాయణ బస్సు దిగి వస్తున్నట్లు దారిలో పాము ఉన్నట్లు కనిపించింది. వెంటనే కొందరిని దీపం ఇచ్చి పంపాను.

నిజంగా నేను చెప్పినట్లే అక్కడి సంఘటన ఋజువు చేసింది. ఇలా జరుగుతుండగా నైజాం పరిపాలనపట్ల ద్వేషంతో తిరుగుబాటు సంస్థగా పోరాడే ఆర్య సమాజంవైపు నాలోని తిరుగుబాటు హృదయం సహజంగానే ఆకర్షింపబడింది. ఇంకేముంది, ఈ కాలంలోనే 'యథార్థ భజనమాల' అనే పాటలు రాసి – అచ్చువేశాను. తీరిక వేళ్ళలో చురుగ్గా ఆర్య సమాజ్ కార్యకర్తగా పనిచేయటం మొదలుపెట్టాను.

నాకు ఒక అలవాటు ఉండేది.

నేను ఏ రంగంలో ప్రవేశించినా చొచ్చుకొని పోవడం. ప్రతిభావంతమైన స్థానం అందుకోవడం. ఆర్య సమాజంలో విద్యాలంకార్ వినాయకరావ్, రుద్రదేవ్, మాడపాటి హనుమంతరావ్, సురవరం ప్రతాపరెడ్డిగార్లు నాయకులుగా ఉండేవారు.

ఏ సి.ఐ.డి. రిపోర్ట్ వల్లనో మా ఆర్య సమాజ్ సంబంధాలు తెలుసుకున్న మా ఆఫీసరు నన్ను ఒక ఉదయం నీచంగా మందలించారు.



SCERT TELANGANA

**ఆలోచించండి - చెప్పండి**

1. మీరు మరచిపోలేని సంఘటనను గురించి చెప్పండి
2. వెట్టిపని అంటే ఏమిటి? మీరు చూసిన / తెలిసిన వెట్టిపని గురించి చెప్పండి.

యువరక్తం పొంగివచ్చే నేను అది సహించలేక అతని మీదకు కుర్చీ విసిరి, నే తొడుగుకున్న ప్రభుత్వ దుస్తులు చింపి, అప్పుడే ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి నా కోసం కట్టిన ఇల్లు వదిలివేసి ఆ స్థానం వదిలేశాను.

## III

తర్వాత 1944లో 11వ ఆంధ్ర మహాసభలో అధ్యక్షులైన కామ్రేడ్ శ్రీ రావి నారాయణరెడ్డి గారి మహోద్రేకమైన ఉపన్యాసం నన్ను కమ్యూనిస్టుగా మార్చివేసింది.

ఇక్కడ నాకు జానకమ్మతో వివాహం జరిగింది. నా అనేకానేక కష్టాలలోనూ, తెలంగాణ సాయుధ పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా, నా అర్థాంగిగా పాల్గొని ఎన్నో బాధలు అనుభవించింది.

పార్టీ నాకు కళారంగం అప్పగించింది. జానపద కళారూపాలైన బుర్రకథ, బుడబుక్కల, గొల్ల సుద్దులు, పిట్టలదొర మొదలగు ప్రక్రియలతో పోరాటాలకు ఆయుత్తపరిచే సాహిత్యాన్ని రాశాను. నేను ఛందస్సు నేర్చుకోలేదు. వ్యాకరణం, నిఘంటువులతో కుస్తీపడితే వచ్చిందికాదు నా కవిత్వం.

ఒక దౌర్జన్యం చూసిన ఆవేశంలో మండిన మనస్సు అందించిన వేగాత్మకమైన ఆవేశపు లయలో వెలుగుకు వచ్చినవి నాగేయాలు.

1947 మొదటి దశలో అనుకుంటాను. ఏ రాత్రి ఏమి కరిచిందో నాకు, నా శరీరంపై మచ్చలు కలిగి తీవ్రమైన అనారోగ్యం ఎదురైంది. ఇది తెలిసిన పార్టీ నన్ను అజ్ఞాతవాసానికి వెళ్ళమని ఆదేశించింది. అప్పుడు "కనిపిస్తే కాల్చివేసే వారెంట్" నామీద ఉంది.

ఒక రోజు శ్రీమతి జానకమ్మతోపాటు నేను మారు వేషాలతో బొంబాయి చేరుకున్నాం.

ఆ తర్వాత అనేకానేక మంది ప్రాణ త్యాగాలతో నైజాం పాలన అంతమైంది. నేను తిరిగి సుద్దాలకు చేరుకున్నాను.

ఇప్పుడు వైద్యవృత్తి ఎన్నుకున్నాను. ఆర్.ఎం.పి. పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఈ ప్రాంతంలో తొలిసారిగా ఆర్.ఎమ్.పి. వైద్యుడిగా జీవితాన్ని ఆరంభించాను.

ఈ అస్తవ్యస్థమైనటువంటి సమాజాన్ని చూస్తూ "ఆహా మంటలు, మంటలు, మంటలు" "ఇదే రామరాజ్యమూ", "గాంధీ తాతా, తాత", "రావోయి రావోయి కూలీ" ఇలా ఎన్నో గేయాలు సమాజంలోని దీనమైన జీవితాలను చూసి ద్రవించి రాశాను.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

అంతేకాదు. నేను ఆ రోజుల్లో "పాలబుగ్గల జీతగాడిని" మా వూరు ప్రక్కన వేరే ఊరికి వెళ్ళి వస్తూ చూసి నిలువునా కరిగిపోయి "పల్లెటూరి పిల్లగాడ" అన్న పాటను రాశాను. ఆ పాట ప్రజల నాలుకల మీద సజీవంగా నిలిచిపోవడంవల్ల యువ దర్శకులు కళావేత్త బి.నర్సింగరావుగారు మా భూమి సినిమాలో టైటిల్ సాంగ్‌గా తీసుకున్నారు.

నా జీవితంలో ఒక మరపురాని సంఘటనకు కోరుట్ల శ్రీ గాదె శంకరయ్య గారికి, శ్రీ అందె వెంకటరాజంగారికి, చిరంజీవి పోతవేని గంగారాంకు నేనెప్పటికి కృతజ్ఞుడినై ఉంటాను.

31-12-1981 నాడు మోహన్‌రావ్‌పేట కోరుట్లలో శ్రీమాన్ వానమామలై వరదాచార్యులు, మహాకవి వాచస్పతి గారితో సమానంగా ఘన సన్మానం చేయించిన సంఘటన నా జీవితంలో ఒక తియ్యని అనుభవంగా మిగిలిపోయింది.

**ఆలోచించండి - చెప్పండి**

1. సుద్దాల హనుమంతు కమ్యూనిష్టుగా ఎట్లా మారాడు?
2. సుద్దాల హనుమంతును ప్రభావితం చేసినవారెవరు?

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) సుద్దాల హనుమంతు ఒక కళాకారుడు కదా! మీకు తెలిసిన ఒక కళాకారుని గురించి మాట్లాడండి.

2) కవులు, కళాకారుల గురించి మనం ఎందుకు తెలుసుకోవాలి?

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి.**

1) సుద్దాల హనుమంతు తండ్రి బుచ్చిరాములు

i) ఇంజనీరు ii) ఆయుర్వేద వైద్యుడు iii) వ్యవసాయదారుడు iv) ఉపాధ్యాయుడు



SCERT TELANGANA

2) సుద్దాల హనుమంతు పాఠశాలకు మళ్ళీ వెళ్ళడానికి కారకుడైనవాడు.

i) బుచ్చిరాములు ii) అంజయ్య iii) పాపయ్య iv) శ్రీలక్ష్మీనారాయణ

3) సుద్దాల హనుమంతుపై చెరగని ముద్రవేసిన సంఘటనకు మూలం

i) కంపినీ ii) ఆర్యసమాజం iii) వెట్టిచాకిరీ iv) ఆదర్శ వివాహం

4) ప్రజల నాలుకలపై సజీవంగా నిలిచిపోయిన హనుమంతు రాసిన పాట

i) పల్లెటూరి పిల్లగాడ ii) రావోయి రావోయి కూలీ

iii) ఇదే రామరాజ్యమా iv) గాంధీతాతా, తాత

5) సుద్దాల హనుమంతు మొట్టమొదటచేసిన ఉద్యోగం

i) వైద్యుడు ii) వ్యవసాయశాఖలో గుమాస్తా

iii) ఆర్యసమాజ్ కార్యకర్త iv) కళాకారుడు

### ఆ) కింది పేరాను చదువండి.

మహోన్నత నాయకత్వ లక్షణాలు మూర్తీభవించిన విశిష్టవ్యక్తి స్వామి రామానంద తీర్థ. ఆయన కన్నడ ప్రాంతంలో జన్మించాడు. అందువల్ల కర్నాటక ప్రాంతంవారు ఆయనను తమ నాయకునిగా భావించేవారు. ఆ తర్వాత ఆయన విద్యాభ్యాసం, రాజకీయ కార్యకలాపాలు మరాఠ్వాడలో కొనసాగాయి కనుక మహారాష్ట్రులు స్వామీజీని తమవాడనుకోవడంలో మరింత న్యాయం ఉన్నది. అయితే ఈ రెండింటికీ మించి స్వామీజీ రాజకీయ నాయకత్వం సంపూర్ణంగా వికసించి ఉన్నత శిఖరాలను అందుకొన్నది మాత్రం తెలంగాణాలోనే. అందుచేత తెలంగాణా ప్రజలు స్వామీజీని తమ నాయకుడని గర్వంగా చెప్పుకుంటారు.

– స్వామి రామానంద తీర్థ గురించి పి.వి.నరసింహారావు

**పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) పై పేరాలో ఎవరి గురించి ఉన్నది?

2) రామానంద తీర్థ ఎక్కడ జన్మించాడు?

3) రామానంద తీర్థను తెలంగాణకు నాయకునిగా భావించడానికి కారణం ఏమిటి?

4) మహారాష్ట్రవాళ్ళు స్వామీజీని తమవాడని ఎందుకు అనుకుంటారు?

5) రామానంద తీర్థ గురించి పై మాటలు ఎవరన్నారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) మంచి గురువు ఎట్లా ఉంటాడు?

2) మనం ప్రతిరోజు బడికి రావడానికి కారణాలు ఏమిటి?

3) సుద్దాల హనుమంతు జీవితంలో తీయని అనుభవం ఏది? అట్లే మీకు సంబంధించి తీయని అనుభవాన్ని రాయండి.

4) సుద్దాల హనుమంతు కవిత్వం ఎట్లా రాయగలిగాడు?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) సుద్దాల హనుమంతు గురించి మీ సొంతమాటల్లో రాయండి.

### సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది పోస్టర్ చూడండి. ఏం గ్రహించారో చెప్పండి.**

రండి చూడండి ఆనందించండి

మీ అభిమాన మెజీషియన్ రంగూన్‌దాస్

**'మ్యాజిక్ షో'**

(01-08-16 నుండి 15-08-16 వరకు)

| | |
|---|---|
| స్థలం : సర్కస్ గ్రౌండ్ | టిక్కెట్టు ధర |
| సమయం : ప్రతిరోజు సా॥ 5 గం॥ నుండి | పెద్దలు - 10/- |
| | పిల్లలు - 5/- |

మీరు పోస్టరు గురించి తెలుసుకున్నారు కదా! మీ గ్రామంలో నాటక ప్రదర్శన కాని, కళాకారుని ప్రదర్శన కాని లేదా సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన పోస్టరు తయారుచేయండి. ప్రదర్శించండి.

SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

**అ) కింది వాక్యాల్లో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1) ఘంటసాల పాటలు ఆబాలగోపాలాన్ని అలరిస్తాయి.

2) పేద బతుకులు దయనీయంగా ఉంటాయి.

3) చెడు అలవాట్లను బీజప్రాయంలోనే తొలగించాలి.

4) ఇతరులతో ప్రియంగా మాట్లాడాలి.

5) మంచి విషయాలను శాశ్వతంగా గుర్తుంచుకోవాలి.

**ఆ) కింది వాక్యాల్లోని ప్రకృతి వికృతులను గుర్తించి వాటి కింద గీతగీయండి.**

1) అనారోగ్యము బారిన పడిన వారు వైద్యుడివద్దకు పోతారు.

ఆ వెజ్జు మందులిచ్చి ఆ అనారోగ్యాన్ని పారదోలుతాడు.

2) మంచి మర్యాదలు మానవుణ్ణి గొప్పస్థానానికి తీసుకెళ్తాయి.

ఆ మంచి మరియాదలను అతడు ఎప్పుడూ కాపాడుకోవాలి.

3) ఎండలో రమ్మని ఉద్యోగి ఆజ్ఞ ఇచ్చాడు కాని పాపయ్య అతని ఆన పాటించలేకపోయాడు.

4) గుణవంతులను అందరూ ఇష్టపడుతారు. అందుకే మంచి గొనమును పెంచుకోవాలి.

### వ్యాకరణాంశాలు

**★ కింది వాక్యాలలో గీతగీసిన పదాలను గమనించండి.**

1) వస్తువులను చూడాలని అనుకున్నారు.

2) నేనెప్పటికీ కృతజ్ఞత కలిగి ఉంటాను.

3) అప్పుడప్పుడు ఆడుకునేది.

4) కావాలంటే పరీక్షించుకొండి.

పై వాక్యాల్లో గీతగీసిన పదాలను పరిశీలించండి. ఒక్కో మాటలో ఎన్నేసి పదాలు కలిసి ఉన్నాయో చెప్పండి.

పై వాక్యాల్లో చూడాలని అనేమాటలో మొదటి పదం చూడాలి, రెండో పదం అని; నేనెప్పటికీ అనే మాటలో మొదటిపదం నేను, రెండో పదం ఎప్పటికీ, అప్పుడప్పుడు అనే మాటలో అప్పుడు, అప్పుడు అనే రెండు పదాలు ఉన్నాయి. కావాలంటే అనే మాటలో మొదటిపదం కావాలి; రెండో పదం అంటే.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

పై పదాలను ఇట్లా విడదీయవచ్చు :

1) చూడాలని = చూడాలి + అని

2) నేనెప్పటికీ = నేను + ఎప్పటికీ

3) అప్పుడప్పుడు = అప్పుడు + అప్పుడు

4) కావాలంటే = కావాలి + అంటే

ఈ విధంగా రాయడాన్ని **'విడదీసి రాయడం'** అంటారు.

**అ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) చదువంటే = ____________ + ____________

2) ఇంకేముంది = ____________ + ____________

3) విఫలమైంది = ____________ + ____________

4) నాకెందుకో = ____________ + ____________

5) జరిగిందంతా = ____________ + ____________



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని



- మీకు తెలిసిన ఒక ప్రముఖ కళాకారుని గురించి వివరాలు సేకరించండి. ప్రదర్శించండి.

**సూక్తి**

**కళలు మన సంస్కృతిలో అంతర్భాగం. అందుకే 'కళ లేని సమాజం కళ తప్పిన సమాజం' అని అంటారు. కళలను కాపాడుకోవడం, కళాకారులను గౌరవించడం మన బాధ్యత.**

SCERT TELANGANA

# చదువండి - తెలుసుకొండి

## పండుగలు

**కవిత** : శిరీషా! ఈమధ్య రెండురోజులుగా నువ్వు బడికి రావడం లేదు. ఏమైంది?

**శిరీష** : నాకు జ్వరం వచ్చింది. ఈరోజే తగ్గింది. రేపు బడికి వద్దామని అనుకుంటున్నాను.

**కవిత** : మన తెలుగు సారు పండుగలను గురించి ఒక వ్యాసం రాసుకొని రమ్మన్నారు. అందులో అన్ని మతాలవాళ్ళ పండుగలను గురించి రాయమన్నారు.

**శిరీష** : మనకు దీపావళిని గురించి తెలుసు. అబిదా, మేరీ వాళ్లనడిగి వాళ్ళ పండుగలను గురించి కూడా రాద్దాం.

**కవిత** : దీపావళిని గురించి మీ అమ్మగారిని అడుగుదాం.

**శిరీష** : నువ్విప్పటి వరకు మా అమ్మను చూడలేదు కదూ! మా అమ్మపేరు లక్ష్మి. "అమ్మా!... అమ్మా!"

**లక్ష్మి** : ఏమిటమ్మా?

**శిరీష** : నువ్విలా కూర్చో కవితా! అమ్మా! మాకు దీపావళిని గురించి చెప్పు! ఒక వ్యాసం రాయాలి.

**లక్ష్మి** : మన పండుగల్లో చాలా ప్రాధాన్యం ఉన్న పండుగ దీపావళి. మనం ఈ పండుగ ఆశ్వయుజ మాసం చివరిరోజున జరుపుకొంటాం. ఇంగ్లీషునెలలో ఇది అక్టోబరు నెలలో గాని, నవంబరులో గాని వస్తుంది.

**శిరీష** : ఓహో! అలాగా! మరి దీపావళి గురించి వివరంగా చెప్పమ్మా!

**లక్ష్మి** : పూర్వకాలంలో నరకాసురుడనే రాక్షసుడు ఉండేవాడట. వాడు జనాన్ని బాధలు పెట్టేవాడట. అందుచేత శ్రీకృష్ణుడు, తన భార్య సత్యభామతో కలిసి నరకాసురుడిమీదికి యుద్ధానికి వెళ్ళాడు. ఆ యుద్ధంలో నరకాసుర వధ జరిగింది. చెడుమీద మంచి విజయం సాధించింది. స్త్రీలు కూడా పురుషులలాగ యుద్ధం చేయగలరని సత్యభామ నిరూపించింది. నరక చతుర్దశినాడు నరకాసుర వధ జరిగింది. అందుకు అందరూ అమావాస్యనాడు ఆనందంతో దీపాలు వెలిగించి పండుగ చేసుకున్నారు. అదే దీపావళి పండుగ అయింది.

**కవిత** : అయితే ఆ గెలుపునే మనం పండుగగా జరుపుకొంటున్నా మన్నమాట. మన ఇళ్ళల్లో మట్టి ప్రమిదలలో నూనెపోసి వత్తులు వెలిగించి ఎన్ని దీపాలు వెలిగిస్తామో!

**లక్ష్మి** : దీపావళి అంటే దీపాల వరస. దీపపు వెలుగు జ్ఞానానికి గుర్తు. అజ్ఞానాంధకారాన్ని పారదోలమని మనకు సందేశమిస్తున్న పండుగ దీపావళి.

**శిరీష** : మనం కాకరపువ్వువత్తులు, మతాబాలు, టపాకాయలు, భూచక్రాలు, బాంబులు లాంటివి ఎన్నో కాల్చి ఎంతో సంబరంగా పండుగ చేసుకొంటాం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

లక్ష్మి : నిజం చెప్పాలంటే, మనం మితిమీరి బాణసంచా కాలుస్తున్నాం, చాలా డబ్బు తగలేస్తున్నాం.

శిరీష : పోమ్మా, నువ్వు మరీనూ ---

కవిత : మీ అమ్మగారు టపాకాయలు అసలే కాల్చవద్దని అనడంలేదు. మితిమీరి కాలుస్తున్నామనే చెప్తున్నారు. సరే, మనం అబిదా వాళ్ళ ఇంటికి వెళ్దామా?

లక్ష్మి : శిరీషా! అబిదా ఇల్లు దగ్గరేగా! త్వరగా వచ్చేయ్!

(అబిదా ఇంట్లో)

కవిత : అబిదా, అబిదా!

అబిదా : ఎవరూ? ఓహ్... కవితా, శిరీషా ఇద్దరూ వచ్చారా! మా పండుగ గురించి చెప్పమని మా అబ్బాజాన్‌ని అడిగాను. మా అబ్బాజాన్ పేరు మతీన్ అహమ్మద్. అబ్బాజాన్ - అబ్బాజాన్!!

మతీన్ : క్యా బేటీ? - ఓహ్! మీ దోస్తులు వచ్చారా! కూర్చోండమ్మా.

అబిదా : మన పండుగల గురించి చెప్పండి అబ్బాజాన్!

మతీన్ : ముస్లిముల పండుగల్లో ముఖ్యమైనది 'ఈద్ -ఉల్-ఫితర్'. మా కేలండర్ హిజ్రీ సంవత్సరాలలో ఉంటుంది. మొదటినెల మొహర్రం అయితే చివరి నెల జిల్‌హజ్. రంజాన్ ఆ నెలల్లో తొమ్మిదోది. ఆ నెల చివర్లో చంద్రోదయం రోజున మేము 'ఈద్-ఉల్- ఫితర్' జరుపుతాం.

శిరీష : మే మేమో, మీ నెల పేరుమీద 'రంజాన్ పండుగ' అని అనుకుంటూ ఉంటాం. అయితే పండుగపేరు 'ఈద్-ఉల్-ఫితర్' అన్నమాట.

మతీన్ : ఈద్-ఉల్-ఫితర్ దానధర్మాల పండుగ. ఈ నెలంతా ముసల్మానులు ఉపవాసం ఉంటారు. దీన్నే 'రోజా' అంటాం. తప్పకుండా రోజుకు ఐదు సార్లు నమాజు చేస్తాం—అంటే ప్రార్థనచేస్తాం.

కవిత : ఈ పండుగ ప్రాధాన్యం ఏమిటి?

మతీన్ : ఇది దానధర్మాల పండుగ అని చెప్పాను కదా! పగలంతా ఉపవాసమున్న ముస్లిములు పేదల ఆకలి బాధను అర్థంచేసుకుంటారు. దానధర్మాలు చేస్తారు. అల్లాను మనసులో నిలుపుకొని తోటి మనుషుల కష్టాల్లో పాలు పంచుకుంటారు. ఈ స్ఫూర్తిని జీవితకాలం కొనసాగిస్తారు.

శిరీష : మంచిదండి; మేమిక వెళ్ళివస్తాం!

అబిదా : మీరు మేరీ ఇంటికేగా, నేనూ వస్తాను. అబ్బాజాన్! మేము ముగ్గురం మేరీ ఇంటికి వెళ్ళివస్తాం.

(మేరీ ఇంట్లో)

మేరీ : రండి రండి! మా అమ్మను పిలుస్తాను. మా అమ్మపేరు కెరోలిన్. అమ్మా! అమ్మా! మా స్నేహితురాళ్ళు వచ్చారు. వాళ్ళకు మన పండుగల గురించి చెప్పు.

కెరోలిన్ : సరే, 'ఈస్టర్' పండుగను గురించి చెప్తాను.



SCERT TELANGANA

**కవిత** : 'ఈస్టర్' పండుగ గురించి ఎన్నడూ వినలేదు!

**కెరోలిన్** : 'పవిత్ర శుక్రవారం' అంటే 'గుడ్ ఫ్రైడే' రోజున యేసు క్రీస్తు శిలువ మీద మరణించాడు. తరవాత వచ్చే ఆదివారమే ఈస్టర్, దాన్ని 'క్రీస్తు పునరుత్థాన దినం' అంటాం. యేసు ప్రభువు ప్రేమకు, అహింసకు ప్రతీక. తనను బాధించినవాళ్ళను కూడా క్షమించిన కరుణామయుడు. ఆయన తిరిగి లేవడం అంటే ప్రేమ పునరుజ్జీవనం పొందడమే. ఆ పండుగ సందేశం అదే.

**శిరీష** : ఈ పండుగ ఎప్పుడు చేసుకుంటారు?

**కెరోలిన్** : వసంత ఋతువులో మొదటి పున్నమి తరవాత వచ్చే మొదటి ఆదివారం 'ఈస్టర్' అవుతుంది.

**అబిదా** : ఈ పండుగ ఎలా జరుపుకొంటారు?

**కెరోలిన్** : ఈ పండుగకు ముందు 40 రోజులు ఉపవాసం ఉండాలి. ఈ ఉపవాసదినాల్లో ప్రార్థన, నమ్రతగా జీవించడం, ఆత్మపరిశీలన ముఖ్యం. ఈ విషయాలు రాస్తే చాలు.

**శిరీష** : మంచిదండి. మేమింక వెళ్ళి ఈ పండుగల గురించి రాసుకుంటామండి. మేరీ! నువ్వూ రా! అందరం మా ఇంట్లో కూర్చుని వ్యాసం రాసుకుందాం.

(శిరీష ఇంట్లో)

**లక్ష్మి** : ఏం రాసుకుంటున్నారు?

**శిరీష** : మన పండుగలమీద వ్యాసమమ్మా!

**లక్ష్మి** : అమ్మాయిలూ! ఒక్కటి గుర్తుంచుకోండి. వ్యాసం ముగింపులో అన్ని మతాల్లో సారం ఒక్కటే అని రాయండి. మనలో ఉండే చెడును తొలగించుకోవాలి. అలాగే సంఘంలో చెడు లేకుండా చూడాలి. తోటి మనుషుల్ని ప్రేమించాలి. పేదలకు సాయం చెయ్యాలి. అందర్నీ సమానంగా చూడాలి. హిందూమతం 'మానవసేవే మాధవసేవ' అంటుంది. ఇస్లాంమతం 'పేదవాడికి సాయం చేయ' మంటుంది. క్రైస్తవమతం 'నీ పొరుగువాణ్ణి ప్రేమించ'మని చెబుతుంది. వాటన్నింటిలో అర్థం ఒక్కటే. మనిషి రక్తం ఏ దేశంలోనైనా, ఏ మతంవారిలోనైనా ఎర్రగానే ఉంటుంది. అన్ని మతాలూ మనిషిని మంచిమార్గంవైపు నడవమని ఉపదేశిస్తున్నాయి; సమాజంలో శాంతి, కరుణ, దయ ఎప్పుడూ ఉండాలని కోరుతున్నాయి. ఔనా, కాదా?

**అందరూ** : ఔను! ఔను!

**లక్ష్మి** : అందుకే మనమందరం మత సామరస్యంతో అన్నదమ్ముల్లాగ, అక్కచెల్లెళ్ళలాగ జీవించాలి. కుల మత ద్వేషాలు లేని భారతదేశాన్ని మనం తయారుచేసుకోవాలి. ఇలా చెప్పి మీ వ్యాసం తయారుచేసుకోండి. మిమ్మల్ని మీ టీచరు చాలా మెచ్చుకుంటారు.

**అందరూ** : అలాగే!




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 7. మంచి చెడ్డలు

– కాళోజీ నారాయణరావు

కింది బొమ్మను చూడండి



**ప్రశ్నలు**

1. మొదటి బొమ్మలో ఏం జరుగుతున్నది?
2. రెండో బొమ్మలో ఏం జరుగుతున్నది?
3. మొదటి బొమ్మలోని వ్యక్తి గౌరవింపబడడానికి కారణం ఏమై ఉండొచ్చు?


**పాఠం ఉద్దేశం**

మనిషి యొక్క ప్రవర్తన మంచిగా ఉండాలి. మాటల్లో చేతల్లో మంచి మార్పు కనబడాలి. అది లేకుండా ఎన్ని రకాల వేషభాషలు మార్చినా హంగూ ఆర్భాటాలకు పోయినా ఏ లాభం ఉండదని తెలియజెప్పడం ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'వచన కవిత' అనే ప్రక్రియకు చెందినది. ఛందోనియమాలు లేకుండా భావలయతో వచనరూపంలో ఉండే రచన వచన కవిత. ప్రస్తుత పాఠ్యభాగం కాళోజి నారాయణరావు రాసిన 'నా గొడవ' అనే కవితా సంకలనం లోనిది.

## కవి పరిచయం



09-10-1914
13-11-2002

కాళోజి నారాయణరావు వరంగల్ అర్బన్ జిల్లా మడికొండకు చెందినవాడు. సామాజిక, రాజకీయ, పౌరహక్కుల ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు. వ్యవహారిక భాషను తన కవితకు జీవంగా మలుచుకున్నాడు. ఈయన రచన వ్యంగ్యంగా, విమర్శనాత్మకంగా ఉంటుంది. అణాకథలు, కాళోజి కథలు, ఖలీల్ జిబ్రాన్ రాసిన 'దిప్రాఫెట్' – అనువాదం జీవన గీతి, నా గొడవ, మొదలైనవి బాగా ప్రాచుర్యం పొందిన రచనలు.

కాళోజి పుట్టిన రోజును 'తెలంగాణ భాషా దినోత్సవం'గా జరుపుకొంటారు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పాఠ్యభాగ సారాంశాన్ని వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను పోల్చుకోండి.
- మీ టీచర్ చదివే పాఠ్యాంశాన్ని శ్రద్ధగా వినండి. బొమ్మలతో తిరిగి పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## I

దేశాలు తిరిగితేనేమి
వేషాలు వేసితేనేమి
రాగాలు మారితేనేమి
వేగాలు పెంచితేనేమి
నా మంచి చెడ్డలు
నన్నంటి యుండంగ


ఏరి ఏరి క్రొత్త
పేరు పెట్టినయంత
పేరు మారునే
గుణము వేరౌట శక్యమే?
నా మంచి చెడ్డలు
నన్నంటి యుండంగ.

## II

మతము మారిననేమి
మఠము మారిననేమి
రంగు మారిననేమి
హంగు మారిననేమి
నా మంచి చెడ్డలు
నన్నంటి యుండంగ

### ఆలోచించండి - చెప్పండి

1. వేషాలు వేయటం అంటే ఏమిటి?
2. పేరు మారినంత మాత్రాన గుణం మారదు. ఎట్లాగో చెప్పండి?
3. 'మంచి చెడ్డలు నన్నంటి యుండడ'మంటే ఏమిటి?
4. 'గుణము వేరౌట శక్యమే?' అంటే నీకేమర్థమయ్యింది?



కూత మారిననేమి
మేత మారిననేమి
రూపు మారిననేమి
దాపు మారిననేమి
నా మంచి చెడ్డలు
నన్నంటి యుండంగ

పీతాంబరము వీడి
పేగు చుడితేనేమి
కొంపగోడు వదలి
కొండెక్కితేనేమి
నా మంచి చెడ్డలు
నన్నంటి యుండంగ

**ఆలోచించండి - చెప్పండి**

1. మతము - మఠము
రంగు - హంగులు
మారటం అంటే ఏమిటి?
2. కూత మారడం అంటే
మీరేమని
అర్థంచేసుకున్నారు?
3. కొండెక్కటమంటే
మీకేమర్థమయ్యింది?

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని ఆలోచించి మాట్లాడడం

**అ) కింది ప్రశ్నలకు జవాబు చెప్పండి.**

1) 'మంచి చెడ్డలు' కవితను రాగయుక్తంగా చదువండి. మంచి అంటే ఏమిటి? చెడు అంటే ఏమిటి? మీరేమనుకుంటున్నారో చెప్పండి.

2) తెలంగాణలో మీకు తెలిసిన గొప్పకవుల గురించి మాట్లాడండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది భావాలు కల పంక్తులను పాఠం నుండి వెతికి రాయండి.**

1) కుటుంబాన్ని వదిలిపెట్టడం.

2) గుణం మారుట సాధ్యమా.

**ఆ) పాఠం ఆధారంగా కిందివి చేయండి.**

1) దేశాలు - వేషాలు వంటి ప్రాస పదాలు రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

**ఇ) కింది గేయ ఖండికను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గనులలోన వనులలోన
ఒళ్ళుమరచి చెమటలోడ్చి
పనిచేసే శ్రామికుడే
ధరణి పూజనీయుండు

శ్రమజీవుల కండరాల
కొండలలో ఉషోదయాలు
జగతి ప్రగతి కాంక్షించే
శ్రామికుడా! కై మోడ్పులు

**– శేషం రామానుజాచార్యులు**

**ప్రశ్నలు :**

1) పై కవితలో కవి ఎవరిని గురించి చెప్పాడు?
2) శ్రామికుడు దేన్ని కాంక్షిస్తాడు?
3) శ్రామికుడు ఎట్లా కష్టపడుతాడు?
4) ధరణి అనే పదానికి అర్థం ఏమిటి?
5) పై కవిత రాసింది ఎవరు?

## II వ్యక్తీకరణ – సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) మనిషిని మార్చేవి ఏవి?
2) మంచి చెడులు తోడుగా ఉండటం అంటే నీకు ఏం అర్థం అయింది?
3) వ్యక్తికి తనపేరుకు ఎటువంటి సంబంధం ఉంటుంది?
4) కాళోజి గారి గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) కాళోజి 'మంచి చెడ్డలు' కవితలోని సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

## సృజనాత్మకత / ప్రశంస

**అ) కింది గేయాన్ని పొడిగించండి.**

ప్రజలందరనుకోవాలి మనం
అదే జనానికి ధనం
ప్రజలందరికుండాలి గుణం
అదే మన దేశానికి బలం

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

## III భాషాంశాలు

### పదజాలం

**అ) సరైన అర్థాన్ని గుర్తించండి.**

1) శక్యం
ఎ) ప్రారంభం బి) శుభం సి) బహుమతి డి) సాధ్యం

2) మతం
ఎ) మూర్ఖులు బి) న్యాయం సి) అభిప్రాయం డి) సన్యాసులు

3) హంగు
ఎ) తెర బి) సౌకర్యం సి) గీత డి) శీలం

4) కూత
ఎ) మాట బి) మార్గం సి) తిండి డి) ఇల్లు

**ఆ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

ఉదా: వ్యాయామం : ఉదయాన్నే నిద్రలేవగానే పిల్లలు వ్యాయామం చేయాలి.

1) క్రొత్త : ______________________
2) చెడ్డ : ______________________
3) గుణము : ______________________
4) వేషాలు : ______________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## వ్యాకరణాంశాలు

**అ) కింది పదాలను విడదీయండి.**

1) పీతాంబరం = ______________ + ______________

2) కొండెక్కి = ______________ + ______________

3) పెంచితేనేమి = ______________ + ______________

4) వేరొాట = ______________ + ______________

**✶ కింది వాటిని పరిశీలించండి.**

అ) నీవు + ఎవరు = నీవెవరు

ఆ) పురుష + ఉత్తమ = పురుషోత్తమ

ఇ) నన్ను + అంటి = నన్నంటి

పై ఉదాహరణల్లో రెండేసి పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడటం గమనించారు కదా! ఇట్లా రాయడాన్ని **'కలిపి రాయడం'** అంటారు. దీనికే **'సంధి'** అని పేరు.

**ఆ) కింది పదాలను కలిపి రాయండి.**

1) అది + ఏమిటి = ______________

2) నాయన + అమ్మ = ______________

3) ఏమి + ఇచ్చావు = ______________

4) వాళ్ళు + అంత = ______________



### భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని



- నీతిని బోధించే కొన్ని గేయాలను లేదా పద్యాలను సేకరించి, నివేదిక రాయండి.

**సూక్తి**

ఇతరులవల్ల మనకు ఏ విషయంలో బాధ కలుగుతుందో, ఆ పనులను మనం ఇతరులపట్ల చేయకపోవడమే ఉత్తమమైన ధర్మం.

– మహాభారతం



SCERT TELANGANA



# చదువండి - తెలుసుకొండి

## షోయబుల్లాఖాన్

షోయబుల్లాఖాన్ 1920 అక్టోబరు 12వ తేదిన జన్మించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడై, పత్రికా రచయితగా తన జీవితాన్ని ఆరంభించాడు. మొట్టమొదట 'తేజ్' అనే వారపత్రిక కార్యాలయంలో చేరాడు. 'తేజ్'లో తనదైన పద్ధతిలో ఘాటైన వ్యాసాలు రాసేవాడు. అన్యాయాలను, అక్రమాలను నిశితంగా విమర్శించేవాడు. ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకుగాను తేజ్ పత్రికను ప్రభుత్వం నిషేధించింది.

ఆ రోజులలో సుప్రసిద్ధ జాతీయ నాయకుడు శ్రీమందుముల నరసింగరావు గారు 'రయ్యత్' అనే ఉర్దూ పత్రిక నడుపుతూ ఉండేవాడు. షోయబ్ 'రయ్యత్'లో చేరాడు.

తరువాత అప్పటి సంస్థాన కాంగ్రెసు అగ్రనాయకుడు, ప్రసిద్ధ న్యాయవాది అయిన బూర్గుల రామకృష్ణారావు 'ఇమ్రోజ్' పత్రికా స్థాపనలో షోయబ్‌కు అండగా నిలిబడ్డాడు. ఆ పత్రిక కార్యాలయం కాచిగూడాలో బూర్గుల వారి ఇంటికి చాలా సమీపంలోనే ఉండేది. షోయబ్ తన పత్రిక ఇమ్రోజ్‌లో ఆనాడు కొందరు చేస్తున్న దౌర్జన్యాలను పత్రికా ముఖాన అత్యంత సాహసంతో బట్టబయలు చేసేవాడు. వారి ఉపన్యాసాలను, విధానాలను, ప్రగల్భాలను ఎప్పటికప్పుడు యుక్తియుక్తంగా ఖండిస్తూ ఉండేవాడు. కొద్దిరోజులలోనే వారందరికీ ఈ పత్రిక కంటక ప్రాయమయింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం కాలేదు. సంస్థాన ప్రజల అభీష్టాన్ని అనుసరించి హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో వెంటనే విలీనం కావాలని అట్లా విలీనం కానట్లయితే అది ఆత్మహత్యతో సమానమే అవుతుందని షోయబ్ నిజాం ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

బహిరంగ సభలలో, పత్రికావిలేఖరుల సమావేశాలలో ప్రభుత్వంలోని వారు షోయబుల్లాఖాన్ మీద, ఆయన పత్రిక మీద ఆగ్రహావేశాలను ప్రదర్శించిన సంఘటనలున్నాయి. అంతేకాదు "హైదరాబాదు సంస్థాన పరిపాలకుడైన మీర్ ఉస్మానలీఖాన్ అనే ఆలా-హజరత్‌ను, ఆయనకు అండగా ఉన్న సంస్థను విమర్శించేవారు దేశ ద్రోహులు. అటువంటివారు నడిపే పత్రికలను సర్వనాశనం చేస్తా"మని హెచ్చరించారు.

ఒక రోజున షోయబుల్లాఖాన్‌కు ఆకాశరామన్న ఉత్తరం ఒకటి వచ్చింది. అందులో ఆయన మహమ్మదీయుడై ఉండి కూడా హిందువులను బలపరుస్తుండటం విచారకరమని, గాంధీజీ హిందువు కాబట్టి గాంధీజీని పొగడుతూ రాయకూడదని, ఇక ముందు ఆ విధంగా రాసినట్లయితే తగిన శిక్ష అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.

షోయబ్ "నేను గాంధీజీ అడుగుజాడల్లో నడిచే అహింసావాదిని. ఒకవేళ ఈ దేశం కోసం, న్యాయం, సత్యం కోసం నా ప్రాణాలు ఇవ్వవలసి వచ్చినా అందుకు ఎంతో గర్విస్తాను" అని అన్నాడట.


1948వ సంవత్సరం ఆగస్టు 21వ తేదినాడు రాత్రి 12 గంటలకు ఇమ్రోజ్ కార్యాలయం నుంచి షోయబుల్లాఖాన్ తన ఇంటికి వెళుతున్నప్పుడు దుండగులు దారిలో ఆయన మీద తుపాకీ, కత్తులతో దాడిచేసి కిరాతకంగా చంపారు.

SCERT TELANGANA

# 8. గరీబోణ్ణి

– ఎం.బి. సీతారామారావు

కింది బొమ్మను చూడండి



**ప్రశ్నలు**

*1. పై బొమ్మలో ఎవరెవరున్నారు?*

*2. బొమ్మలోని సన్నివేశం ద్వారా ఏం గ్రహించారు?*

*3. ఇద్దరు వ్యక్తులు ఎందుకు వంగి నిల్చున్నారు?*

*4. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?*

**పాఠం ఉద్దేశం**

*1939లోని ఆనాటి సామాజిక పరిస్థితులను, పేదల జీవితాన్ని అర్థం చేసుకోవడం, పేదలపట్ల సహానుభూతితో వ్యవహరించడం, వారిని సమానత్వపు భావనతో ఆదరించాలని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.*

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'స్వగతం' అనే ప్రక్రియకు చెందినది. స్వగతం అంటే తన గురించి తాను చెప్పుకోవడం. దీనిని ఇంగ్లీషులో స్కెచ్ అంటారు. ప్రస్తుత పాఠం 1939లో ఎం.బి.సీతారామారావు రాసినది. ఇది 'తెలుగుతల్లి' సంచికలో ప్రచురితమైంది. ఈయన నల్గొండ జిల్లాకు చెందినవాడు కావచ్చునని ఒక అభిప్రాయం.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే కథా సారాంశాన్ని వినండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను కథతో పోల్చుకొండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

### I

నీకెన్నేండ్లని దొరలడిగితే నాకేమి సెప్పస్తది. మా అయ్య నడిగినా తెలుస్తదో తెలవదో? మీరింతగా అడుగుతుంటే బుగులేస్తది ఎన్నేండ్లు సెపితే ఏమి తప్పోనవి. బాబూ దొరల పాదాల కాడ బతికేటోణ్ణి ఏమన్నా ఎక్కువ తక్కువలుంటే ఛమించాలె గొప్పోండ్లు.

కూసింత బుద్ధి తెలిసినప్పటి సంది మా దొరోరింటికి పోతుండేటోడ్ని. ఆరింటిని మావోళ్ళంతా ఒంటి తంబం మిద్దె అనేవోండ్లు. ఒక దినం మా సిన మామతో ఈ మాటే అంటే మా దొరయ్యలంతా నవ్వబట్టింద్రు. మా దొరయ్యలంతా మిద్దె మీదకెక్కి పతంగు లెగరేస్తుంటే నాకు మా ఆశ్చర్యం అయ్యేది, ఎంతో ఇచ్చిత్రంగా ఉండేది. మీది నుంచి కిందికిసూస్తే కండ్లుచక్కర్లు రావా అనుకునేవోడ్ని. ఎప్పుడైనా మా అమ్మ ఏదైనా గడిలోకి కొంచబొమ్మంటే గుట్టెక్కినట్టుండేది నాకు. మిద్దె తంతెలు సూస్తేనే నాయెద పైకెల్లిపోతున్నట్టుండేది. ఈలు దొరికినప్పుడల్లా గడీలోకి మామంచిగా పోయ్యేవోడ్ని. మా అయ్యమటుకు పిల్లోలెవొంగి దూరానికెల్లి దొర్లకు సలాంలు సేసుకుంటూ పోయ్యేవోడు. పెద్దోడైనా యింతబుగులెందుకని అనుకొనేవాడ్ని.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

నాకు సిన్నతనంలోనే అమ్మోరైంది. అప్పుడే ఈ యెడం కన్నులొట్టపోయింది. మా అయ్య దొర్ల కచ్చడాలతో పోయిండు. మా అవ్వ ఒక్కతే ఉన్నది. నేను ఊరికెనే నొప్పితో ఏడుస్తుండేవొడ్ని. ఇంట్లో కూటికి నూకలైనా లేవు. మా గుడిసెకు ఊళ్లో వోండ్లు ఎవరూ వచ్చేవోండ్లు కాదు. మా అవ్వను యాడికి రానిచ్చే వాండ్లు కారు. ఆ దినాలు మా అవ్వ ఎట్ల యెల్లించిందో ఆ యీశ్వరుడికే యెరికె. నేనైతే కంటెంబడివూరికే నీళ్లు కార్సేవోడ్ని.

మా దొరయ్యలలో పెద్దాయిన కేశవరాయు. సిన్నప్పట్నుంచి ఆరికి నామీద కాసింత అనుగ్రహం. దొరోరి తోటలో నించి మక్కకంకులెప్పుడైనా దొంగతనం సేసి తెచ్చుకుంటే అందరు దొర్లాలే అన్నీ ఆరే తీసుకోకుండా నాక్కూడా ఇచ్చేవోడు. ఒక తేప ఆయన నన్ను కూడ బంగ్లామీదికి తోలుకపోతానని సెప్పిండు. నాకాపూటంతా ఎంతో సంబరంగా ఉండింది. ఎప్పుడు బంగ్లా ఎక్కుతానా అని తొందర పడ్తుంటిని. కొత్త సంబరంలో ఆదినం సేయాల్సిన పని మరిసేపోయిన. అవ్వ యేమైనా సెపితే యినిపించుకోలే. బారెడు పొద్దుందనగా మా దొరయ్యతో సల్లగా బంగ్లామెట్లు ఎక్కుతావుంటే సగం దూరం ఎక్కేసరికి మా దొరయ్య సిన్నాయన పైకెల్లి తంతెలు దిగి వస్తూ కనిపించిండు. ఆయన్ను సూసేతాల్లకే నాకు పై పానం పైనపోయింది. అయినా దొరయ్య యెంటున్నడు గద అని ధైర్యం సేసి ఒక పక్కకు ముదురుకోని నిలబడ్డా. నా దెగ్గరికి వొచ్చేటప్పటికే ఆయన దొరయ్యవేపు సూసి 'ఈడేడికి' అన్నాడు.



SCERT TELANGANA

దాంతో నాకు బుగులెత్తింది. మా దొరయ్య సిన్నాయన "నీ తాతముల్లె ఏం దాసి పెట్టుకున్నావ్" అని సెవులు పట్టుకున్నాడు. సూట్టానికి పనికొచ్చేది ఒక కన్నే కాని నీళ్లు రెండు కండ్ల నుండి కార్నయి. బగమంతుడు సిన్నాయ్నలను ఆ మోస్తరు ఎందుకు పుట్టిస్తడో అనుకున్న. ఆరన్న మాట నాకిప్పటికి బాగా యాదికున్నది. నా తాత దగ్గెరా ముల్లెలేదు. నా అయ్య దగ్గరా ముల్లె లేదు. ఇంతెందుకు, నేనిన్నాళ్లు ఈ వూళ్లో పనిచేసినా తిండికి ఎల్లటమే మా యిదిగా వుంటే ముల్లె దాచటం కూడనా నా బతుక్కు రోజుల్లా ఎట్టి కష్టం చేస్తే నాల్గు పైసలు దొరుకుతాయి ఎప్పటికో.

**ఆలోచించండి - చెప్పండి**

1. దొర ఇంట్లో పేదవానికి ఏ అంశాలు వింతగా తోచాయి?
2. పేదవాడికి భూస్వామి ఇంట్లో ఎదురైన అనుభవాలు ఏమిటి?
3. "ముల్లెదాచడం కూడానా? నా బతుక్కు" అని పేదవాడు ఎందుకు అని ఉంటాడు?

## II

ఒకదినం మా అయ్యకొళ్లు సుస్తీగా ఉంటే మనుసులెవరు దొరకక మా వొంతుకు నేను కచ్చడం దొప్పాల్సొచ్చింది. బుక్కెడు మెతుకులైనా కడుపునిండా తిన్లేదు. దొరోరి జల్దీలో కచ్చడం దొరోరే తోలుకొన్నరు. కచ్చడానికి ముందు నన్నురకమన్నరు. రైలెక్కేటప్పుడు నాకు హుకుం ఇచ్చినరు గదా : ఎడ్లను మంచిగ మేపి బారెడు పొద్దుండగ కచ్చడం యింటికి తోలుకపో బిడ్డా అని. నోరు లేని జీవాలే నాకంటే ఎక్కువ పున్నెం సేస్క పుట్టినాయి. ఊరిముందు బాట శానా యెత్తులొంపులుంది. పెయి సత్తువలేక జ(్రసల్లగాలికి నిదరొచ్చినట్టయింది. ఊరి దగ్గరకు వస్తినని అశరద్ద కూడా అయింది. కునుకు పట్టేటప్పటికి ఆ మబ్బులో బండిబోల్తా కొట్టింది. నా యెడమ సేతికి మాంచిదెబ్బ తగిలింది. ఆ దెబ్బకు బండినొగలిర్గింది. సిన్నదొరోరు బండి సూడగానే అగ్గిరాముడైండు. సెట్టుకు కట్టి వొల్లు తెలియకుండా ఆకూస్త తప్పుకు ఆద్నా కావలోడితోటి సెక్కరొచ్చేటట్టు కొట్టించిండు. అంత దెబ్బ తగిల్నా ఎవ్వరు లెక్క సెయ్యరాయె. అయినా నేను సేసిందంత పెద్ద తప్పా? ఇసువంటి అన్నాలం యిశారించేవోరు యెవరూలేరు. తప్పు జ(్రంతదే. ఈ దున్యాలో ఆదుకునే వోరే లేరాయె. మా అవ్వకూడా ఏడ్వటానికైనా అప్పుడు నేదు. నన్ను కొడ్తా వుంటే నౌకర్లంతా యిదిగా సూసిన్రు. కాని వొక్కడికి దొరోరితో మాట్లాడే దానికి గుండెలేదాయె. ఏమిసేస్తరు సూట్టం తప్ప. మూలుక్కుంటూ యింటికి పొయ్యేటాల్లకు మా అయ్యచూచి, 'అర్ధ పానం దొర్లపాలు' అని గొనుక్కున్నడు. మావోల్లంతా బావురుమన్నరు. కాని నన్ను సావకొట్టిన దొరకి యెదురుబడి ఒక్క మాట అన్లేదు. మనుసులంటే దొర్లకు జీవంలేని వస్తువని నాకప్పుడెరికైంది.

కేశవరాయ్డు దొర సదువుకోసం పట్నం వచ్చిండు. ఆయనెంట నన్ను పంపిన్రు. ఆయనకు నేను నౌకరోడ్ని. ఏది తక్కువైనా నాకే శిచ్చ. అయ్య గారు! మావి కట్టపు బతుకులు. కేశవరాయ్డు దొరా నేను ఒకసారే పుట్టినమని మా అవ్వ అన్నట్టు నాకు గేపకం. మా దొరపొద్దుగాల సైకిలు మీదెక్కి సదువబోతడు. అంబటాలకు నేను అన్నం పట్టుకుపోతా. కోసెడు రాను కోసెడు పోను నాకు. అన్నం కూరలు బాగలేకపోతే తిట్లు సీవాట్లు కడుపునిండా నాకే వస్తవి, వంటాయన యెదుటుండడు కాబట్టి.

మీరిప్పుడు నాకు మీతాన కొలువిస్తమంటున్నరు. ఈ సంగతి మాదొరోరికి తెలుస్తే నాకిన్నన్ని దెబ్బలు లేవు. మా అయ్య దొర్లకాడ అప్పుసేసిండు. ఆ బాకీ యేసెడ్డ గడియన సేసిండో గాని యెప్పుడూ పైసలు కాదు. నేను పుట్టిన గడియ


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20
SCERT TELANGANA

సందీ దొరోరికి శాకిరిసేస్తున్నాం. వొక నాటికి ఆ బాకీ తీరదు. అది తీరిందాకా నేను మా దొరోరి తాన కొలువుసెయ్యాలె. దొరా! నాకెన్నెండ్లేత్తె యేమాయె. ఆ సంగతి యెప్పుడు అనుకోను. పొద్దుట్నుంచి పొద్దుకూకెటాల్లదాకా మా దొరోరికి కొలువు సయ్యటం నా వొంతు. ఎల్లొస్తా బాబయ్యా! మా కేశవరాయ్డు దొర వచ్చే యేల్లయింది. పనుంటది మల్లెప్పుడైనా వొస్తా గులాపోణ్ణి, ఈ సంగతి మా దొరకు సెప్పకండ్రి. తెలుస్తే నా వొల్లు పగుల్తాది, మీకాల్మొక్తా, గరీబోణ్ణి.

**ఆలోచించండి - చెప్పండి**

1. పేదవాడు భూస్వామి ఇంట్లో చేస్తున్న వెట్టిపనులు ఏమిటి?
2. పేదల బతుకులను అప్పులు / బాకీలు వంటివి ఎట్లా కొల్లగొడుతున్నాయి?

# ఇవి చేయండి

## I అవగాహన - ప్రతిస్పందన

### విని, ఆలోచించి మాట్లాడడం

అ) ఈ పాఠంలోని పేదల బతుకులు గురించి తెలుసుకున్నారు కదా! నేడు కూడా ఇట్లాంటి పరిస్థితులు ఉన్నాయా? చర్చించండి.

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పేదవాడు తన గురించి, తన తల్లిదండ్రులను గురించి చెప్పిన విషయాలు ఏ పేరాలో ఉన్నది. ఆ పేరా చదువండి. ఆ పేరాను చూసి రాయండి.**

**ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

మదునయ్య చేపల వ్యాపారి. పాలేరు రిజర్వాయరులో చేపలు పట్టి అమ్ముతాడు. పెద్ద పెద్ద వలలను నీటిలో వేసి చేపలను పడుతాడు. ఇందుకోసం అతనికో పనిమనిషి కావాలని ఆలోచించి ఒరిస్సా రాష్ట్రంలోని బరంపూర్‌కు వెళ్ళాడు. ఆరోతరగతి చదివే గంగయ్య అనే బాలుడి తల్లిదండ్రులతోటి మాట్లాడాడు. పదివేలకు అతడిని పనికి కుదుర్చుకున్నాడు. గంగయ్యను తనవెంట తీసుకొని పాలేరుకు వచ్చాడు. మదునయ్య చెప్పినట్లు విని గంగయ్య రోజూ నీటి ఒడ్డున కూర్చొని చేపలకోసం నీటిలో వేసిన వలను చూస్తూ ఉండేవాడు. ఒక్కోసారి రాత్రికూడా అక్కడే పండుకునేవాడు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు మదునయ్యను శిక్షించారు. గంగయ్యను బడిలో చేర్పించి అతని తల్లిదండ్రులకు తెలియజేశారు.

1) మదునయ్య ఎవరు? ఏం చేసేవాడు?

2) గంగయ్య ఎవరు? పాలేరుగా ఎందుకు వచ్చాడు?

SCERT TELANGANA

3) గంగయ్య పనిలో చేరడంవల్ల ఏమేం కోల్పోయాడు?

4) బాలల హక్కులలో గంగయ్య ఏ హక్కులకు దూరమయ్యాడు?

5) మదునయ్యను ఎందుకు శిక్షించారు? ఇట్లా చేయడం సరైందేనా?

6) గంగయ్య తల్లిదండ్రులు చేసిన పని సరైందేనా? ఎందుకు?

## II వ్యక్తీకరణ - సృజనాత్మకత

### స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) "సూట్టానికి పనికివచ్చేది ఒక కన్నేగాని నీరు రెండు కళ్ళ నుండి కార్నాయి". ఈ మాటలను పేదవాడు ఏ సందర్భంలో, ఎందుకు అన్నాడు?

2) "బతుకంతా రెక్కలమ్ముకొని బతకాల్సినోళ్ళు ఏడిస్తే ఎట్లా" అనే మాటల ద్వారా పేదవాళ్ళ గురించి మీకేమి అర్థమైంది?

3) "మనుషులంటే దొరలకు జీవంలేని వస్తువు" అనడంలోని ఉద్దేశం ఏమిటి?

4) భూస్వాముల కొడుకు, పేదవాడికి మధ్యగల తేడాలు ఏమిటి?

**ఆ) కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) పాఠం ఆధారంగా ఆనాటి కాలంలోని పేదవారి జీవితం గురించి సొంతమాటల్లో రాయండి.

2) పాఠం ఆధారంగా ఆనాటి కాలంలో ప్రజల జీవన విధానం, వెట్టి గురించి మీరేమి తెలుసుకున్నారో రాయండి.

### సృజనాత్మకత / ప్రశంస

1) ఈ పాఠాన్ని 'ఏకపాత్రాభినయం' ద్వారా ప్రదర్శించండి.

( లేదా )

పేదవారి స్వగతం తెలుసుకున్నారు కదా? అట్లాగే రిక్షా కార్మికుడు / ఆటో డ్రైవరు / మెకానిక్ / ఇంటి పనిమనిషి / బాలకార్మికుడు... ఇలా ఎవరి గురించి అయినా స్వగతాన్ని రాయండి. చదివి వినిపించండి.

SCERT TELANGANA

## III భాషాంశాలు

### పదజాలం

అ) కింది పదాలకు సమానార్థక పదాలను తెలుసుకొని రాయండి.

1) బుగులు = ________________ ________________

2) కూసెంత = ________________ ________________

3) కొంచబోవు = ________________ ________________

4) కచ్చడం = ________________ ________________

5) అంబటేల = ________________ ________________

6) తంతెలు = ________________ ________________

ఆ) కింది పదాలను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1) సెపితే | ( ) | అ) | పుణ్యం |
| 2) ఛమించాలి | ( ) | ఆ) | విచిత్రం |
| 3) తంబం | ( ) | ఇ) | చెబితే |
| 4) ఇచ్చిత్రం | ( ) | ఈ) | క్షమించాలి |
| 5) పున్నెం | ( ) | ఉ) | అశ్రద్ధ |
| 6) అశరద్ద | ( ) | ఊ) | స్తంభం |

### వ్యాకరణాంశాలు

అ) కింది వాక్యాలలో విశేషణ పదాలు గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1) హీనా బాగా చదువుతుంది.

2) కపిల్‌దేవ్ వేగంగా బౌలింగ్ చేసేవాడు.

3) శ్రీనివాస్ చేతిరాత అందంగా ఉంటుంది.

4) జహీర్ ఇతరులకు సహాయం చేసే మంచి వ్యక్తి.

5) నేరెళ్ళ వేణుమాధవ్ ఒక గొప్ప మిమిక్రీ కళాకారుడు.



SCERT TELANGANA

**అ) కింది వాటిని సరైన కాలాలతో జతపర్చండి.**

| | |
|---|---|
| 1) హీనా రేపు కరీంనగర్‌కు వెళ్తుంది | ఎ) భూతకాలం |
| 2) రజని సొంతంగా కథను రాసింది. | బి) భవిష్యత్తు కాలం |
| 3) అనిత పాట పాడుతున్నది | సి) వర్తమాన కాలం |

**ఇ) కింద ఇచ్చిన వాక్యాలను చదువండి. వాటిలోగల సమాపక, అసమాపక క్రియలను పట్టికలో రాయండి.**

1) భాను అన్నం తిని, పాఠశాలకు వెళ్ళాడు.

2) సోము పుస్తకం చదివి, నిద్రపోయాడు.

3) రహీం, రాజు మార్కెటుకు వెళ్ళి, కూరగాయలు కొని, ఇంటికి వచ్చారు.

4) సుందరం మామిడి చెట్టు ఎక్కి, కాయలు కోశాడు.

| సమాపక క్రియలు | అసమాపక క్రియలు |
|---|---|
| | |

**ఈ) కింది పదాలను విడదీసి రాయండి.**

1) అంటారెందుకు = ________ + ________

2) ఆడపిల్లలంటే = ________ + ________

3) నోరూరుతుంది = ________ + ________

4) దేవాలయం = ________ + ________

5) దేవేంద్రుడు = ________ + ________

**ఉ) కింది పదాలను కలిపి రాయండి.**

1) చెప్పిన + అట్లు = ________

2) ఉన్నది + ఉన్నట్లు = ________

3) అతడు + అన్నాడు = ________

4) గాన + అమృతం = ________

5) రాజ + ఇంద్రుడు = ________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- మీ తరగతిలోని విద్యార్థులలో ముగ్గురు లేదా నలుగురు కలిసి ఒక జట్టుగా ఏర్పడండి.
- ఒక్కొక్క జట్టు ఒక్కొక్క పాఠాన్ని ఎంచుకొని వాటిల్లో నుండి కనీసం 20 పదాలు గుర్తించండి.
- గుర్తించిన పదాలకు తెలుగు నిఘంటువు సాయంతో అర్థాలు రాయండి.
- అట్లాగే వాటికి మీ మాతృభాషలో కూడా అర్థాలు రాయండి.
- వాటిని తరగతిలో ప్రదర్శించి, బాల నిఘంటువు రూపొందించండి.

ఉదా : వృక్షము = చెట్టు - ఝాడ్ (ఉర్దూ) - ట్రీ (ఆంగ్లం)

**సూక్తి**

పరమత సహనం - ప్రగతికి సోపానం

## చదువండి - తెలుసుకోండి

### బండి రాజన్ బాబు



బండి రాజన్ బాబు జగిత్యాల జిల్లా కోరుట్లలో 1938 ఫిబ్రవరి 9న జన్మించాడు.

ప్రారంభంలో JNTU Fine Arts కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసిన రాజన్ బాబు ఆ తదుపరి ఔత్సాహిక ఫోటోగ్రాఫర్‌లకు శిక్షణ ఇవ్వాలన్న లక్ష్యంతో 'రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ' సంస్థను స్థాపించాడు.

ఫోటోగ్రఫీలో ఈయన ఉత్తమ ప్రదర్శనకు మొదటి అంతర్జాతీయ అవార్డు బెల్జియం నుండి పొందారు. అది మొదలు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను, బహుమతులను పొందారు.

1983లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోటోగ్రఫీ అకాడెమీ గౌరవ సభ్యులుగా ఉన్నారు. ICRISATలో సైంటిఫిక్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేశాడు.

ఫోటోగ్రఫీలో ప్రపంచంలోనే అత్యుత్తమమైన లండన్‌లోని 'బ్రిటిష్ రాయల్ ఫోటోగ్రఫిక్ సొసైటీ' ఫెలోషిప్ 1987లో పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ గౌరవం పొందిన ఏకైక వ్యక్తి రాజన్‌బాబు.

దేశంలోనే పేరెన్నికగన్న ఫోటోగ్రాఫర్‌లలో ఒకరైన బండి రాజన్ బాబు 2011 ఆగస్ట్ 25న తుది శ్వాస విడిచాడు.



SCERT TELANGANA

## చదువండి - ఆనందించండి

### పారిపోయిన గిన్నెలు

విజయనగర రాజ్యంలో వరహాలయ్య అనే వ్యాపారి ఉండేవాడు. ప్రజలు తమ అవసరాలకోసం అతని దగ్గర అప్పు తీసుకునేవారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడంలో కాస్త ఆలస్యమైతే బలవంతంగా ఎక్కువ డబ్బులు వసూలు చేసేవాడు. మరో ఆధారం లేక ఇబ్బంది కలిగినప్పటికీ ప్రజలు అతన్నే ఆశ్రయించేవారు. ఈ విషయం రాయలవారి ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణుడికి తెలిసింది. ఎలాగైనా వరహాలయ్యకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళి "మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది. అన్నం వండడానికి ఒక పెద్ద గిన్నె కావాలి" అని అడిగాడు. అందుకు వరహాలయ్య "రెండు బంగారు నాణేలు ఇస్తేనే అరువుగా గిన్నె ఇస్తాను" అన్నాడు. రామకృష్ణుడు సరేనని ముందుగానే రెండు బంగారు నాణేలు చెల్లించి గిన్నెను తీసుకువెళ్ళాడు.

రెండు రోజుల తరువాత రామకృష్ణుడు తాను తీసుకువెళ్ళిన గిన్నెతో పాటు మరో గిన్నెను కూడా వరహాలయ్యకు ఇచ్చాడు. "నువ్వు ఇచ్చిన గిన్నెకు నిన్న రాత్రి ఈ గిన్నె పుట్టింది" అని చెప్పాడు. 'రామకృష్ణుడు ఇంత అమాయకుడా?' అని వరహాలయ్య సంబరపడిపోయాడు. అతనెటువంటి వాడయితేనేం నాకు మాత్రం భలే లాభం అనుకున్నాడు.

వారం రోజుల తర్వాత రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళాడు. "రేపు మా అమ్మగారి పేరుమీద అన్నదానం చేయాలనుకుంటున్నాను. నాకు కొన్ని గిన్నెలు కావాలి. ఇదివరకటిలాగే అద్దె చెల్లిస్తాను" అన్నాడు.

అందుకు వరహాలయ్య, "కొన్ని కాదు, నా దగ్గర ఉన్న అన్ని గిన్నెలూ ఇస్తాను" అన్నాడు సంతోషంగా. ఇంట్లో ఉన్న గిన్నెలన్నీ బండిమీద వేసి రామకృష్ణుడి ఇంటికి పంపించాడు. ఈసారి తనకు ఎంత లాభం కలుగుతుందో అని ఆశగా ఎదురు చూడసాగాడు వరహాలయ్య.

పది రోజులు గడిచిపోయాయి. రామకృష్ణుడు గిన్నెలు తిరిగి ఇవ్వలేదు. చివరకు వరహాలయ్యే అతని ఇంటికి వెళ్ళి గిన్నెలను గురించి అడిగాడు. అప్పుడు రామకృష్ణుడు "నువ్వు ఇచ్చిన గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి" అని చెప్పాడు. "గిన్నెలు పారిపోవడం ఏమిటి? అంతా మోసం!" అంటూ అరిచాడు వరహాలయ్య. నేరుగా రాజుగారి దగ్గరికి వెళ్ళి రామకృష్ణుడిమీద ఫిర్యాదు చేశాడు.

రాజుగారు రామకృష్ణుణ్ణి పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరహాలయ్య గురించి కూడా వివరాలు సేకరించారు.

వరహాలయ్యతో "నీ గిన్నెకు మరో గిన్నె పుట్టడం నిజమయినప్పుడు గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా!" అన్నాడు రాజు.

వరహాలయ్య సిగ్గుతో తల దించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటినుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# పదవిజ్ఞానం

## అర్థాలు

**అ**

అజ్ఞాతవాసం = ఇతరులు గుర్తించకుండా నివసించడం
అంబటాల = అంబలి తాగే వేళ (మధ్యాహ్నం 2 నుండి 3 మధ్య)
అంజలి = దోసిలి
అగ్రగణ్యులు = మొదట పేర్కొనదగినవారు
అనురాగం = ప్రేమ
అనువు = అనుకూలం
అప్పటిసంది = అప్పటి నుండి
అమ్మోరు = ఒకరకమైన అంటువ్యాధి
అభినందించుట = మెచ్చుకొనుట
అభివాదం = నమస్కారం
అర్ధాంగి = భార్య, ఇల్లాలు
అవని = భూమి

**ఆ**

ఆయత్తం = సిద్ధం
ఆర్తనాదం = భయంతో వేసే కేక
ఆలకించు = విను
ఆహ్వానించు = పిలుచు

**ఇ**

ఇరవుగ = స్థిరంగ

**ఈ**

ఈర్ష్య = ఓర్వలేనితనం

**ఉ**

ఉద్భవించు = పుట్టు
ఉర్వీనాథుడు = రాజు

**ఊ**

ఊహ = యోచన, భావన

**ఏ**

ఏలుబడి = పాలన

**ఒ**

ఒకతేప = ఒకసారి

**క**

కచ్చడం = ఎడ్లబండి
కూసింత = కొద్దిగ
కొంచెబోవడం = తీసుకొనిపోవడం
కోసు = సుమారు రెండు మైళ్ళు
కృతజ్ఞత = ఇతరులు చేసిన మేలును మరచిపోకపోవడం
కళ్ళెం = గుఱ్ఱం నోటికి తగిలించునది

**గ**

గడి = దొరల ఇల్లు
గారాబం = వాత్సల్యం
గుమాస్తా = కింది ఉద్యోగి (క్లర్క్)

**ఘ**

ఘనం = గొప్ప

**జ**

జరంత = కొద్దిగ
జలదరించు = గగుర్పొడుచు



SCERT TELANGANA

## త

తగాదా = తగవు, పోట్లాట
తంతెలు = మెట్లు
తంబం = స్తంభం
తస్కరుడు = దొంగ
తెఱగు = విధం

## ద

దండన = శిక్ష
దారుణం = భయంకరం
దీపించు = ప్రకాశించు
దీక్ష = పట్టుదల
దుర్మతులు = చెడు ఆలోచన గలవారు
దృశ్యం = చూడదగింది
ద్వేషం = శత్రుత్వం, పగ
ధరణి = భూమి
ధైర్నం = ధైర్యం

## న

నయనంబులు = కళ్లు
నిఘంటువు = పదకోశం
నిస్పృహ = ఆశలేనిస్థితి
నిర్మలము = మురికిలేనిది
నిష్ణాతులు = ఆరితేరినవారు, నిపుణులు

## ప

పరంపర = క్రమంగా, వరుస
పరిమళం = సువాసన
పాదాలకడ = కాళ్ళదగ్గర
పానం = ప్రాణం
పారితోషకం = పనిచేసిన వానికి సంతోషంగా ఇచ్చే బహుమతి
పిపాస = దప్పిక
పూను = ధరించు
ప్రవీణులు = నిపుణులు
ప్రశంస = మెచ్చుకొనుట
ప్రాంతం = సమీపం, తీరం
ప్రీతి = సంతోషం
పెకిలించు = పెళ్ళగించు
పెయి = శరీరం
పొగడుట = స్తుతించు

## ఫ

ఫలం = ప్రయోజనం
ఫైసలా = తీర్పు

## బ

బండిదొప్పుడు = బండినడుపుడు
బధిర = చెవిటి
బీజం = విత్తనం
బుగులు = భయం
బుడత = చిన్నవాడు
బుధులు = విద్వాంసులు, పండితులు
భేదం = తేడా
బోధ = తెలివి, జ్ఞానం

## మ

మనోరథం = కోరిక
మార్గం = దారి
మిథ్య = అసత్యం, భ్రాంతి
మేత = పశువుల ఆహారం
మొర = విన్నపం
మఠం = సన్యాసులు నివసించు స్థలం
మతం = అభిప్రాయం

## య

యశం = కీర్తి

## ర

రక్ష = రక్షణం, జాగ్రత్త
రూపు = ఆకృతి, చక్కదనం

## ల



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

లక్ష్యం = గురి

### వ

వాఙ్మయం = వాక్కుతో నిండినది (భాష)

వాటిల్లు = కలుగు

వానరులు = కోతులు

వికసించు = విచ్చుకొను

వాలకం = వేషం

విజ్ఞానం = విశేషజ్ఞానం

విఫలం = ఫలితం లేకుండా పోవడం

విద్వాంసుడు = (పండితుడు) చదువరి, ఎఱుకగలవాడు

విపత్తు = ఆపద, కష్టం

విమర్శ = విచారించుట

విశిష్టత = శ్రేష్ఠమైనది

వెట్టిచాకిరి = జీతం లేని పని

### శ

శక్యం = సాధ్యం

శబ్దజాలం = పదాల సమూహం

శరణం = రక్షణం

శాశ్వతం = ఎప్పటికీ నిలిచి ఉండేది

శైలి = విధానం

### స

సంకల్పం = ఆలోచన

సజీవం = జీవించి ఉన్నది

సంస్థానాధీశుడు = రాజు

సకలం = అన్నీ

సన్నిహితం = సమీపం

సఫలం = ఫలితంతో కూడినది

సమర్థులు = నేర్పరులు

సమ్మిళితం = మంచి కలయిక

స్పర్శ = తాకడం ద్వారా పొందే అనుభూతి

సహకారం = పరస్పర తోడ్పాటు

స్వాధీనం = మన అధీనంలో ఉండడం

సీమ = ప్రదేశం

సులభం = సుఖముగా లభించునది

సుస్తీ = అనారోగ్యం

సుస్థిరం = స్థిరమైనది

### హ

హంగు = సౌకర్యం

హర్షించడం = సంతోషించడం

హితం = మేలు

హుకుం = ఆజ్ఞ

హెచ్చు = ఎక్కువ, అధికం

## పర్యాయపదాలు

అనురాగం - ప్రేమ, కూర్మి, అనురక్తి

అనువు - ఉపాయం, విధం, అవకాశం

అభివాదం - నమస్కారం, వందనం

అవని - భూమి, నేల, ధరణి

ఆశ - కోరిక, వాంఛ

ఉత్సాహము - సంతోషం, ఆనందం

ఉద్భవించు - పుట్టు, జన్మించు

ఊయల - ఉయ్యాల, తొట్లె, డోలిక

కన్ను - అక్షి, నేత్రం

కొత్త - నవీనం, నూతన

కొడుకు - పుత్రుడు, కుమారుడు

గాలి - వాయువు, పవనం

గౌరవం - మర్యాద, గొప్పతనం, గురుత్వం

తండ్రి - నాయన, జనకుడు, నాన్న

SCERT TELANGANA

| | | | | | |
|---|---|---|---|---|---|
| తంతెలు | – | మెట్లు, సోపానములు | మార్గం | – | దారి, తోవ |
| తస్కరుడు | – | దొంగ, చోరుడు | యశం | – | కీర్తి, యశస్సు |
| తెరగు | – | విధం, క్రమం | రత్నం | – | మణి, శ్రేష్ఠమైనది |
| దృష్టి | – | చూపు, వీక్షణ | వానరం | – | కోతి, కపి |
| ధనం | – | డబ్బు, విత్తం | వివాహం | – | పెండ్లి, కల్యాణం, లగ్గం |
| ధర | – | భూమి, వసుధ | శక్యం | – | అలతి, సాధ్యం |
| నీరధి | – | సముద్రం, సాగరం, అంబుధి | శక్తి | – | బలం, సామర్థ్యం |
| నేత్రాలు | – | కళ్ళు, నయనాలు, అక్షులు | శపథం | – | ఒట్టు, ప్రతిజ్ఞ, ఆన |
| నేస్తం | – | మిత్రుడు, స్నేహితుడు | శరీరం | – | దేహం, తనువు, మెయి |
| పరిమళం | – | సువాసన, సుగంధం, తావి | సత్తువ | – | బలం, శక్తి |
| పక్షి | – | పులుగు, విహంగం, ఖగం | సజ్జనులు | – | మంచివారు, ఉత్తములు, సత్పురుషులు |
| పాము | – | సర్పం, పన్నగం, అహి | సన్నిహితం | – | సమీపం, చేరువ, దగ్గర |
| ప్రశంస | – | పొగడ్త, మెచ్చుకోలు | సమస్తం | – | అన్ని, మొత్తం, సర్వం |
| మెయి | – | శరీరం, మేను, కాయం | సీమ | – | ప్రదేశం, దేశం, రాజ్యం |
| బుడత | – | పొట్టి, బాలుడు, బిడ్డ | హెచ్చు | – | ఎక్కువ, చాలా |
| భాస్కరుడు | – | సూర్యుడు, రవి | | | |

## ప్రకృతి - వికృతి

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆజ్ఞ | – | ఆన | ప్రాణం | – | పానం |
| ఆశ | – | ఆస | పుస్తకం | – | పొత్తం |
| ఆశ్చర్యం | – | అచ్చెరువు | పుణ్యం | – | పున్నెం |
| కథ | – | కత | భాష | – | బాస |
| కీర్తి | – | కీరితి | రక్తం | – | రగతం |
| కవిత | – | కైత | విద్య | – | విద్దె |
| గుణం | – | గొనం | వైద్యుడు | – | వెజ్జు |
| గౌరవం | – | గారవం | శక్తి | – | సత్తి, సత్తువ |
| త్యాగం | – | చాగం | శుద్ధి | – | సుద్ది |
| నేస్తం | – | నెయ్యం | సంతోషం | – | సంతసం |
| పశువు | – | పసరం(లం) | స్తంభం | – | కంబం |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA